Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఫిబ్రవరి 3, 2025 | సంపుటి - 20 | సంచిక 127 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# అదరగొట్టిన అమ్మాయిలు

## అండర్ -19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ ఘన విజయం




వుమెన్స్ అండర్-19 టీ20 వరల్డ్ కప్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వరుసగా రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్‌లో టీమిండియా గెలుపొం దింది. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్?లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించి విశ్వవిజేతగా నిలి చింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమిండియా అమ్మా యిలు 11.2 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష 33 బంతుల్లో 44 పరుగులు (8x4) చేసి నాటౌట్‌గా నిలిచింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది.

మిగతా 2లో

# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం

## ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్ ప్రతి కుటుంబాన్ని ఆనందపరవశులను చేసిందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం వెల్లడించారు. ఇది భారత చరిత్రలో అత్యంత మధ్య తరగతి హిత బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. ఈ నెల 5నాటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నగరంలో ఒక ర్యాలీలో మాట్లాడిన మోడీ మధ్య తరగతికి ప్రయోజనకరమైన వివిధ అంశాల గురించి ప్రస్తావించారు. భారత్ స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి రూ. 12 లక్షల వరకు ఆర్జిస్తున్నవారు ఎన్నడూ అటువంటి ఉపశమనం పొందలేదని ప్రధాని మోడీ చెప్పారు. భారత చరిత్రలో తమకుఇది అత్యంత ప్రియతమ బడ్జెట్ అని మధ్య తరగతివారు చెబుతున్నారని ఆయన తెలిపారు. దేశ రాజధానిలోని ఆప్ ప్రభుత్వ తప్పుడు వాగ్దానాలు, అవినీతికి ప్రభుత్వాన్ని మోడీ తూర్పారపడుతూ, దాని విధానాలు ఫ్యాక్టరీల మూసివేతకు దారి తీశాయని ఆరోపించారు. 2లో

# మధ్య తరగతికి పన్నుల తగ్గింపు ఆలోచన ప్రధాని మోడీదే

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ :

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను 'ప్రజల ద్వారా, ప్రజల కోసం'గా అభివర్ణించారు. మధ్య తరగతి ప్రజల కోసం పన్నుల తగ్గింపు ఆలోచన వెనుక ఉన్నది ప్రధాని నరేంద్ర మోడీయేనని, అయితే, అధికారులకు నచ్చజెప్పడానికి సమయం పట్టిందని మంత్రి తెలియజేశారు. 'మేము మధ్య తరగతివారి వాణి విన్నాం' అని, తాము నిజాయతీ కలిగిన పన్ను చెల్లింపుదారులం అయినప్పటికీ తమ ఆకాంక్షలు నెరవేరడం లేదని వారు ఫిర్యాదు చేస్తున్నారని నిర్మలా సీతారామన్ ఒక ఇంటర్వ్యూలో 'పిటిఐ'తో చెప్పారు. ద్రవ్యోల్బణం వంటి అంశాల ప్రభావాన్ని పరిమితం చేయడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని నిజాయతీపరులైన, గర్వకారకులైన పన్ను చెల్లింపుదారులు కోరుతుండడంతో ప్రధాని వెంటనే కల్పించుకుని, వారికి ఉపశమనం కలిగించే మార్గాలు చూసే బాధ్యతను సీతారామన్‌కు అప్పగించారు. పన్ను రాయితీకి మోడీ శీఘ్రంగా అంగీకరించినా, ఆర్థిక మంత్రిత్వశాఖ, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి)లోని సంక్షేమ. ఇతర పథకాల కోసం రెవెన్యూ వసూలు బాధ్యత గల అధికారులను ఇందుకు ఒప్పించడానికి సమయం పట్టిందని సీతారామన్ తెలియజేశారు. మంత్రి సీతారామన్ వరుసగా తన ఎనిమిదవ బడ్జెట్‌ను శనివారం సమర్పిస్తూ, వ్యక్తిగత ఆదాయపు పన్ను 2లో

# రిలయన్స్ జియో శుభవార్త

## రూ. 189కే కొత్త ప్లాన్




టెలికమ్ సంస్థ రిలయన్స్ జియో తమ వినియోగదారులకు శుభవార్త చెప్పింది. దేశంలోని ప్రీపెయిడ్ చందాదారుల కోసం చౌక అయిన వాయిస్ ఓన్లీ ప్లాన్‌ను సంస్థ పునరుద్ధరించింది. రూ. 189కే అపరిమిత కాల్స్, ఎస్ఎంఎస్, పరిమిత డేటా ప్యాక్ సేవలతో ప్లాన్‌ను తీసుకువచ్చింది.







# ఆడపిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత: మంత్రి శ్రీధర్ బాబు

ఆడపిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సేవా భారత్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం ఉదయం జరిగిన రన్ ఫర్ గర్ల్ చైల్డ్ 5కె ,10కె, 21కె రన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు రన్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం మాట్లాడుతూ, ఆడ పిల్లల సంరక్షణ మన అందరి భాద్యతని మంత్రి అన్నారు. గత తొమ్మిది సంత్సరాలుగా సేవా భారతి వారు ఇటువంటి కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున సాఫ్ట్ వేర్ ఉద్యోగులు పాల్గొనడం పై మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు.

# బిజెపిది గూండాయిజం



హైదరాబాద్ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం భారతీయ జనతా పార్టీ (బిజెపి)పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండగా బిజెపి 'గూండాయిజానికి' పాల్పడుతోందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఈ నెల 5న జరగనున్న ఎన్నికల్లో ఆప్ 'నిర్ణయాత్మక విజయం' దిశగా సాగుతోందని, ఇది బిజెపి నేతలను, ముఖ్యంగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను 'కంగు తినిపించింది, దిక్కుతోచని స్థితికి నెట్టింది' అని చెప్పారు. 2లో

# ప్రపంచకప్ గెలిచుకున్న టీమిండియాకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందన



వరుసగా రెండోసారి అండర్-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందించారు. ఫైనల్ మ్యాచ్ లో అద్భుతమైన ఆటతో టీమిండియా అమ్మాయిల జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిష కు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# రేవంత్‌రెడ్డి పాలనలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం



## బిఆర్ఎస్ ఎంఎల్‌సి మహమూద్ అలీ

సిఎం రేవంత్ రెడ్డి పాలనలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ హెూం మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్‌సి మహమూద్ అలీ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, కానీ ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు కాలేదని పేర్కొన్నారు. మైనారిటీ డిక్లరేషన్ ప్రకటించి మర్చిపోయారని, మైనార్టీల ఓట్లు వేసుకోని మోసం చేశారని అన్నారు. 2లో

# తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం..

## 4న క్యాబినెట్ ముందుకు కులగణన నివేదిక



న్యూఢిల్లీ :

వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. రాహుల్‌గాంధీ ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో కులగణన లెక్క వెల్లడైంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని మంత్రి చెప్పారు. రాహుల్‌గాంధీ ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదని, అయితే అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్‌లు పాల్గొన్నారని చెప్పారు. 2లో

# కేంద్ర పథకాల్లో 95 శాతం తెలంగాణకు లబ్ధి



కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్న మేరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల్లో 95 శాతం పథకాల్లో తెలంగాణకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. అలాగే రాష్ట్రంలో నమోదై ఉన్న 10 లక్షల ఎంఎస్ఎంఈలకు ప్రయోజనం భారీ ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రులు చేస్తున్న విమర్శలు, ఆదివారం నాడు ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనపై కిషన్‌రెడ్డి స్పందించి మీడియాతో మాట్లాడారు. అలాగే స్టార్టప్‌లకు రూ.10 వేల కోట్లతో నిధులు ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణ స్టార్టప్‌లకు ఎంతో లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కేంద్రంలో తెలంగాణ పన్ను వాటా రూ.27 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్లకు పెరిగినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏ పథకం తీసుకొచ్చినా దాని లబ్ధి తెలంగాణ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఖచ్చితంగా దక్కుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. 2లో

# అదరగొట్టిన అమ్మాయిలు

భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్?. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. భారత జట్టు బౌలర్లలో త్రిష 3, పరునిక, ఆయూషి, వైష్ణవి తలో 2, షబ్నమ్ 1 వికెట్ తీశారు.

### అదరగొట్టిన తెలంగాణ అమ్మాయి త్రిష

ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష అద్భుతంగా రాణించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపింది. ఈ టోర్నీలో సెంచరీ బాదేసింది. ఫైనల్?లోనూ మూడు వికెట్లతో రాణించి, విజయానికి కారణమై అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా గొంగడి త్రిష నిలిచింది.

# రిలయన్స్ జియో శుభవార్త

ట్రాయ్ ఆదేశాలకు కట్టుబడి రిలయన్స్ జియో ఇటీవల వాయిస్ ఓన్లీ ప్లాన్‌లను ప్రారంభించింది. కొంత కాలం తరువాత ఈ సంస్థ తక్కువ, సరసమైన ధరలకే సేవలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ మేరకు చౌక ధరలకే వాయిస్ కాల్స్, ఎస్ఎంఎస్ కోసం స్వతంత్ర ప్రత్యేక టారిఫ్ వోచర్లు అందించేందుకు సిద్ధమైంది.

### రూ. 189 ప్లాన్ వివరాలు

దేశంలోని ప్రీపెయిడ్ వినియోగదారుల కోసం రిలయన్స్ జియో రూ. 189 ప్లాన్ తీసుకువచ్చింది. ఈ ప్లాన్ ప్రకారం, 28 రోజుల కాల పరిమితితో అపరిమిత వాయిస్ కాల్స్, 300 ఉచిత ఎస్ఎంఎస్‌లను జియో అందిస్తోంది. అదే విధంగా 64 కెబిపిఎస్ వేగంతో 2జిబి డేటాను సంస్థ ఆఫర్ చేస్తోంది. ఈ ప్లాన్ ద్వారా జియో టివి, జియో సినిమా, జియో క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్లు ఉచితంగా అందిస్తోంది. అయితే, ఇందులో కాంప్లిమెంటరీ జియోసినిమా ప్రీమియం ఏక్సెస్‌కు అవకాశం లేదు. ఈ ప్లాన్‌ను ఎక్కువగా డేటా అవసరం లేని చందాదారులు వినియోగించుకునే అవకాశం ఉంది.

# ప్రపంచకప్ గెలిచుకున్న టీమిండియాకు సిఎం రేవంత్‌రెడ్డి అభినందన

మలేషియాలో సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి ఇండియా విశ్వ విజేతగా నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన త్రిష ఆల్ రౌండ్ ప్రతిభతో అదరగొట్టే ఆటను ప్రదర్శించారని పేర్కొన్నారు. దూకుడుగా ఆడి చివరి వరకు నిలబడి సత్తా చాటారని అన్నారు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచారని అన్నారు. త్రిష లాంటి క్రీడాకారులు రాష్ట్రానికి గర్వ కారణమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. త్రిష మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సీఎం హామీ ఇచ్చారు.

# రేవంత్ రెడ్డి పాలనలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం



కెసిఆర్ మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేశారని తెలిపారు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారని, మైనారిటీలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఇవ్వడం లేదని, మైనారిటీ విద్యార్థులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరుతో ప్రోత్సాహకాలు ఇస్తామని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్, టిడిపి రాష్ట్రాన్ని పాలించినా కెసిఆర్ సిఎం అయ్యాక మైనారిటీలకు మేలు జరిగిందని చెప్పారు. కెసిఆర్ గంగా, జమునా తెహజీబ్‌లా పరిపాలన చేశారని మహముద్ అలీ పేర్కొన్నారు. కెసిఆర్ మైనారిటీలకు సబ్సిడీ ఇచ్చారని, రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క రూపాయి మైనారిటీలకు సబ్సిడీ ఇవ్వలేదని, ఉర్దూ డిఎస్‌సి నిర్వహించడం లేదని పేర్కొన్నారు. కెసిఆర్ ఉర్దూను తెలంగాణ రెండవ అధికార భాషగా ప్రకటించారని, సెట్విన్ ద్వారా ముస్లింలకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేవారని, కెసిఆర్ హయాంలో పాతబస్తీ అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముస్లిం, మైనారిటీలపై దాడులు పెరిగాయని, రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, ప్రజలు పరేషాన్‌లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ సెక్యూలర్ లీడర్ అని, కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీనా లేదా అనేది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చెప్పాలని అడిగారు. ఇది రేవంత్ రెడ్డి పాలనలాగా లేదు అని, మోదీ పాలనలా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మోడీ,అమిత్ షా ను అనుసరిస్తున్నారని మహముద్ అలీ పేర్కొన్నారు.

# తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష..

### తేల్చి చెప్పిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

తెలంగాణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడి అన్నారు. తెలంగాణకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడి అన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మండలం జన్వాడ గ్రామానికి చెందిన బీజేపీ నేత గౌడిచర్ల వెంకటేశ్ ఆధ్వర్యంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి సబితారెడ్డి, కార్తీక్‌రెడ్డి బీఆర్ఎస్ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు బోనాలు, కోలాటాలు, డప్పుల దరువులు, బాణసంచా మోతలతో సబితారెడ్డికి ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్‌తో స్వర్గీయ ఇంద్రారెడ్డి విగ్రహానికి భారీ పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే.. ఎగిరేది గులాబీ జెండాయేనని చెప్పారు. గత ప్రపభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్పా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. రేవంత్ సర్కార్ ప్రజలకు ఏం చేస్తారో చెప్పడం లేదన్నారు. ప్రజలు ఇప్పటి వరకు మూడు సార్లు దరఖాస్తులు చేసుకున్నా ఎలాంటి ప్రపయోజనం పొందలేదని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గ్రామాల్లో రుణ మాఫీ ఇంకా జరుగలేదని కేసీఆర్ హయాంలో అటు చినుకులు పడితే ఇటు రైతుల ఖాతాల్లో డబ్బులు పడేవని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నాడు కేసీఆర్ ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం ద్వారా నేడు ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదన్నారు. 24 గంటల విద్యుత్, రోడ్లు, గురుకులాలు, పాఠశాల భవనాలు, సమీకృల కలెక్టర్ భవనాలు నిర్మించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేలా ప్రపతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం

ప్రజలను దోచుకున్నవారు అందుకు జవాబు చెప్పుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు.ఒక పక్క తప్పుడు వాగ్దానాలకు ప్రతీక అయిన 'ఆప్‌దా' ఉండగా, మరొక పక్క 'మోదీ గ్యారంటీలు ఉన్నాయని ప్రధాని చెప్పారు. ఆదివారం వసంత పంచమి సందర్భంగా ప్రజలకు మోదీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పర్వదినం సీజన్ మార్పును సూచిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఢిల్లీ ప్రజలు దృఢ నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. 'ఆపద' దేశ రాజధానిలో 11 సంవత్సరాలను నాశనం చేసిందని ప్రధాని విమర్శిస్తూ, నగర అభివృద్ధికి, వృద్ధికి అంకితమైన డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఎన్నిక కాగలదని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని తన ప్రభుత్వం పేదలు, రైతులు, యువత, మహిళలు అనే నాలుగు స్తంభాల పటిష్ఠతకు కట్టుబడి ఉందని, బడ్జెట్ మోడీ గ్యారంటీల సాఫల్యానికి గ్యారంటీ అని ఉద్ఘాటించారు. పర్యాటకం, తయారీ వంటి ఉపాధి కల్పన రంగాలపై బడ్జెట్ దృష్టి కేంద్రీకరించడం యువతకులాభదాయం అని ఆయన పేర్కొన్నారు. ఆప్ ఆరోపణలను ప్రధాని తోసిపుచ్చుతూ, ఢిల్లీలో బిజెపి అధికారంలోకి వచ్చినట్లయితే ఏ మురికివాడనూ నిర్మూలించదని, ఏ సంక్షేమ పథకాన్నీ ఆపివేయదని భరోసా ఇచ్చారు. మోడీ పూర్వాంచల్ వాసులను ఆకట్టుకునే యత్నం చేస్తూ, తాను ఆ ప్రాంతం నుంచి ఎంపిని అని చెప్పారు. వారణాసిని దృష్టిలో పెట్టుకుని ఆయన ఆ వ్యాఖ్య చేశారు. 'ఢిల్లీలో ఈ నెల 8న బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని మీరు రాసిపెట్టుకోండి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయిన 8 నుంచి మహిళలు రూ. 2500 అందుకుంటారు ' అని మోదీ చెప్పారు.

# హనుమకొండలో గర్జించిన బిసిలు

బిసిల జనాభా 60 శాతానికి పైగా ఉన్నా రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వివక్ష నేటికీ కొనసాగుతోందని పలువురు జాతీయ, రాష్ట్ర ఉద్యమ నాయకులు ధ్వజమెత్తారు. హనుమకొండ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఆదివారం జరిగిన బిసి రాజకీయ యుద్ధభేరి సభ దద్దరిల్లింది. వందకు పైగా గల బిసి కులాలు ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న సారథ్యంలో ఏర్పాటు చేసిన ఈ సభకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో తమ వాటా కోసం గర్జించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా తీన్మార్ మల్లన్న హాజరు కాగా విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు, బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యుడు విల్సన్, బిసి మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, మాజీమంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎంఎల్‌ఎసి బస్వరాజు సారయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ టి. చిరంజీవులు, మాజీ ఎంఎల్‌ఎసి పూల రవీందర్, జమాతే ఇస్లామి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకేఎం జాఫర్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణాగౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయా నేతలు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో గడిచిన 77 సంవత్సరాలుగా బిసిలకు తీరని అన్యాయం జరుగుతున్నదని మండిపడ్డారు. గొర్రెలు, బర్రెలు, ఇండ్లు, స్థలాల కోసం అగ్రవర్ణాల నాయకులను అడుక్కుంటూ బిసిలు బిచ్చగాళ్లలా బతుకుతున్నారని అన్నారు. బిసిలకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా ఆయా రాజకీయ పార్టీలలోని బిసి నాయకులు స్పందించడం లేదని, ఆత్మ పరిశీలన చేసుకోవడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా కార్పొరేట్ వర్గాల కోసం పనిచేస్తున్నదని, బిసిల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ఇప్పటికైనా రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం కొట్లాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈడబ్ల్యూఎస్ బిల్లును రద్దు చేయాలని, బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సభకు జిల్లా బిసి జెఏసి ఛైర్మన్, టీచర్స్ ఎంఎల్‌ఎసి అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షత వహించగా వివిధ సంఘాల నాయకులు ఈగ మల్లేషం, సురేష్ యాదవ్, ఏపూరి సోమన్న, మిట్టపల్లి సురేందర్, బొనగాని యాదగిరి గౌడ్, చాపర్తి కుమారస్వామి, తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి శంకరమ్మ, ఎం. కుమార్ యాదవ్, వేణుగోపాల్ గౌడ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతికి పన్నుల తగ్గింపు ఆలోచన ప్రధాని మోడీదే

పరిమితిని రూ. 7 లక్షల నుంచి పెంచుతున్నట్లు ప్రకటించారు. పన్ను చెల్లింపుదారులకు రూ. 12 లక్షల వరకు ఎటువంటి పన్నూ ఉండదు. పన్ను బ్రాకెట్లలో కూడా ఆమె మార్పులు చేశారు. దాని వల్ల అధిక వేతన జీవులు రూ. 1.1 లక్షల వరకు ఆదా చేయగలుగుతారు. మినహాయింపు పరిమితిలో రూ. 5 లక్షల హెచ్చింపు ఇది వరకు ఎన్నడూ లేనంత అధికం. 2005చ 2023 మధ్య ఇచ్చిన వెసులుబాట్లు అన్నిటికీ అది సమానం, 'ప్రధాని దానిని క్లుప్తంగా పేర్కొన్నారు, అది ప్రజల బడ్జెట్, అది ప్రజలు కోరుకున్న బడ్జెట్ అని ఆయన అన్నారు' అని సీతారామన్ తెలిపారు. తన సొంత మాటల్లో బడ్జెట్ లక్షణాన్ని వివరించవలసిందని కోరినప్పుడు, 'అబ్రహాం లింకన్ మాటల్లో ప్రజాస్వామ్యంలో వారంటున్నట్లుగా అది ప్రజల ద్వారా, ప్రజల కోసం, ప్రజల యొక్క బడ్జెట్' అని నిర్మల పేర్కొన్నారు. కొత్త రేట్లు 'మధ్య తరగతివారి పన్నులను గణనీయంగా తగ్గించి, వారి చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంచుతాయి, గృహ వినియోగాన్ని, పొదుపు మొత్తాలను, పెట్టుబడిని పెంచుతాయి' అని సీతారామన్ వెల్లడించారు. ఈ భారీ ప్రకటన వెనుక ఆలోచనను సీతారామన్ వివరిస్తూ, పన్ను కోతల అంశంపై కొంత కాలంగా కృషి సాగుతోందని చెప్పారు. ప్రత్యక్ష పన్నును సరళతరం, సులభతరం చేయడం ఒక ఆలోచన అని, దీనికి సంబంధించిన యత్నాలు నిరుడు జూలై బడ్జెట్‌లో మొదలయ్యాయని, ఇప్పుడు కొత్త చట్టం రాబోతున్నందని, అది భాషను సరళీకరించి, పన్ను భారాన్ని తగ్గించి, మరింత వినియోగదారు హితంగా చేస్తుందని ఆమె వివరించారు. 'ఇది రేట్ల పునర్వ్యవస్థీకరించడం గురించి కాదు, అయితే, రేట్లను మరింత సహేతుంగా పన్ను చెల్లింపుదారు హితంగా చేయదగు మార్గాల గురించి మేము చాలా ఏళ్లుగా కృషి చేస్తున్నాం. ఆ పని కూడా సాగుతోంది' అని ఆమె తెలిపారు. 'జూలై బడ్జెట్ తరువాత తాము పన్ను చెల్లిస్తున్నామని, కానీ తమ సమస్యలు పరిహారమయ్యే మార్గం తమకు అంతగా కనిపించడం లేదని మధ్య తరగతి ప్రజలు అంటున్నారు. నిరుపేదలు, బడుగు వర్గాల గురించి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ వహిస్తున్నదనే అభిప్రాయం కూడా ఉన్నది. 'నేను ఎక్కడికి ప్రయాణించినా, మేము చిత్తశుద్ధిగల పన్ను చెల్లింపుదారులం, మేము నిజాయతీగల పన్ను చెల్లింపుదారులం అనేవి వినిపిస్తుండేవి. మంచి పన్ను చెల్లింపుదారులుగా దేశ సేవ కొనసాగించాలని కోరుకుంటున్నాం, మా కోసం మేము చేయగలమని భావిస్తున్నారని అడుగుతున్నారు' అని ఆమె చెప్పారు. 'నేను ప్రధానితో ఈ విషయమై చర్చించాను. ఆయన నాకు నిర్దిష్ట బాధ్యత అప్పగించారు' అని ఆమె తెలిపారు. తాము గణాంకాలపై కృషి చేసి ప్రధానికి అందజేశామని, శనివారం 202526 బడ్జెట్‌లో చేసే ప్రతిపాదనలపై ఆయన మార్గదర్శనం చేశారని సీతారామన్ తెలియజేశారు. ప్రధానిని ఇందుకు ఏవిధంగా ఒప్పించగలిగారు అని ప్రశ్నించినప్పుడు 'కాదు, మంత్రిత్వశాఖకును. బోర్డు (సిబిడిటి)కి నచ్చజెప్పడానికి ఎంత వ్యవధి పట్టిందనేది మీ ప్రశ్న కావాలి' అని సీతారామన్ అన్నారు. 'కనుక, అది ప్రధాని గురించి కాదు. తాను ఏదో ఒకటి చేయాలని ప్రధాని ఎంతో స్పష్టంగా కోరుకుంటున్నారు. మంత్రిత్వశాఖ సంతృప్తి చెందేలా చూసి ప్రతిపాదనతో సాగాలి' అని ఆమె అన్నారు. 'దానితో మరింత కృషి జరగవలసి ఉన్నది. పన్నుల వసూలులో సామర్థ్యం గురంచి బోర్డుకు నచ్చజెప్పవలసిన అవసరం ఉంది, నిజాయతీపరులైన పన్ను చెల్లింపుదారుల వాణి వినవలసిన అవసరం ఉంది' అని ఆమె వివరించారు. మంత్రిత్వశాఖను. సిబిడిటిని ఒప్పించవలసిన అగత్యం ఉందని, ఎందుకంటే రెవెన్యూ వసూలు గురించి వారికి నమ్మకం ఉండాలని ఆమె పేర్కొన్నారు. 'దాని అర్థం ఏమిటని వారు క్రమం తప్పకుండా నాకు గుర్తు చేస్తుండడంలో తప్పులేదు. కాని తుదకు ప్రతి ఒక్కరూ అంగీకరించారు' అని ఆమె తెలిపారు. ప్రధాని వివిధ రంగాల వ్యక్తులు, పారిశ్రామిక అధిపతులతో భేటీ అయ్యి, వారి అభిప్రాయాలు వింటుంటారని, వారి అవసరాలకు స్పందిస్తుంటారని ఆర్థిక శాఖ మంత్రి తెలియజేశారు. 'ఈ ప్రభుత్వంలో భాగం అయినందుకు ఎంతో ఆనందంగా ఉన్నాను. ఇది అక్షరాలా ప్రజల వాణి వింటూ, స్పందిస్తుంటుంది' అని సీతారామన్ చెప్పారు. పన్ను పరిధి విస్తరణకు ఎప్పుడూ ప్రయత్నం జరుగుతుంటుందని, పన్ను చెల్లించే స్థితిలోకి మరింత మంది భారతీయులను తీసుకురావడానికి కృషి జరుగుతోందని సీతారామన్ తెలియజేశారు. దేశంలో ఐటి రిటర్న్‌లు దాఖలు చేస్తున్నవారు ప్రస్తుతం దాదాపు 8.65 కోట్ల మంది ఉన్నారు.

# తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం..

రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను అందించారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను అందించలేదని అన్నారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తిచేశారని తెలిపారు. ఈ నెల 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడుతామని, క్యాబినెట్‌లో చర్చించిన అనంతరం అసెంబ్లీలో ప్రవేపెడుతామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిది గూండాయిజం

'ఆప్ అఖండ విజయం సాధించబోతోంది, అమిత్ షా కంగు తిన్నారు. ఓటమి తప్పదని గ్రహించినందున బిజెపి గూండాగిరికి దిగుతోంది' అని కేజ్రీవాల్ అన్నారు. బిజెపి కార్యకర్తలు బెదరిస్తున్నారని, ఆప్ వాలంటీర్లు, మద్దతుదారులపై దౌర్జన్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మా నాయకులు, మద్దతుదారులను బిజెపిలో చేరాలని, లేకపోతే అరెస్టు, దాడులను ఎదుర్కోవలసి వస్తుందని బెదరిస్తున్నారు. కానీ, మమ్మల్ని భయపెట్టజాలరు' అని ఆయన చెప్పారు. అటువంటి 'బెదరింపు ఎత్తుగడలను' ఢిల్లీ సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బెదరింపుల ఆరోపణలకు స్పందనగా 'ఎక్స్'లో 'అమిత్‌షాకీగూండాగర్దీ' అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్త సోషల్ మీడియా ప్రచారం ప్రారంభించినట్లు కేజ్రీవాల్ వెల్లడించారు. 'దాడి, బెదరింపు, హెచ్చరిక' గురించిన తమ అనుభవాలను ఆ హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించుకుని పంచుకోవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'బిజెపికి ఢిల్లీకి ఏ లక్ష్యమూ లేదు, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరూ లేరు, అభివృద్ధి అజెండా ఏదీ లేదు. వారికి ఉన్నది అంతా గూండాయిజమే. వోట్ల ద్వారా కాకుండా భయపెట్టడం ద్వారా గెలవాలని వారు కోరుకుంటున్నారు' అని కేజ్రీవాల్ విమర్శించారు. నగర భద్రత, ప్రజాస్వామిక సమగ్రత కోసం బిజెపికి వ్యతిరేకంగా సంఘటితం కావలసిందిగా ఢిల్లీ వాసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 5న జరగనుండా 8న ఫలితాలు వెలువడనున్నాయి.



# కృత్రిమ మేధకు పరాకాష్ఠ 'డీప్ సీక్'

ప్రస్తుత సాఫ్ట్‌వేర్ రంగాన్ని గమనిస్తే గత కాలంనాటి వెట్టిచాకిరీ వ్యవస్థ జ్ఞప్తికి రాకతప్పదు. ప్రభుత్వ రంగ సంస్థల్లో బాధ్యతారాహిత్యం ప్రైవేటు రంగానికి వరంలా మారింది. ప్రతీ రంగం యాంత్రీక రణ వైపు పరుగులు తీస్తున్నది. పది మంది మనుషులు చేసే పని ఒకరితో సాధ్యమైతే మానవ శక్తిని ఉపయోగించి, నష్టాల బాట పట్టడం కంటే యాంత్రికశక్తిని ఉపయోగం లోకి తీసుకు రావడం మంచిదన్న అభిప్రా యాలు ప్రబలడం సహజం. ఇలాంటి పరిస్థితులు తలెత్తితే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు సన్నగిల్లే అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్‌ను శాసిస్తున్న కృత్రిమ మేధపై అనేక అనుమానాలు ప్రబలుతున్నాయి. వ్యక్తిగత భద్రతతో పాటు, ఆర్థిక భద్రత కూడా పెనుప్రమాదంలో పడింది. సైబర్ నేరాలు కూడా విపరీతం గా పెరిగిపోతున్నాయి. డేటా చౌర్యం యథేచ్ఛగా కొనసాగుతున్నట్టు అనేక వార్తా కథనాలు సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధలో ఉద్భవించిన మరో విప్లవం 'డీప్‌సీక్' రూపంలో ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అంటేనే ఒక మాయాజాలం. ఈ మాయజాలం లో అనేక మోసాలు జరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధతో పరుగులెత్తించే ఎఐ వలన లాభాలతోపాటు అనేక నష్టాలు కూడా పొంచి ఉన్నాయి. ఎఐ ఇంకా పూర్తిగా కళ్ళుతెరవక ముందే చైనా అడ్వాన్స్‌డ్ ఎఐ 'డీప్ సీక్' సాఫ్ట్‌వేర్ దిగ్గజాలను బెంబేలెత్తిస్తున్నది. తక్కువ ఖర్చుతో వినియోగదారులకు దగ్గరగా రాబోతున్న డీప్‌సీక్ వలన మేధో సంపత్తి దొంగిలించబడుతుందని, డేటా చౌర్యానికి అడ్డుకట్ట లేకుండాపోతుందని అమెరికా చెబుతున్నది. చిప్ మేకింగ్ విషయంలోను, కృత్రిమ సంబంధించిన విషయంలోను అత్యంత నాణ్యతా ప్రమాణాలు నెలకొల్పుతున్నామని చైనా ప్రకటించింది. డీప్‌సీక్ వలన చైనా ఆర్థికంగా ఎంతో బలపడుతుందని అమెరికా భావిస్తున్నది. డీప్‌సీక్‌ను ఎదుర్కోవడంలో అమెరికా టెక్ దిగ్గజాలు ముందుకు రావాలని ట్రంప్ ఆదేశించడం జరిగింది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన ట్రంప్‌ను 'డీప్ సీక్' షేక్ చేయడం విశేషం. వలసవాదుల విషయంలో ట్రంప్ తన నిర్ణయాలతో ఇప్పటికే అనేక దేశాల ఆగ్రహాన్ని చవిచూస్తున్నారు. వలస వాదుల పేరుతో అమెరికాలో స్థిరపడ్డ విదేశీయులను బయటకు పంపించడానికి ట్రంప్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికాలో జన్మించిన విదేశీయుల పిల్లలు సైతం అమెరికా పౌరసత్వానికి అనర్హులుగా పేర్కొంటూ ట్రంప్ జారీచేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను అమెరికాలోని అనేక రాష్ట్రాలు తిరస్కరించాయి. న్యాయస్థానం కూడా ట్రంప్ ఆదేశాలను నిలుపుదల చేసింది. హిట్లర్‌కు మించిన జాత్యహంకారంతో, తెంపరితనంతో ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి పైశాచికానందం పొందుతున్న ట్రంప్ భారత్‌పట్ల కూడా సానుకూలంగా లేరనే చెప్పాలి. మోడీని మిత్రుడిగా పేర్కొన్న ట్రంప్‌లో గతంలో భారత్ పట్ల ప్రదర్శించిన వైఖరి కూడా ప్రస్తుతం కానరావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాపై చైనా 'డీప్‌సీక్' అస్త్రాన్ని ప్రయోగిస్తూ, అమెరికా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి ప్రయత్నించడం గమనార్హం. సాంకేతిక విప్లవ ఫలితాల వలన భారత్‌తో పాటు మిగిలిన ప్రపంచ దేశాలన్నీ మానవ శక్తిపై ఆధారపడే పరిస్థితులు క్రమంగా తగ్గిపోయే అవకాశాలున్నాయి. భారతదేశం వంటి వ్యవసాయ ప్రధానమైన దేశాల్లో యాంత్రీకరణకు ఇప్పట్లో సాధ్యపడే పరిస్థితులు లేవు. అయితే ప్రతీ రంగాన్ని శాసించాలనే కార్పొరేట్ శక్తులు అసాధ్యాన్ని సుసాధ్యం చేయగలవనడంలో సందేహం లేదు. ఇప్పటికే బహుళజాతి కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సాఫ్ట్‌వేర్ వ్యవస్థలో కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్), రోబోటిక్స్ వంటి విధానాల వలన భవిష్యత్తులో చాలా మంది ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం కలదు. పూర్తిగా యాంత్రీకరణపై ఆధారపడే రోజులు రావచ్చు. జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. పెరిగిన జనాభాకు తగ్గట్టుగా మెరుగైన ఉపాధి అవకాశాలు లభించడం లేదు. స్వల్ప వేతనాలకు బహుళ జాతి కంపెనీల్లో అనేక మంది విద్యాధికులు విసుగు, విరామం లేక పనిచేస్తున్నారు. ప్రస్తుత సాఫ్ట్‌వేర్ రంగాన్ని గమనిస్తే గత కాలంనాటి వెట్టిచాకిరీ వ్యవస్థ జ్ఞప్తికి రాకతప్పదు. ప్రభుత్వ రంగ సంస్థల్లో బాధ్యతారాహిత్యం ప్రైవేటు రంగానికి వరంలా మారింది. ప్రతీ రంగం యాంత్రీకరణ వైపు పరుగులు తీస్తున్నది. పది మంది మనుషులు చేసే పని ఒకరితో సాధ్యమైతే మానవ శక్తిని ఉపయోగించి, నష్టాల బాటపట్టడం కంటే యాంత్రికశక్తిని ఉపయోగం లోకి తీసుకురావడం మంచిదన్న అభిప్రాయాలు ప్రబలడం సహజం. ఇలాంటి పరిస్థితులు తలెత్తితే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు సన్నగిల్లే అవకాశాలు ఉన్నాయి. అధిక జనాభా గల పేద, వర్ధమాన దేశాల్లో కార్మిక, కర్షక జీవుల బ్రతుకులు ఛిన్నాభిన్నమయ్యే పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయి. మధ్య తరగతి బతుకులు మరింత దుర్భరం కావచ్చు. ఇలాంటి పరిస్థితులను నిలువరించాలి. పనిలో బాధ్యతారాహిత్యం విడనాడాలి.కరోనా కారణంగా సుమారు రెండు సంవత్సరాల పాటు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలిపోయాయి. యుద్ధాల వలన ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడింది. కోట్లాది మంది ప్రజల గోప్యత అమ్మకానికి పెట్టడం అత్యంత దారుణం. వ్యక్తుల ఇ మెయిల్, ఫోన్ నెంబర్లను, వారి కార్యకలాపాలను, ఆధార్ నెంబర్లను, పాన్‌కార్డు వివరాలను, బ్యాంకు అక్కౌంట్లను సేకరించి, అమ్మకానికి పెట్టినట్లు వార్తలు వెలువడ్డాయి. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపై స్పందించి మొబైల్, కంప్యూటర్లు వినియోగిస్తున్నవారు మాల్వేర్, బోట్నెట్ ఇన్ఫెక్షన్ల బారినపడకుండా యాంటీ వైరస్‌ను ఏక్టివేట్ చేసుకోవాలని గతంలో మొబైల్ సందేశాలు పంపించింది. ఏదిఏమైనా మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం బహిర్గతం కావడానికి బాధ్యులెవరు? ఇబ్బడిముబ్బడిగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలపై రుద్దుతున్న టెక్ కంపెనీలు ఇందుకు బాధ్యత వహించి, బాధితులకు న్యాయం చేయాలి. మన మొబైల్ నెంబర్లు, వాట్సప్ నెంబర్లు ఎలా హ్యాకర్ల చేతికి చిక్కుతున్నాయో అర్థం కావడం లేదు. ఎన్నో లింకులు మన మొబైల్, ఇ మెయిల్స్‌కు వస్తున్నాయి. ఈ లింకులను క్లిక్ చేయడం అత్యంత ప్రమాదకరం. వీటి విషయంలో అప్రమత్తత అవసరం.

# సైబర్ నేరాలకు అడ్డాగా వనపర్తి జిల్లా

### జల్సాలకు అలవాటుపడి సైబర్ నేరాలు

### అధిక ఆశ చూపి అమాయకులకు వల

### 31మందిని అరెస్టు చేసిన పోలీసులు




వనపర్తి : వనపర్తి జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఓ చిన్న జిల్లా. గ్రామీణ ప్రాంతం ఎక్కువగా ఉన్న ప్రాంతం. అలాంటి ప్రాంతం సైబర్ మోసాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. వినడానికి ఆశ్చర్యకరంగానే ఉన్నపట్టికీ ఇది నిజం. కొంతమంది చదువును మధ్యలో ఆపేసిన యువకులు ఈజీ మనీ, జల్సాలకు అలవాటు పడి ఏకంగా దుస్సాహసమే చేశారు. అంతేకాదు ఆ విషపు అలవాటును ఇంకొంతమందికి అంటించి అమాయక ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. ఇటీవల వనపర్తి జిల్లాలో సైబర్ క్రైమ్ కేసుల దర్యాప్తుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. లోతుగా దర్యాప్తు చేస్తే స్థానికంగా ఉంటున్న యువతే ఈ సైబర్ క్రైమ్‌లకు పాల్పడుతున్నట్లు తేలడం పోలీసులను ఆశ్చర్యానికి గురిచేసింది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, తండాల యువత ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. వీరిపై నిఘా పెట్టి ఇప్పటి వరకు 31మంది సైబర్ నేరస్తులను అరెస్టు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో జల్సాలకు అలవాటుపడిన నిరుద్యోగ యువతను ఎంపిక చేసుకొని ఈ తరహా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. విలాసవంతమైన జీవనాన్ని అలవాటు చేసి సైబర్ నేరాల రొంపిలోకి దింపుతున్నట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కోల్ కత్తా, ఢిల్లీ, పాట్నా, యూపీ, రాజస్థాన్ ప్రాంతాలకు వెళ్లి కొంతమంది యువకులు సైబర్ మోసాలపై ట్రైనింగ్ తీసుకున్నారు. అంతేకాకుండా స్వస్థలాలకు వచ్చి మరికొంతమంది యువకులకు శిక్షణ ఇచ్చి వారి వద్ద నుంచి కొంత కమీషన్లు తీసుకుంటున్నారు. వీరంతా ధ్వని, ముద్ర పథకాలు, ఇతర బ్యాంకులు, యాప్‌లలో పెట్టుబడులు, ప్రాసెసింగ్ ఫీజులు అంటూ అమాయక ప్రజలకు వల వేస్తున్నారు. వారిని మాటల్లో పెట్టి ఖాతాల్లోని నగదును స్వాహా చేస్తున్నారు. కొన్ని నెలల క్రితం నమోదైన సైబర్ మోసం కేసులను రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో సహకారంతో వనపర్తి జిల్లా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అందులోనే ఈ లోకల్ సైబర్ ముఠా తెరపైకి వచ్చింది. ఒక్కరు కాదు ఇద్దరు కాదు తవ్వుతున్న కొద్దీ పదుల సంఖ్యలో మోసగాళ్లు పోలీసులకు చిక్కారు. ఇప్పటివరకు వనపర్తి జిల్లాకు చెందిన 31మంది సైబర్ నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా చాలా మంది యువకులు ఈ సైబర్ ఊబిలో చిక్కుకొని నిందితులుగా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇక అరెస్టు అయిన వారు కేవలం ఈ సైబర్ నేరాలతో లక్షల రూపాయలు వెనకేసినట్లు భోగట్టా. పలువురు నిందితులు కార్లు, భూములు, జేసీబీ, భవనాల రూపంలో ఆస్తులు సైతం కూడగట్టుకున్నారు. మొత్తంగా కోట్ల రూపాయల అమాయక ప్రజల ధనాన్ని మింగేశారు నిందితులు. ఇక మొత్తం సైబర్ కేసులకు సంబంధించి పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలోని గ్రామాలు, తండాల్లో సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అటూ యువతకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్‌లు ఇస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సైబర్ నేరగాళ్లంటే ఎక్కడో నార్త్, ఈశాన్య రాష్ట్రాల్లోని వారు అనుకుంటాం. కానీ వనపర్తి జిల్లా వంటి గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది యువత ఈ తరహా మోసాలకు పాల్పడడం తీవ్ర కలకలం రేపుతోంది. వేర్లతో సహా ఈ సైబర్ ముఠాను తొలగించకపోతే అమాయక ప్రజల ధనన్ని కొల్లగొడుతూనే ఉంటారు.

# గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి

### కేంద్ర మంత్రి సురేష్ గోపి

న్యూఢిల్లీ: కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలని అన్నారు. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. 'గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ వ్యవహారాల శాఖ మంత్రి అవుతున్నారు. ఇది మన దేశానికి శాపం. గిరిజన సమాజం వెలుపల నుంచి ఒకరిని వారి సంక్షేమం కోసం నియమించాలనేది నా కల. నా భావన. ఒక బ్రాహ్మణుడు లేదా నాయుడు ఆ శాఖ బాధ్యతలు చేపట్టనివ్వండి. గణనీయమైన మార్పు ఉంటుంది' అని అన్నారు. కాగా, అదే విధంగా గిరిజన నాయకులకు ఉన్నత వర్గాల సంక్షేమ శాఖ ఇవ్వాలని సురేష్ గోపి సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలని అన్నారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరికను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆ మంత్రిత్వ శాఖను తనకు కేటాయించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు. అయితే, శాఖల కేటాయింపులో కొన్ని విధానాలు ఉన్నాయని అన్నారు. మరోవైపు కేరళలోని త్రిస్సూర్ ఎంపీ సురేష్ గోపి చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలో విమర్శలు వెల్లువెత్తాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బెనోయ్ విశ్వం తీవ్రంగా మండిపడ్డారు. కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసిన సురేష్ గోపితోపాటు విద్య, సంక్షేమంలో కేరళ వెనుకబడిందని రాష్ట్రాన్ని అవమానించిన కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ను మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణకు గాడిద గుడ్డు కేటాయింపు

### బీహార్‌కేమో ఎన్నికల బొనాంజానా

### నిర్మలా సీతారామన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్

హైదరాబాద్ : తెలుగు కోడలైనా కాని.. నిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో తెలంగాణపై ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు కేటాయించారన్నారు. తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కేవలం బీహార్‌ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బ్జడెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బ్జడెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కడుతున్నామని.. కాని తెలంగాణకు బ్జడెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్ధ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.

# ట్రంప్ రౌడీ సామ్రాజ్యవాదం

యూరప్‌కు చెందిన నౌకా యాత్రికులు ప్రపంచంలోని కొత్త భూభాగాలను, సముద్ర మార్గాలను కనుగొన్న కాలంనుంచి ఆరంభించి ఈ అయిదు వందల ఏళ్లలో పాశ్చాత్య ప్రపంచం వివిధ దశలను చూసింది. అవి మెర్కంటైలిజం, మెర్కంటైల్ క్యాపిటలిజం, పారిశ్రామిక విప్లవం, పారిశ్రామిక సామ్రాజ్యంవాదం, వలసవాదం, నయా వలసవాదం, ఆర్థిక సామ్రాజ్యవాదం వంటివి. భౌగోళిక వలసల దశ ముగిసిన తర్వాత నయా వలసవాదానికి పొడిగింపుగా ఆర్థిక సంస్కరణలతో మొదలు కొని ఆర్థిక సామ్రాజ్యవాదం సాగుతున్నది. అందుకు ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఆయా దేశాల ఆర్థికశక్తి, శాస్త్ర సాంకేతిక రంగాల బలిమి సాధనాలవుతున్నాయి. ఈ అన్ని దశలలోనూ బలవంతులు బలహీనులపై ఒత్తిడులు, కుట్రలు, ఆక్రమణలు, బలప్రయోగాలు చేశారు. ఇప్పటికీ చేస్తున్నారు. కాని అదంతా ప్రత్యర్థులపై లేదా లొంగిరాని వారిపై. కొన్నిసార్లు ఒక పాశ్చాత్య దేశం మరొక పాశ్చాత్య దేశంపై ఆ పని చేసినా అది కూడా ప్రత్యర్థులపై లొంగిరాని వారిపై మాత్రమే. అందుకు భిన్నంగా ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక సరికొత్త పద్ధతిని అనుసరిస్తున్నారు. అది రౌడీ సామ్రాజ్యవాదం. ప్రత్యర్థి దేశాలపైనే కాదు, మిత్ర దేశాలపై కూడా. ఇక్కడ కొన్ని వివరణలు అవసరం. రౌడీ అనే ఇంగ్లీషు మాటకు అర్థం అల్లరి, హంగామా చేస్తూ ఒక పద్ధతి లేకుండా అస్తవ్యస్తంగా ప్రవర్తించటం. అందులో దౌర్జన్యానికి కూడా అవకాశం ఉండటం. ఈ మాట ట్రంప్‌కు ఏ విధంగా వర్తిస్తుంది? దానిని సామ్రాజ్యవాదానికి కూడా ముడిపెడుతూ? ఇందులో ట్రంప్ ది సామ్రాజ్యవాదం అంటున్న మాట మనది కాదు. సామ్రాజ్యవాదం అంటున్న మాట మనది కాదు. సాక్షాత్తూ అమెరికన్ మీడియా ఆయనను ఉద్దేశించి ఆ పదాన్ని వాడుతున్నది. అమెరికాతోపాటు యూరోపియన్ మేధావులు కూడా ఆ మాట అంటున్నారు. ఎందుకన్నది తర్వాత చూద్దాం. పోతే, రౌడీ అన్నది ఇంకా వారి నుంచి రాలేదు. అది మనం అంటున్నది. ఎందుకో అది కూడా చూద్దాం. సూటిగా చెప్పాలంటే విషయాలు ఈ విధంగా ఉన్నాయి. ట్రంప్ గ్రీన్‌లాండ్, పనామా కాలువ, కెనడా దేశం మూడూ అమెరికాకు కావాలంటున్నారు. గల్ఫ్ ఆఫ్ మెక్సికో పేరును గల్ఫ్ ఆఫ్ అమెరికాగా మార్చాలని అంటుండటమే గాక, అధికారం స్వీకరించిన వెంటనే ఏక పక్షంగా మార్చివేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఈ నాలుగు చర్యలు సామ్రాజ్య వాదమని పాశ్చాత్య మీడియా అంటున్నది. అమెరికాది ఇతరత్రానూ సామ్రాజ్యవాదమే. కాని ఇది భౌగోళికమైనది. భౌగోళిక సామ్రాజ్యవాదపు దశ ముగిసి దాదాపు 50 సంవత్సరాలు అయింది. పాశ్చాత్య దేశాలకు ఇప్పటికీ మహాసముద్రాలలో అక్కడక్కడ దీవులు స్వాధీనంలో ఉన్నాయి. అవి గత సామ్రాజ్యవాద కాలం నుంచి కొనసాగుతున్నవి. వాటిలో వ్యూహాత్మకంగా సైనిక స్థావరాలుగా ఉపయోగించుకుంటున్నారు. కొన్ని చోట్ల అక్కడి ప్రజలు స్వాతంత్ర్యం కావాలంటున్నారు గాని, చెప్పుకోదగ్గ ఉద్యమాలంటూ లేవు. కొన్ని చోట్ల, పాశ్చాత్య దేశాలు ఇచ్చే నిధులు, రాయితీలతో సమాధానపడిపోయారు. ఆ విధంగా, అటువంటి ఆక్రమణలను ఇపుడు భౌగోళిక సామ్రాజ్యవాదంగా పరిగణించటం లేదు. అటువంటిది, ఆ దశ ముగిసినాక ఇపుడు ట్రంప్ అకస్మాత్తుగా అందరినీ ఆశ్చర్యపరుస్తూ, పైన పేర్కొన్న నాలుగు అంశాలను ముందుకు తెచ్చారు. నిజానికి ఈ మాటలు ఆయన తన మొదటి పాలనా కాలంలోనూ అన్నారు గాని ఏదో సాధారణ ధోరణిలో. అందువల్ల ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. ట్రంప్ తీసుకున్నట్లు కూడా అనిపించలేదు. ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. అనేక ఇతర అంశాలలోవలెనే ఈ విషయంలోనూ ఆయన పట్టుదలను చూపటం గమనించవలసిన విషయం. అందువల్లనే ఇంత చర్చ, విమర్శలు వినవస్తున్నాయి. మిత్ర దేశాల నుంచి కూడా నిరసనలు, ప్రతిఘటనలు కనిపిస్తున్నాయి. సామ్రాజ్య వాదం అనే మాట కొత్తగా రావటం అందుకే. ట్రంప్ ఇపుడీ పట్టుదల చూపటానికి కారణమేమిటన్నది జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిని విషయం. అదేమిటో ముందుగా చూసి, ఆ దిశలో తను ఏమేమి చేస్తున్నారో తర్వాత గమనిద్దాము. అపుడు గాని తనది రౌడీ సామ్రాజ్యవాదం అనటమెందుకో అర్థం కాదు. అమెరికా ఆర్థికంగా, సైనికంగా, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలలో అగ్రరాజ్యం. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటిష్ సామ్రాజ్యం బలహీనపడి ఈ విషయాలలో తన ప్రాభవాన్ని కోల్పోయినప్పటి నుంచి ఆ స్థానాన్ని అమెరికా ఆక్రమించింది. ఆ విషయంలో వారికి 1015 సంవత్సరాల క్రితం వరకు ఎదురులేకపోయింది. ముఖ్యంగా 1991లో సోవియెట్ యూనియన్ పతనమైనప్పటి నుంచి. ప్రస్తుత శతాబ్దం ఆరంభమై కొంత కాలం గడిచే సరికి, తన విస్తారమైన సహజ వనరుల ఆధారంగా రష్యా తిరిగి ఆర్థికంగా పుంజుకోసాగింది. సైనిక బలాన్ని పెంచుకోవటం మొదలుపెట్టింది. అప్పటికే 2001లో డబ్లుటిఒలో చేరిన చైనా కూడా అదే పద్ధతిలో గణనీయంగా అభివృద్ధి చెందటం మొదలైంది. ఈ రెండు దేశాలు తమ వెనుకటి పరస్పర వివాదాలను పరిష్కరించుకుని సన్నిహితం కాసాగాయి. ఆ విధంగా మరికొంత కాలానికి ఈ రెండు దేశాలు తమ ఆర్థిక, సైనిక శక్తులతో అమెరికాకు, నాటో కూటమికి సవాలు కావటం మొదలైంది. వీటిలో చైనా విద్యారంగంతోపాటు శాస్త్ర, సాంకేతిక పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలలో అమెరికాకు పోటీ కాసాగింది. చైనా చొరవతో ఏర్పడిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్ఐ) వేగంగా విస్తరించి అందులో ఈసరికి అన్ని ఖండాల నుంచి సుమారు 150 దేశాలు సభ్యత్వం తీసుకున్నాయి. అమెరికా కాదన్నప్పటికీ కొన్ని యూరోపియన్ దేశాలు సైతం చేరటం విశేషం. ఈ పథకం లక్ష్యం రవాణా సౌకర్యాలను, పారిశ్రామికీకరణను, వాణిజ్యాన్ని, అభివృద్ధిని సాధించటం. ఆ తర్వాత ఏర్పడిన బ్రిక్స్ కూటమి గురించి ఎప్పటికపుడు వార్తలు వస్తున్నవే. బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యదేశాలలో ఇండియా ఒకటి. ఇవి అన్నీ కలిసి అమెరికా ఆధిక్యాన్ని ఆధిపత్యాన్ని దెబ్బ తీయటం మొదలైంది. చైనా రెండవ అతి పెద్ద ఆర్థికశక్తిగా మారింది. పర్చేజింగ్ పవర్ పేరిటీ (పిపి) లెక్కలలో అమెరికాను 2017 నాటికే మించిపోయింది. మరొక పదేళ్లలో మొదటి ఆర్థిక శక్తి కాగలదన్నది అమెరికన్ నిపుణుల అంచనలే. ఈ స్థితిలో చైనా అభివృద్ధిని కుంటుపరిచేందుకు అమెరికా అనేక ఆంక్షలను విధించినా ఉపయోగం ఉండటం లేదు. ట్రంప్ తన మొదటి విడతలో ప్రకటించిన వాణిజ్య యుద్ధం వల్ల చైనా కన్న అమెరికాకే ఎక్కువ నష్టం కలిగినట్లు పలు అమెరికన్ సంస్థలు అంచనా వేసాయి. ఈ నేపథ్యంలో తిరిగి అధికారానికి వచ్చిన ట్రంప్, ఒకవేళ బ్రిక్స్ కూటమి అమెరికన్ డాలర్ ఆధిపత్యాన్ని దెబ్బతీసే చర్యలు తీసుకున్న పక్షంలో ఆ కూటమి దేశాలన్నింటి నుంచి దిగుమతులపై 100 శాతం సుంకాలు పెంచగలమని హెచ్చరించారు. ఇప్పటికే 'బ్రిక్స్' జిడిపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 35 శాతానికి చేరి, 30 శాతం గల జి7ను మించిపోయింది. చైనా సుమారు 120 దేశాలకు అగ్రస్థాయి వాణిజ్య భాగస్వామిగా మారింది. ఇది అమెరికా కన్నా చాలా ఎక్కువ. చైనాతో అమెరికా వాణిజ్య లోటు అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్నది. ఇటువంటివన్నీ అమెరికాను భయపెడుతున్న విషయాలు. ఆర్థిక ఆధిపత్యం పోతే దాని వెంట అన్ని ఆధిపత్యాలు బలహీన పడతాయని వారికి తెలుసు. కనుక ఆ పరిస్థితిని నివారించేందుకు ట్రంప్ గత పాలన తర్వాత జో బైడెన్ కూడా ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ స్థితిని ఏ విధంగానైనా అరికట్టాలన్నది ట్రంప్ ఆలోచన. లేనట్లయితే, మరొక పదేళ్లకు కాదు గదా అంత కన్న ముందే తాము ఆర్థికంగా అగ్రస్థానాన్ని కోల్పోవచ్చు. ట్రంప్ పట్టుదలకు మూలం ఈ విధమైన భయంలో ఉంది. వాస్తవానికి ట్రంప్ పట్టుదల అమెరికా పట్టుదల అనటం మరింత సరిగా ఉంటుంది. అందువల్లనే బైడెన్ కూడా ఈ ప్రమాదాన్ని అరికట్టేందుకు ప్రయత్నించారు. కాకపోతే ఇరువుర్ని పద్ధతులు, వ్యవహరణా శైలి మధ్య తేడాలున్నాయి. ఆ పద్ధతిలో పోటాపోటీగా ప్రపంచమంతటి నుంచి వనరులు సేకరణ, ఉత్పాదన, మార్కెట్లలో పోటీబడి పైచేయి సాధించటం, దీనంతటికి అవసరమైన విద్య, శాస్త్రసాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, ఇతర దేశాలతో దౌత్య, వాణిజ్య సంబంధాలు సజావుగా ఉండటం, సహకార ధోరణి వంటివి ఉంటాయి. కాని, ఆ పద్ధతి ఇష్టం లేదో, ఉపయోగం లేదనుకున్నారో, మరెందుకైనా వద్దనుకున్నారో, లేక తన వ్యక్తిత్వ ధోరణి వల్లనో గాని ట్రంప్ అడ్డదారి వంటి రౌడీ మార్గం ఎంచుకున్నారు. అది తన వ్యవహరణలో ఏ విధంగా ప్రతిఫలిస్తున్నాదో చూస్తూనే ఉన్నాము. వనరుల కోసం, ఆదాయాల కోసం, రక్షణ అవసరాల కోసం, గ్రీన్ లాండ్, కెనడా, పనమా కాలువ కావాలనుకుంటారు. అటువంటి భౌగోళిక విస్తరణ లక్షాలను పెట్టుకోవటమే గాక, అధిక పన్నులతో ఆర్థికంగా వత్తిడి చేసో, లేక సైన్యాన్ని పంపి ఆక్రమించుకోవటమే, లేక డబ్బుతో ఖరీదు చేయటమో చేయగలమంటూ బాహాటంగా బెదిరిస్తారు. అవి తమకు సన్నిహిత మిత్రదేశాలని గాని, కెనడా, డెన్మార్క్‌లు, నాటో కూటమి దేశాలు కూడా అన్నది గాని, వారి తీవ్ర నిరసనలను గాని, మొత్తం యూరోపియన్ యూనియన్ వ్యతిరేకతను గాని లెక్కచేయరు. అమెరికా ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకంటూ తీసుకుంటున్న అనేక ఇతర చర్యలను, వాటిలో కొన్నింటి అస్తవ్యస్తతలను పక్కన ఉంచితే, ఈ మిత్రదేశాల విషయంలో జరుగుతున్నది మాత్రం రౌడీ సామ్రాజ్యవాద ధోరణే. ఇది చివరకు ఏ విధంగా పరిణమించేదీ చెప్పలేముగాని, ప్రస్తుతానికి కనిపిస్తున్నది మొత్తం సామ్రాజ్యవాద చరిత్రలోనే ఇంతకు ముందెన్నడూ లేనిది.

# సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు

### పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయానికి ఆమోదం

### కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

న్యూఢిల్లీ : సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ఇది అని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. కేంద్ర వార్షిక బడ్జెట్ పై కేంద్రమంత్రి మాట్లాడుతూ.. సవరించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంను ఆమోదిస్తూ బడ్జెట్ లో ప్రస్తావన ఉందని తెలిపారు. సవరించిన అంచనా రూ.35,400 కోట్లలో ఇంకా రూ.12 వేల కోట్లు ఏపీకి ఇస్తామని స్పష్టం చేసిందని చెప్పారు. జలజీవన్ మిషన్ పథకాన్ని పొడిగించి ఏపీకి ప్రయోజనం కల్పించిందన్నారు. ఉద్యోగ వర్గాలకు రూ. 12.75 లక్షల వరకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని... ఇది చరిత్రాత్మక నిర్ణయమన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షలు ఆదాయం ఉంటే రూ. 2 లక్షల వరకు ఆదాయపు పన్ను కట్టే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేకుండా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. బ్యాటరీలు భారత్‌లోనే తయారుచేసేలా ప్రోత్సాహకాలు ఇచ్చిందని... తద్వారా దిగుమతి భారం తగ్గుతుందన్నారు. ఇంకా అనేక రంగాలకు ప్రాధాన్యత దక్కిందన్నారు. హెవీ ఇండస్ట్రీస్‌కు రూ. 7,300 కోట్లు బ్జడెట్ కేటాయింపులు జరిగాయని... ఇది గతం కంటే 57శాతం ఎక్కువన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ఎలెక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందన్నారు. ముఖ్యంగా విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.8,400 వేల కోట్లు, బడ్జెట్ లో మరో రూ. 3 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు.

# మోదీ మార్క్ వికసిత భారత్ బడ్జెట్

### లంకా దినకర్ కితాబు

అమరావతి : ఇది వికసిత భారత్ మోదీ 3.0 సమర్పించిన 50 .65 లక్షల కోట్ల బడ్జెట్ అని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ అన్నారు. దేశ సమ్మిళిత అభివృద్ధిని నిర్దేశిరచే మోదీ మార్క్ పేద, మహిళ మధ్య తరగతి బడ్జెట్ అని తెలిపారు. వ్యక్తిగత ఆదాయం పన్ను 12 లక్షల వరకు మినహాయింపు, ఉద్యోగులకు 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలుపుకొని 12.75 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. రెండు స్వయం నివాస గృహాల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇచ్చిందన్నారు. 36 రకాల లైఫ్ సేవింగ్ డ్రగ్స్‌పైన డ్యూటీ మినహాయింపు ఇవ్వడం మంచి నిర్ణయమన్నారు. మధ్యతరగతి వర్గాల వస్తు, సేవల వినియోగం వృద్ధి రేటు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ బ్జడెట్ అంత్యోదయ స్ఫూర్తితో రూపొందించిన వికసిత భారత్ బ్జడెట్ అని చెప్పుకొచ్చారు. అతి ఎక్కువసార్లు వరుసగా 8వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తిగా నిర్మల సీతారామన్ రికార్డ్ సృష్టించారన్నారు. రూ.10.18 లక్షల కోట్ల మూలధన వ్యయంతో ఉత్పాదక ఆస్తుల కల్పనకు ఊతం ఇస్తుందన్నారు. గ్రామాలకు కుళాయిలు ద్వారా సురక్షిత త్రాగు నీరు కోసం జల్ జీవన్ మిషన్ 2028 వరకు పొడిగింపు ఆహ్వానించ తగ్గ అంశమన్నారు. అమరావతి కోసం రూ.15 వేల కోట్లు / పోలవరం నిర్మాణం కోసం రూ.12,157 కోట్లు గత బ్జడెట్‌లో ప్రకటించిన నిధులు – ఖర్చు ఆధారితంగా ఈ సంవత్సరం విడుదల జరుగుతాయని తెలిపారు. ఈ బడ్జెట్లో రూ.5 ,936 కోట్లు కేటాయించడంపైన ప్రధాన మంత్రి మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాజధానిలో 50 కిపైగా వివిధ కేంద్ర సంస్థల నిర్మాణం ఈ సంవత్సరంలో ప్రారంభం అవుతాయని లంకా దినకర్ పేర్కొన్నారు.

# వికసిత భారత్‌కు బడ్జెట్ తోడ్పాటు

### ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు

అమరావతి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్‌ను ప్రతిబింబించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్‌కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్‌లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్పూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయింపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయించింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్‌కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజెక్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

# సంపాదకీయం

## కండ బలమేల బుద్ధిబలం చాలదా?

కేసీఆర్ నిలబడుతడు కలబడుతడు రేవంత్ నువ్వు మాట మీద నిలబడు బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ బయటకు రావాలంటూ చాలాసార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా ఇతర కాంగ్రెస్ నాయకులు అనేకసార్లు చెప్పారు. తీరా కేసీఆర్ బయటకు వస్తే ఆ పార్టీ నాయకులు, ప్రభుత్వ పెద్దల గుండెల్లో గుబులు మొదలైంది. రెండు రోజుల కిందట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని, తెలంగాణను రక్షించేది గులాబీ జెండానే అని కార్యకర్తలను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ వ్యాఖ్యలను తట్టుకోలేని ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమంలోనే కేసీఆర్‌పై దూషణకు దిగారు. కేసీఆర్ వయసును, ఆయనకు జరిగిన ప్రమాదాన్ని, అయిన గాయాన్ని అవహేళన చేసేలా మాట్లాడారు. కట్టె లేకుండా సరిగ్గా నిలబడాలని దురహంకారంతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అంబోతుల్లాగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. పద్నాలుగేండ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన కేసీఆర్, పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా చేసిన సేవలు, ఆయన వయసు, శారీరక స్థితిపై ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్‌రెడ్డి%ొ% ఇలాంటి వ్యాఖ్యలు చేయటం తెలంగాణ సమాజాన్ని నివ్వెరపర్చాయి. కేసీఆర్ దురదృష్టవశాత్తు ఒక ప్రమాదంలో గాయపడ్డారు. దాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవాలన్న రేవంత్‌రెడ్డి సంకుచిత మనస్తత్వాన్ని కచ్చితంగా నిరసించాల్సిందే. స్టీఫెన్ హాకింగ్ లాంటి వ్యక్తులు తమలోని లోపాలను అధిగమించి ఎన్నో విజయాలు సాధించారు. 21 ఏండ్ల వయసులోనే తీవ్ర శారీరక సమస్యలు ఎదుర్కొన్న ఆయన బ్లాక్‌హోల్ లాంటి అంతుచిక్కని సిద్ధాంతాలను వివరించారన్న విషయం రేవంత్‌రెడ్డి లాంటి వాళ్లకు తెలిసి ఉండదు. ఎన్నో సమస్యలను ఎదుర్కొన్న నెల్సన్ మండేలా లాంటివాళ్లు దివ్యాంగుల హక్కుల కోసం పోరాడి నోబెల్ శాంతి బహుమతి పొందారు. ఒక వ్యక్తి విజయాలు సాధించటానికి తనదైన రంగంలో కృషి చేయటానికి శారీరక సమస్యలు అడ్డం కావన్న విషయాన్ని రేవంత్ రెడ్డి లాంటి సంకుచిత వ్యక్తులు గుర్తుంచుకోవాలి. ముందు కట్టె సాయంతో నిల్చోవాలని సూచన చేసిన రేవంత్ రెడ్డికి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఏ మాత్రం లేదు. పద్నాలుగేండ్లు ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించాలని కోరుకొని ఏ మాత్రం హింస లేకుండా రాష్ట్రాన్ని తీసుకువచ్చిన వ్యక్తి కేసీఆర్. టీడీపీలో ఉన్నప్పుడు కండబలం, ధనబలంతో విర్రవీగిన రేవంత్‌రెడ్డి, కరీంనగర్ సభకు తుపాకీని తీసుకువెళ్లారు. ఓటుకు నోటు కేసులో ఒక ఎమ్మెల్సీని కొనటానికి కోట్ల రూపాయలు మోసుకెళ్లారు. ఇలాంటి అక్రమాలు, అవినీతి పనులు చేయటానికి శారీరక శక్తి సామర్థ్యాలు అవసరమేమో కానీ, ఒక సిద్ధాంతాన్ని, భావజాలాన్ని, కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటానికి కండబలం ఎందుకు, బుద్ధి బలం ఉంటే చాలదా? అంతెందుకు తెలంగాణ నుంచి జాతీయస్థాయికి ఎదిగిన జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు తాము చేపట్టిన పదవులకు వన్నె తీసుకువచ్చారు. కార్పొరేట్ కంపెనీల ఒత్తిడికి తలొగ్గకుండా ప్రజా ప్రయోజనాలే పరమావధిగా పనిచేశారు. మృదుస్వభావి, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గుర్తించకపోవచ్చు. కానీ, తెలంగాణ సమాజం ఆయన చేసిన కృషిని మరిచిపోదు. ఆయనకు ఉన్న శారీరక లోపాన్ని సవాలుగా తీసుకొని పల్లె నుంచి ఢిల్లీ వరకూ ఒక మంచి రాజకీయ నాయకుడిగా ఎదిగారు జైపాల్‌రెడ్డి. 18 నెలల వయసులోనే పోలియో లాంటి మహమ్మారిని ఎదుర్కొని కూడా ఆయన ఏ మాత్రం చలించలేదు. ఇది ఆయన రాజకీయ జీవన ఆరోహణకు ఎన్నడూ అవరోధం కాలేకపోయింది. అసలు ఉత్తమ పార్లమెంటేరియన్‌గా దక్షిణాది నుంచి ఎన్నికైన తొలి ఎంపీ జైపాల్‌రెడ్డి. రేవంత్ రెడ్డికి ప్రపంచ విషయాల మీద అవగాహన లేకపోయినా పర్లేదు కనీసం ఆయన తన కుటుంబంలో నుంచే శారీరక లోపాలను ఎదురించి గొప్పనేతగా మారిన జైపాల్ రెడ్డి గురించి విస్మరించినట్టు కనిపిస్తున్నది. కమ్యూనిస్టు పార్టీకి చెందిన డి.రాజా వినికిడి సమస్య ఉన్నప్పటికి దేశంలోనే అగ్రగామి కమ్యూనిస్టుగా తనను తాను మలుచుకున్నారు. సుమిత్రా మహాజన్ లాంటి వాళ్లకు కంటి చూపులో ఇబ్బంది ఉన్నప్పటికీ స్పీకర్‌గా తన వంతు పాత్ర పోషించారు. ఉత్తరప్రదేశ్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించిన శ్యామ్ చరణ్ గుప్తా స్థానిక సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. ఒడిశా ముఖ్యమంత్రిగా పనిచేసిన నందిని సత్పతి శుక్లాల సమస్యతో పోరాడి మరీ గొప్ప పాలన అందించారు. సుమారు పదేండ్ల పాటు చక్రాల కుర్చీలోనే ఉండి తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు కరుణానిధి. అసలు ఇలా చెప్పుకొంటూ పోతే ప్రతీరంగంలోనూ దివ్యాంగులు, శారీరక సమస్యలు ఉన్నవాళ్లు ఎన్నో విజయాలు సాధించారు. ఇలా తెలంగాణలోనూ, దేశంలోనూ చాలామంది శారీరక లోపాలను ఎదిరించి, నిలిచి, గెలిచారు. వాళ్లందరిని ముఖ్యమంత్రి తన మాటలతో అవమానించారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలపై నిలబడని రేవంత్‌రెడ్డి మిగతావాళ్లు నిలబడినప్పుడు మాత్రమే మాట్లాడాలనటం విడ్డూరం. ముఖ్యమంత్రి పదవి స్థాయి మరిచి రేవంత్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటాన్ని పౌర సమాజం తప్పక ఖండించాలి. బాధ్యతాయుత పదవిలో ఉన్న ఆయన దివ్యాంగులకు, అల్పసంఖ్యాక వర్గాలకు తోడ్పాటు అందించాల్సింది పోయి, ఓ వ్యక్తికి ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనను రాజకీయ విమర్శలకు వాడుకోవటం తెలంగాణ సమాజానికి మంచిది కాదు. ఇప్పటికైనా ఆయన కేసీఆర్ శారీరక స్థితిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ కోరాలి.

# ఊతకర్ర విలువ బూతు బుర్రలెరుగునా?

అహింసతో ఆయుధాలను విరిచి, బోసి నవ్వులతో ఆధిపత్యాన్ని కూల్చివేసిన మహాత్మా గాంధీ కర్ర చేతబట్టుకొని నడిచే దేశాన్ని వెలుగుల బాటలోకి అడుగులు వేయించాడు. దక్షిణాఫ్రికా గర్భాన అగ్గిదేవుడిలా జన్మించి, నల్లనయ్యలనందరినీ ఎరుపెక్కించిన నెల్సన్ మండేలా కూడా కట్టె చేత బట్టే చీకటి ఖండంలో సూర్యోదయాన్ని పండించాడు. అంతెందుకు వెలివాడల్లో సిరా నదులు పారించిన అంబేద్కర్, దక్షిణ దేశంపై నిలబడి, దిక్కుల చెవులన్నీ పగిలేలా, ఆత్మగౌరవ దండోరా మోగించిన పెరియార్.. ఇలా ఎందరో భానులు కట్టె పట్టుకొనే కోట్లాది జనాన్ని విముక్తి దారిలోకి పరుగులు తీయించారు.కొన ఊపిరి దాకా జన వికాసాన్ని శ్వాసించే విప్లవ మూర్తులు ఎందరో ఊత కర్రతోనే విప్లవాగ్నులు వెలిగించారు. ఈ వాస్తవం మరుగుజ్జు మనస్తత్వం కలిగిన రేవంత్‌రెడ్డి లాంటి పాలకులకు తెలిసే ఆస్కారమే లేదు. అందుకే కట్టె లేకుండా నిలబడు చాలంటూ కారణజన్ముడైన కేసీఆర్‌పై నోరు పారేసుకున్నాడు. సొంత కాళ్లపై నిలబడి, దేశమే తలెత్తిచూసేలా నిటారుగా నిలబడ్డాడు కేసీఆర్. ఆజన్మాంతం తలకిందులుగా తపస్సు చేసినా రేవంత్‌రెడ్డి లాంటి వాళ్లు ఆ చరిత్రలో ఒక్క పేజీని కూడా సంపాదించలేరు. అయినా, ప్రమాదవశాత్తు జారిపడి, అనుకోకుండా అవసరం పడ్డ కర్రను, కేసీఆర్ త్వరగానే విసిరేసి, కారును జోరుగా నడిపే వీడియోలు తెలంగాణ మొత్తం నెలల కిందటనే చూసింది. ఆ సంగతి పక్కనపెడితే, కట్టె కథ తెలియని ముఖ్యమంత్రి చరమాంకంలో ప్రతి మనిషికీ ఆసరాగా తప్పని మానవీయ స్థితిపై వెక్కిరింపునకు పాల్పడ్డాడు. కట్టె పట్టుకొని జీవితాన్ని ఈదడం తప్పని వయో వృద్ధులు, వికలాంగులను సైతం అవమానించేలా రేవంత్ రెడ్డి నీచంగా మాట్లాడాడు. శుక్రవారం నాడు సీఎం రేవంత్ మొగలిగిద్దలో శునకానందాన్ని నమ్ముకున్నాడు. కపిలవాయి లింగమూర్తి రాసిన 'పాలమూరు గ్రామ నామాలు-ఒక పరిశీలన' అనే గ్రంథంలో చెరువులో మొగలిపూలు పూయడం వల్ల, ఆ గ్రామానికి మొగలిగిద్ద అనే పేరొచ్చిందని రాశారు. చెరువులో మొగలిపూలు విరబూసిన ఊరిలో నిలబడి, కుసంస్కారి నోటిలో మోరి ఎలా పరవళ్లు తొక్కుతుందో రేవంత్ రెడ్డి బయటపెట్టి చూపించాడు. దీంతో యథావిధిగా మళ్లీ రాష్ట్ర ప్రజలందరి ఎగతాళికి గురయ్యాడు. అసలు నేను కొడితే మామూలుగా ఉండదని కేసీఆర్ అన్న మాటల వెనుక రాజకీయ పోరాటం, అన్యాయమైన సర్కార్‌పై ప్రజాస్వామిక ఎదురుదాడి అనే భావోద్వేగ భావమే కదా ఉన్నది!. నిజానికి నీళ్లల్లో నిప్పులు రాజేసి, పల్లెల్లో పిడికిళ్లు మొలిపించి, పొలిమేరల అవతలకి ద్రోహులను తరిమేటందుకు, తెలంగాణను సాకారం చేయడానికి కేసీఆర్ కొట్టిన కొట్టుడు ఎలా ఉండిందో జాతీయ పార్టీలకు, జాదూ పార్టీలకు మరిచిపోదామన్న మరుపునకు రాని చరిత్రనే.భంగపడ్డ రైతులు జహీరాబాద్ నుంచి మళ్లీ తమ భవిష్యత్తును వెతుక్కుంటూ కేసీఆర్ కోసం కాలినడకన వందల కిలోమీటర్లు నడిచొచ్చారు. ఆ సందర్భంగా వారందరితో కేసీఆర్ ఇచ్చిన సందేశం నిమిషాల్లోనే సోషల్ మీడియా ద్వారా, రాష్ట్ర సకలజనులకూ చేరి భరోసాను కల్పించింది. అలాగే కేసీఆర్ ఇచ్చిన ఆ సందేశం, విఫల సర్కార్ చెంపలనూ బాగా గట్టిగానే చరిచింది. దీంతో ఉలిక్కిపడిన ఉత్త చేతుల భిక్షపతి, ఆగమై అరిచినట్టు రేవంత్ రెడ్డి అడ్డగోలుగా గొంతు చించుకున్నాడు. దీంతో ఎంత ఎత్తయిన కుర్చీలో కూర్చున్నా, కుసంస్కారం మరుగుజ్జులానే ప్రవర్తిస్తుందని అందరూ మళ్లీ ముచ్చటించుకున్నారు. ఎంత ఖరీదైన మైకు ముందు నిలబెట్టినా, వరాహం అరుపులో అణువంతైనా వినసొంపును కూడా ఆస్వాదించలేమనే వాస్తవం తేట తెల్లమైపోయింది. అంతేకాదు, విష కురుపు వీపు మీద పండితే, కంపే కొడుతుందనేదీ అందరికీ పూర్తిగా అర్థమైపోయింది. దీంతోపాటు నిన్న మొగలిగిద్దలో ముఖ్యమంత్రి మూరా?భినయం చూసిన తర్వాత, వికృతం నోట్లో చిక్కిన హస్తం పార్టీ భవిష్యత్తును ఊహిస్తేనే, ఆలోచనా పరులందరికీ జాలేస్తున్నది. మాటలతో ముంచుతూ, చేతలతో చంపుతూ, కాంగ్రెస్ పార్టీ భవితవ్యాన్ని సమాధిలో నిర్మిస్తున్నాడు రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో ఏ గ్రామంలో అడిగినా, కాంగ్రెస్ పార్టీ సర్కార్‌ను నెత్తినెక్కిన శని అనే కదా అంటున్నారు. దురదృష్టవశాత్తు దొరికిన ఈ అవకాశాన్ని జనానికి మేలు చేసేందుకు ఉపయోగించి ఉంటే, కాంగ్రెస్ సర్కార్‌ను ఇంతలా ప్రజలెందుకు దూషిస్తారు? ఎవరిని కదిలించినా, జేబులో రూపాయి రోడ్డు మీద పారవేసుకుంటిమనే ఆవేదన అలుముకొని పోయింది. దాన్ని అర్థం చేసుకునే హృదయం లేని హస్తం పార్టీ పాలకులు, సమయాన్నంతా బీఆర్ఎస్‌ను తూలనాడేందుకు ఖర్చు చేసేస్తున్నారు. పదేండ్లు బాగా బతికి, కాంగ్రెస్ అన్యాయమైన విధానాల వల్ల మళ్లీ రుణరోగంతో సతమతమవ్వలేక రైతులు, ఆటోడ్రైవర్‌లు చివరికి రియల్టర్లు కూడా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తెలంగాణలో పెరిగిపోతున్న ఈ దుర్వార్తలే కేసీఆర్‌ను, బీఆర్ఎస్ శ్రేణుల హృదయాలను కలచివేస్తున్నాయి. దానివల్లనే కదా అవసరమైతే ప్రజా పోరాటాలు ఉధృతం చేసైనా సరే, రాష్ట్రాన్ని ఒరిగిపోనీకుండా కాపాడుకుందామని కేసీఆర్ పిలుపునిచ్చారు. 14 నెలలుగా రాష్ట్రంలోని ఒక్కో ప్రాధాన్య రంగాన్ని తిరోగమన దిశలో పరుగులు తీయిస్తూ, రాష్ట్రం పరువును తీసేశారు. హామీల అమలు మాట దేవుడెరుగు కొత్త కొత్త సమస్యలు సృష్టించి, ప్రజల దృష్టిని దారి మళ్లించాలనే పాత రోత కాంగ్రెస్ రాజకీయాన్ని నడిపిస్తున్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల సతీమణులు, సోదరీమణులు, బంధుగణాలు భుజాలకు సంచులేసుకొని, కమీషన్ల కోసం, సెటిల్‌మెంట్ల కోసం చకోర పక్షుల్లా జల్లెడ పడుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా చక్కర్లు కొడుతున్నాయి. తెలంగాణ కవి అలిశెట్టి ప్రభాకర్ కవిత్వంలో 'బూటుకాల్నించి/ టోపీవరకున్న అధికారం/ 'టోకు' నించి చిల్లరకూ దిగజారితే అనర్థం' అన్నట్టు సీఎం నుంచి మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వారి పరివారం అక్రమార్జనపై పడి అన్నిరంగాల వారికి ఆపదగా మారిపోయారు. పెరిగిన ఈ పాపాలే ప్రజలందరిలో ప్రభుత్వంపై పట్టరాని కోపం పెంచాయి. దాని ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారిక సోషల్ మీడియా ఖాతాలో, స్వయంగా నిర్వహించిన పోల్ పందెంలో బొక్క బోర్ల పడ్డారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా భుజం కాస్తున్నా, సోషల్ మీడియాలో సామాన్యులు సర్కార్‌కు చుక్కలు చూపెడుతుండటంతో, తాజాగా ఆపుకోలేక సీఎం రేవంత్ రెడ్డిసోషల్ మీడియాపై కూడా విషం కక్కేశారు. రేవంత్‌రెడ్డి సెలవిచ్చిన మేరకు, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలకు వచ్చే సోషల్ మీడియా లైక్‌లు కూడా రాఖీ సావంత్‌కు వచ్చే లైకులుగానే చూడాలేమో ? దారితప్పిన పాలన, మతిలేని మాటలతో హస్తం పార్టీ ప్రభుత్వం యావత్తూ బజారున పడిపోయింది. తొమ్మిదిన్నరేండ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఫీనిక్స్ పక్షిలా జవసత్వాలు సముపార్జించుకుంటే, 14 నెలల కాంగ్రెస్ సర్కార్ ఏలుబడిలో దిగులంటుకున్న పావురాల్లా నలిగిపోతున్నారు. ఇది దీర్ఘకాలికంగా తెలంగాణ ఆత్మ విశ్వాసంపై విషపూరిత ప్రభావం చూపెడుతుంది. చూస్తూ పోతుంటే మేస్తూనే పోతుంటారు, అందుకే తిరగబడక తప్పదు. ఇప్పటికే గ్రామ సభల్లో జనం గుండె మంటను కాంగ్రెస్ సర్కార్ రుచిచూసింది. ఇకపై కాంగ్రెస్ సర్కార్‌కు ప్రతిరోజూ ప్రజా గండమే.

## కార్చిచ్చుల సీజన్.. అంతటా టెన్షన్




లాస్‌ఏంజెలెస్‌లో గత కొన్ని వారాలపాటు కార్చిచ్చు చెలరేగి ఇళ్లు, తోటలు, పంటలు సర్వం బూడిద కుప్పలుగా మిగిలిపోయిన సంగతి తెలిసిందే. ప్రపంచ దేశాలన్నీ ఈ వైపరీత్యానికి ఉలిక్కిపడుతున్న తరుణంలో జమ్మూకశ్మీర్ ప్రాంతంలో కార్చిచ్చు ప్రమాదం ముంచుకువస్తోందని అధికారులు హెచ్చరించడం గమనార్హం. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా అడవిలో కూడా ఈ నెల మొదట్లో కిలోమీటరు పొడవునా మంటలు వ్యాపించి అడవులను దహించి వేశాయి. ఉత్తరాఖండ్‌లో సాధారణంగా ఫిబ్రవరి 15 నుంచి అగ్నిప్రమాదాల సీజన్ ప్రారంభమవుతుంది. కానీ ఈ ఏడాది జనవరిలోనే అగ్నిప్రమాదాల సీజన్ ప్రారంభం కావడం గమనార్హం. ఉత్తరాఖండ్ ప్రభుత్వం కార్చిచ్చును నివారించడానికి ప్రతి ఇంటిని అప్రమత్తం చేయడానికి 5000 మంది వాలంటీర్లను నియమించింది. ఇదిలా ఉండగా అడవుల్లో కార్చిచ్చు వ్యాపించకుండా రెండు అటవీ విభాగాల మధ్య ఫైర్‌లైన్ (అగ్నిరేఖ) లను గీసే విధానం బ్రిటిష్ కాలంలో ప్రారంభమైంది. అంటే రెండు అటవీ డివిజన్ల మధ్య 100 అడుగుల ఫైర్‌లైన్, రేంజ్‌ల మధ్య 50 అడుగుల ఫైర్‌లైన్ నిర్వహిస్తుంటారు. ఈ ఫైర్‌లైన్లలో పెరిగిన చెట్లను చివరిసారిగా 1996లో తొలగించారు. ఇప్పుడు 28 సంవత్సరాల తరువాత మళ్లీ తొలగించడం ప్రారంభించారు. ఈ ఫైర్‌లైన్‌లో పెరిగిన దాదాపు 5 లక్షల చెట్లను నిర్మూలిస్తారు. దీనివల్ల కొంత వరకైనా కార్చిచ్చు ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు చెబుతున్నారు. గత సంవత్సరం కార్చిచ్చులకు 12 మంది ప్రాణాలు కోల్పోగా, 1270 వరకు కార్చిచ్చులు సంభవించాయి. ఈమేరకు గత ఐదు ఫైర్ సీజన్లలో భారతదేశం లో 11,09,588 కార్చిచ్చులు సంభవించాయని డేటా చెబుతోంది. పర్యావరణ వ్యవస్థకు, వన్యప్రాణులకు, ప్రజల జీవితాలకు ముప్పుగా కార్చిచ్చులు వ్యాపిస్తుంటాయి. గత అయిదు ఫారెస్ట్ ఫైర్ సీజన్లలో ఒడిశా, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్రలో ఏటా లక్షకు పైగా కార్చిచ్చు ప్రమాదాలు సంభవించాయని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ రాజ్యసభలో వెల్లడించింది. ఈ నాలుగు రాష్ట్రాల్లో మొత్తం 4,73,834 కార్చిచ్చుల ప్రమాదాలు సంభవించాయి. దేశంలోని మొత్తం కార్చిచ్చు ప్రమాదాల్లో పై నాలుగు రాష్ట్రాల ప్రమాదాలు దాదాపు 43 శాతం వరకు ఉంటున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 81,003 కార్చిచ్చులు జరగ్గా, దేశం మొత్తం మీద కార్చిచ్చుల్లో 50 శాతం కార్చిచ్చులు గత ఐదు సీజన్లలో ఈ ఐదు రాష్ట్రాల్లో జరిగాయని తేలింది. ఇవే కాకుండా తెలంగాణ, ఉత్తరాఖండ్, జార?ండ్ రాష్ట్రాల్లో 50,000 కన్నా ఎక్కువ కార్చిచ్చు ప్రమాదాలు జరిగాయని రికార్డు అయ్యాయి. ప్రస్తుత సమీక్ష ప్రకారం దేశంల్లో మొత్తం అడవులు, చెట్లు 8,27,357 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్నాయి. అంటే దేశంలో 25.17% భౌగోళిక ప్రాంతంలో విస్తరించి ఉన్నాయి. మొత్తం మడ అడవులు 4992 చదరపు కిలోమీటర్ల పరిధిలో వ్యాపించాయి. భారీ ఎత్తున అడవులు విస్తరించిన రాష్ట్రాల్లో టాప్ మూడింటిలో మధ్యప్రదేశ్ (77,073 చదరపు కిలోమీటర్లు), అరుణాచల్‌ప్రదేశ్ (65,882 చదరపు కిలోమీటర్లు), చత్తీస్‌గఢ్ (55,812 చదరపు కిలోమీటర్లు) ఉన్నాయి. ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్టు (ఐఎస్ఎఫ్ఆర్) 2021 ప్రకారం దేశంలోని అడవుల్లో 36 శాతం తరచుగా కార్చిచ్చు ప్రమాదాలు జరగడానికి అనువుగా ఉన్నాయని వెల్లడైంది. ఇందులో 2.81% తీవ్రమైన కార్చిచ్చులు ప్రాంతంగా ఉంటోంది. మరో 7.85 శాతం చాలా ఎక్కువ కార్చిచ్చు కేటగిరి జోన్‌గా ఉంటోంది. దేశంలోని అడవులు ఎదుర్కొంటున్న పెద్ద రిస్కుగా ఈ జోన్‌లోని అడవులు ఉన్నాయి. ప్రజాజీవన ఆధారంగా అడవులు కీలక పాత్ర వహిస్తున్నాయి. దాదాపు 275 మిలియన్ గ్రామీణ ప్రజలు అడవులపై ఆధారపడి బతుకుతున్నారని ఐఎస్ఎఫ్ఆర్ 2023 డేటా వెల్లడించింది. అడవులకు చేరువగా నివసిస్తున్న సమాజాలు అడవుల్లోని కలపేతర ఉత్పతులపై అంటే కాయలు, గింజలు, పుట్టగొడుగులు వంటి ఉత్పత్తులపై, పర్యావరణ సేవలపైన ఆధారపడి బతుకుతున్నాయి. అయితే అటవీ వనరుల నిలువు దోపిడీ, మానవ స్వప్రయోజన అక్రమాలు రానురాను విచ్చలవిడిగా సాగుతుండటంతో అటవీ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోంది. మధ్య, ఉత్తర, తూర్పు భారత ప్రాంతాల్లో ముఖ్యంగా తునికాకు, ఇప్పపూవుల సేకరణ కార్చిచ్చు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అవుతున్నాయి. తేనె వేటగాళ్లు అడవుల్లో ఎండుగడ్డిని తగులబెట్టడం కూడా కార్చిచ్చుకు దారి తీసిన సంఘటనలు ఉన్నాయి. గోవా, అసోం, మణిపూర్ అడవుల్లో ఈ చర్యల వల్లనే అడవులు అంటుకున్నాయని పోలీసులు తెలుసుకుని కొందరిని అరెస్టు చేశారు. దీనికి తోడు స్థానిక రైతులు తమ సాగులో పంటల మార్పిడి విధానాలు 4.35 మిలియన్ హెక్టార్ల అడవులపై విపరీత ప్రభావం చూపించి కార్చిచ్చులకు దారితీస్తున్నాయి. ఈ కార్చిచ్చులన్నీ సహజమైనవి కావనీ, రైతులు తమ పొలాలన్నీ ఖాళీ చేయడానికి పంటకోతల తరువాత మిగిలిన గడ్డిని, ఇతర వ్యర్థాలను తగులబెడుతున్నారని ఉపగ్రహాల ద్వారా కనుగొన్నట్టు గతంలో ఒడిశా అటవీ మంత్రిత్వశాఖ బయటపెట్టడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. సహజమైన అడవుల పర్యావరణ వ్యవస్థలో, తిరిగి నేలను సాగుకు అనువుగా వెసులుబాటు కల్పించడంలో సేంద్రియ వ్యర్థాలను తొలగించడంలో కార్చిచ్చులు కీలక పాత్ర వహిస్తున్నప్పటికీ, వీటి వ్యతిరేక ప్రభావాలు అడవులకు దక్కవలసిన ప్రయోజనాలను దూరం చేస్తున్నాయి. ఈ పరిణామాలు చివరకు జీవితాలను బలిగొంటున్నాయి. నివాసాలను విధ్వంసం చేస్తున్నాయి. అందుకనే కార్చిచ్చుల నివారణకు ఆయా ప్రభుత్వాలు నిరంతరం అప్రమత్తంగా ఉండక తప్పదు.

## ఆనంద నిలయం.. ఆదిశక్తి ఆలయం

భారతదేశంలో అష్టాదశ శక్తి పీఠాల అమ్మవార్లు ఒకే దగ్గర కొలువైన క్షేత్రం ఆనందాశ్రమం. సిద్దిపేట జిల్లా కొండపాక సమీపంలో ఉన్న ఈ ఆనంద నిలయంలో ఎందరో వృద్ధులు విశేష జీవితాన్ని ఆస్వాదిస్తున్నారు. అలాంటి ప్రాంగణం ఇప్పుడు ఆధ్యాత్మిక క్షేత్రమై అలరారుతున్నది. దేశంలోని వివిధ రాష్ట్రాలలో భక్తుల కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న అమ్మవార్లు ఇక్కడ కొలువుదీరారు. హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారిలో కొండపాకలో ఉన్న ఈ సువిశాలమైన ప్రాంగణం ఇప్పుడు ఓ ఆధ్యాత్మిక కేంద్రం.శక్తిపీఠాలు పద్దెనిమిది. వీటిలో పదిహేడు మనదేశంలో ఉండగా శాంకరీదేవి శ్రీలంకలోని ట్రింకోమలిలో ఉంది. కామాక్షి (కంచి), శృంఖల (కోల్‌కతా), చాముండేశ్వరి (మైసూరు), జోగులాంబ (అలంపూర్), భ్రమరాంబ (శ్రీశైలం), మహాలక్ష్మి (కొల్హాపూర్), ఏకవీర (మాహూర్), మహాకాళి (ఉజ్జయిని), పురుహూతిక (పిఠాపురం), గిరిజ (జాజ్‌పూర్), మాణిక్యాంబ (ద్రాక్షారామం), కామరూపిక (కామాఖ్య), మాధవేశ్వరి (ప్రయాగ), వైష్ణవీదేవి (జమ్మూ), మంగళగౌరి (గయ), విశాలాక్షి (కాశి), సరస్వతీ దేవి (శ్రీనగర్) రూపాలను ఆనంద నిలయంలో దర్శించుకోవచ్చు. ఇదే ప్రాంగణంలో లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, శివపార్వతులతో కూడిన 22 దేవాలయాలను నిర్మించడం విశేషం.

ఆధ్యాత్మిక శోభ సామాజిక సేవ...

కరీంనగర్‌కు వెళ్లే రాజీవ్ రహదారికి ఆనుకుని కొండపాక గ్రామ శివారులో ఆనంద నిలయం ఆవరణలో ఈ క్షేత్రం ఉంది. శక్తిపీఠాల ఆలయానికి కుడిపైపున శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం కొలువైంది. అమ్మవారి మందిరానికి ఎదురుగా అరుదైన గోవులతో ఓ గోశాలనూ నిర్వహిస్తున్నారు. ఇది పిరమిడ్ ఆకృతిలో ఉండటం విశేషం. మరోపక్క ఆనంద్ నిషాంత్ బాలసదన్ చారిటబుల్ ట్రస్టు, ఆనంద నిలయం వృద్ధాశ్రమం ఉండటంతో ఆ ప్రాంతం భక్తులు, సామాజిక సేవకుల సందర్శనలతో సందడిగా ఉంటుంది. గోశాల ప్రాంగణంలో శ్రీరాధాకృష్ణసమేత గోమాత మందిరం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. సమీపంలోనే సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల దవాఖాన నిర్మాణం జరుగుతున్నది.



ఆధ్యాత్మికం

## స్వామివారిని దర్శించుకున్న జిల్లా న్యాయమూర్తి ప్రభాకర్ రావ్

**ధర్మపురి, జనవరి 2, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం ఆదిలాబాద్ జిల్లా న్యాయమూర్తి ప్రభాకర్ రావు సతీసమేతంగా వచ్చి నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం పక్షాన మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప



వేదపండితులు అర్చకులు ఆశీర్వచనం అందించారు. తదుపరి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు నంబి నరసింహ మూర్తి, అశ్విన్ కుమార్, స్థానిక మెజిస్ట్రేట్ శ్యాం ప్రసాద్, స్థానిక ఎస్ఐ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## తప్పుడు ధ్రువపత్రాలు చూపి సర్టిఫికేట్లు పొందాలనుకుంటే కఠిన చర్యలు

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్) :** తప్పుడు ధ్రువపత్రాలు చూపి సర్టిఫికేట్లు పొందాలనుకుంటే కఠిన చర్యలు తప్పవని గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు హెచ్చరించారు. గోదావరిఖని లెనిన్ నగర్‌కు చెందిన వనపాకల విజయ్ అనే వ్యక్తి తనపై ఎలాంటి కేసులు లేవని తప్పుడు అఫిడవిట్ చూపించి, పోలీస్ వెరిఫికేషన్ కొరకై దరఖాస్తు చేసుకోగా పోలీస్ స్పెషల్ బ్రాంచ్ ఉన్నతాధికారులు తనపై దర్యాప్తు చేసి 5 క్రిమినల్ కేసులు ఉన్నాయని వివరాలు వెల్లడిరచి, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయాలని గోదావరిఖని వన్ టౌన్ పోలీసు వారిని సూచించగా, దీంతో అతనిపై కేసు నమోదు చేసి, ఆదివారం అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన జివి రామకృష్ణారావు

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంలో మాజీ ఎంపీటీసీ గొల్లపెల్లి రాజనర్సు తండ్రి వెంకటయ్య, పూదరి శ్రీకాంత్ గౌడ్ తండ్రి పూర్ణయ్య గౌడ్, రుద్రోజు శ్రీనివాస్ సతీమణి గౌతమి ఇటీవల పలు కారణాలతో మృతిచెందగా ఆదివారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు రాయికంటి కిరణ్ కుమార్, నాయకులు పురం అనిల్ కుమార్, దాడి సతీష్, మార్క శ్రీనివాస్ గౌడ్, శెంకర్, చిట్యాల శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బొద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అట్ల ఆంజనేయులు పరామర్శలో పాల్గొన్నారు.



## ది క్రైమ్ న్యూస్ ఎఫెక్ట్

**ఓదెల ది క్రైమ్ న్యూస్ ఫిబ్రవరి 2:** బోదల మండలం గుంపుల మరియు తనుగుల గ్రామాల మధ్యగల రహదారి నిర్మాణ పనులు నత్త నడకన సాగుతున్నాయంటూ, దుమ్ము లేచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ది క్రైమ్ న్యూస్ జనవరి 30వ తేదీన.... సా గుతున్న పనులు.... ఎగిసిపడుతున్న దుమ్ము, పట్టించుకోని నాయకులు అనే శీర్షికన వార్తను ప్రచురించడం అయింది. దీనికి తక్షణమే స్పందించిన అధికారులు కాంట్రాక్టర్ చేత దారి పొడవున నీళ్ళు చలిస్తున్నారు. ఈ పరిణామానికి ప్రయాణికులు మరియు గుంపుల గ్రామ ప్రజలు ది క్రైమ్ న్యూస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టరు ఆవిష్కరణ

**ధర్మపురి, జనవరి 2, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి మండల కేంద్రం లోని డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ను ధర్మపురి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కట్ట లక్ష్మణ్ ఆధ్వర్యంలో విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చిలుముల లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మాదిగలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి పోయారని, మంద కృష్ణ మాదిగ గత 30 ఏళ్లుగా మన జాతి కోసం మనల్ని ముందుకు నడిపించారని పేర్కొన్నారు. అందుకోసం ఎన్నో రకాలైన ఉద్యమాలకు పిలుపునిస్తే ఆ పిలుపులను అందుకొని మన జాతి మూడు దశాబ్దాలుగా ఈ తెలుగు నేల మీద విరోచితమైన పోరాటాలను నడిపింది అందుకోసమే అని తెలిపారు. మాదిగ ఉద్యమం మీద జరిగిన ఎన్నో కుట్రలను చేదిస్తూ ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని ముందుకు సాగుతూ ఉద్యమాన్ని అతి కీలక దశ చేరిందని, ఈ సమయంలో మన లక్ష్యసాధనకు అడ్డుపడే స్వార్థపరుల కుట్రలను సాదించే విధంగా ఎస్సీ వర్గీకరణకై లక్ష డప్పులు వెయ్యి గొంతులు అనే మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన అనే కార్యక్రమం ఫిబ్రవరి 07 న హైదరాబాదులో జరుగుతుందని ఆయన వివరించారు. కావున పెద్ద ఎత్తున మన జిల్లా నుంచి మాదిగలు, మాదిగ ఉపకులాలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని మేధావులు, విద్యావంతులు, రాజనీతిజ్ఞులు, ఇతర సామాజిక వర్గాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పరిపల్లి రాజమల్లయ్య ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరికిల్ల సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొకినపెల్లి సతీష్, మండల ఉపాధ్యక్షుడు సుద్దాల నరేష్, ధర్మపురి నియోజకవర్గ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు చిర్ర లక్ష్మణ్, దాసరి పురుషోత్తం, మాజీ మండల అధ్యక్షులు చందోలి శ్రీనివాస్, రాయిల్ల రవికుమార్, బొల్లారం పోచన్న, రామడుగు జగన్, సుద్దాల రమేష్, మేతరి గంగాధర్, ఆరెపల్లి ప్రశాంత్, బత్తిని నరేష్, ఆవునూరు తిరుపతి, అంతర్పుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్టాపన

**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** మండలంలోని మడిపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్టాపన వేడుకలు శని ఆదివారాల్లో కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు నాగేశ్వర శర్మ, నరసింహమూర్తి, రాంబాబు, సోంబాబు శర్మల ఆధ్వర్యంలో హోమాలు అర్చనలు అభిషేకాలు, గణపతి పూజ విశ్వక్సేన పూజలు నిర్వహించారు. గతంలో శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని నూతనంగా అలంకరించి విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హోమాలు సీతారామస్వామి కళ్యాణాన్ని గురువయ్య గారు ఆధ్వర్యంలో విద్యాసాగర్ వాణిశ్రీ దంపతుల సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రావుల అశోక్ రెడ్డి పరపతి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మహన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో స్వామివారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి

- గాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్య లను గెలిపించండి
- కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ల వ్యాఖ్యలు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి2(ది క్రైమ్ న్యూస్):** పట్టభద్రుల , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లోగడ గెలిచిన కాంగ్రెస్ , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏనాడైనా పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడారా టీచర్స్ సమస్యల కోసం పోరాడారా గెలుపు కోసమే ఆ రెండు పార్టీలు ఎప్పుడు ఆరాటపడ్డాయే తప్ప , ఏనాడూ సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది , మాట్లాడింది ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు జరగబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బిజెపి అభ్యర్థులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ , ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. కరీంనగర్లోని విద్యానగర్ రోడ్ లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల కార్యాలయాన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రామ చందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు మాట్లాడుతూ గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ , నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పెద్ద తేడా ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు పట్టభద్రుల , టీచర్ల సమస్యలపై పట్టింపు లేదని , వాళ్లను గోస పెట్టిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటే నేడు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు.. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని, పట్టభద్రులు, టీచర్లు జరగబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలో లేకపోయినా పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం, జీవో 317 పై కొట్లాడింది బిజెపి యే ననే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పట్టభద్రులకు, టీచర్లకు బిజెపి ఎప్పుడు అండగా ఉంటుందని , శాసనమండలిలో ప్రభుత్వం మీద పోరాటం చేయాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్యలు మాట్లాడుతూ సమస్యలపై అవగాహన ఉందని, పరిష్కారం కోసం కొట్లాడే ధైర్యం ఉందని , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా తమకు అవకాశం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల పై బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. పార్టీ ముఖ్య నేతలు , ప్రముఖులు , అభ్యర్థులు హాజరై శ్రేణుల కు తగిన దిశా నిర్దేశం చేశారు. ఇట్టి సమావేశం లో మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## సీనియర్ వైద్యుడికి దాతు పరీక్ష చేసిన జూనియర్ వైద్యుడు

### -వైద్యవృత్తిలో గొప్పవాడివి కావాలని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తాడికల్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఉస్తాద్ అహ్మద్ అనే యువకుడు హైదరాబాద్లో హోమియోపతి వైద్యుడిగా కోర్సు పూర్తి చేసుకుని గ్రామాల్లోని ప్రజలకు తక్కువ ఖర్చులో వైద్యం అందించేందుకు హోమియో కేర్ ఆసుత్రిని నెలకొల్పాడు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యుడు ఉస్తాద్ సీనియర్ వైద్యుడైన కవ్వంపల్లికి చిన్నపాటి పరీక్షలు నిర్వహించి పలు రకాల హోమియోపతి మందులు ఇచ్చి వాడమని సూచించారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆసుపత్రిని ఉద్దేశించి మాట్లాడుతూ..... వైద్యుడిగా ఉస్తాద్ ఎంతో చురుకుగా ఉన్నాడని, వైద్యులుగా పట్టణాలకే పరిమితమవుతున్న ఈ రోజుల్లో గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలన్న ఆలోచన ఉస్తాద్ కు రావడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఔషదాల దుష్ప్రభావాల నివారణ కోసం సంప్రదాయ చికిత్సాలలో ఒకటైె హోమియోపతి మందుల ఉపయోగంతో ఉత్తమ ఫలితాలు ఉంటాయని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుండగా ఇటువంటి ప్రైవేట్ క్లీనిక్‌లు కూడా ప్రజలకు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో హోమియోపతి వైద్యంపై విశ్వాసం పెరిగిపోతూ ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కారం లభిస్తోందని,. తక్కువ ఖర్చులో, దుష్ప్రభావాలు లేకుండా చికిత్స పొందే అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి వైద్యసేవలు తీసుకవచ్చిన ఉస్తాద్ ను అభినందించి ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కలిగినందుకు భవిష్యత్తులో వైద్యవృత్తిలో ఉన్నతంగా ఎదగి గొప్పవాడివి కావాలని ఉస్తాద్ ను ఎమ్మెల్యే కవ్వంపల్లి మనసారా ఆశీర్వదించారు. ఆసుపత్రి వైద్యులు ఉస్తాద్



అహ్మద్ మాట్లాడుతూ....మార్కెట్లో అనేక ,రకాల కల్తీ మందులు ఎక్కువై అధిక ధరలో ప్రజలకు అమ్ముతున్న కారణంగా హోమియోపతి ద్వారా తక్కువ ఖర్చులో వ్యాధిని బట్టి నెలకు 500 నుండి 1500 మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంతానలేమి, స్త్రీలకు ప్రత్యేకంగా థైరాయిడ్, పి సి ఓ డి, ఒబేసిటీ,షుగర్ వంటి లక్షణాలు గల వారికి ప్రకృతిలో లభించే విత్తనాలు, మూలికలు హార్లిక్స్ కంటే 20 రెట్లు ఉపయోగకరమైన ఔషధాలను ఎన్ని రోజులు వాడాలో వ్యాధి గ్రస్తులను బట్టి 15 నుండి 45 రోజులకు మాత్రమే తయారుచేసి ఇవ్వబడునని, మండలంలోని గ్రామాల్లో అనారోగ్య సమస్యలు గలవారు హోమియోపతి మందులు వాడి సమస్యలు తగ్గించుకోవాలని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్లు గాజుల వెంకటేశ్వర్లు, తణుకు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారు తిరుపతి, దుర్గం తిరుపతి, మొలంగూర్ సదానందం గౌడ్, ఊకంటి మధుకర్, జనగామ శ్రీనివాస్ గౌడ్, షారుఖ్, ఇషాముద్దీన్, అయన్, హోమియోపతి వైద్యుడు ఉస్తాద్ కుటుంబ సభ్యులు మహమ్మద్ జమాలుద్దిన్, మహమ్మద్ అజీరా, మహమ్మద్ అప్సానా, మహమ్మద్ అలీముద్దీన్ పాల్గొన్నారు.

## ప్రజలకు సేవకుడిలాగా ఉండడమే నా లక్ష్యం

**పెద్దపల్లి, ఫిబ్రవరి 02 ( ది క్రైమ్ న్యూస్ )** పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయరమణ రావు ఓదెల మండలంలోని గుండ్లపల్లి, కనగర్తి, మడక, రూపునారాయణపేట, జీలకుంట, కోమిర గ్రామాలల్లో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు అనంతరం ఆయా గ్రామాల్లో ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని పెద్దపల్లి నియోజకవర్గాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు ముందుగా పెద్ద ఎత్తున ఎమ్మెల్యే విజయరమణ రావుకి పూలమాలలతో ఘనస్వాగతం పలికిన పలు గ్రామాల ప్రజలు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, ఓదెల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,చింతిరెడ్డి విజేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిరిశెట్టి రాహుల్ గౌడ్, మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గోపతి సదానందం, ప్రభాకర్, కొమురయ్య,సింగిల్ విండో డైరెక్టర్ లు, బొంగోని శ్రీనివాస్,దేవేందర్,మాజీ సర్పంచ్ లు ఉప్పాల శంకర్, అంకం రమేష్, దొండపాటి శ్రీనివాస్ రెడ్డి, దండ రవి,వెంకట స్వామి,ఆకుల మహేందర్,గుండెటి మధు,పిట్టల రవి, పడాల రాజు, మాజీ ఎంపీటీసీ లు ఈర్ల శ్రీనివాస్,అంబాల కొమురయ్య,హనుమంత రావు, ఆవుల ముత్తయ్య, మల్లేశం, బొడగుంట శంకర్, చిన్న స్వామి మరియు రెడ్డి రజినీకాంత్,



శ్రీనివాస్, కుమార్, రాజు, రాగోతం రెడ్డి,చొప్పరి రాజయ్య, మహేందర్ రెడ్డి, రామకృష్ణ, ఒడిగే సదయ్య, నర్సింగ రావు, నిరంజన్ రెడ్డి, మ్యాదగోని మల్లేశం, రాజేశం, జలపతి రెడ్డి, రాగిడి రవీందర్ రెడ్డి, కట్కూరి సమ్మి రెడ్డి, గుడి కోమల్ రెడ్డి, రంగు మల్లేశం, నర్సయ్య గోలి లింగ రెడ్డి,వంగ రాజమల్లు, తీర్థల వీరన్న మరియు గ్రామ శాఖ అధ్యక్షులు ముంజల శ్రీధర్, పేరావేనా రవి,ఎండీ రఫీ, రఘుపతి రెడ్డి మరియు అరుణ్ గౌడ్, వేణు, మనోజ్ కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లో కరీంనగర్ పట్టణ కార్ మెకానిక్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బహుమతులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ.....క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు యువతలో సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం, టీమ్ స్పిరిట్ పెంపొంది యువత ఆధ్యాత్మికంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ఎంతో ఉపయోగపడుతాయని,క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుండగా యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఇలాంటి టోర్నమెంట్లు మంచి వేదికలుగా ఉపయోగపడతాయన్నారు. క్రీడాకారులు మరింత ప్రోత్సాహంగా



ప్రభుత్వ సహాయ సహకారాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్ మెకానిక్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మనవేని రమేష్, కాలువ మల్లేశం, ప్రజాప్రతినిధులు, స్పోర్ట్స్ అభిమానులు, యువకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 2 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ పట్టణ కార్ మెకానిక్ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అల్గునూర్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మానకొండూరు శాసనసభ్యుడు డా. కవ్వంపల్లి సత్యనారాయణ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు యువతలో సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించేం దుకు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా స్నేహభావం, టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని, యువత ఆధ్యాత్మికంగా, సామాజికం గా అభివృద్ధి చెందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. అలాగే, క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, యువత తమ ప్రతిభను




చాటుకోవడానికి ఇలాంటి టోర్నమెంట్లు మంచి వేదికలుగా ఉపయోగపడతా యని అన్నారు. క్రీడాకారులు మరింత ప్రోత్సాహం పొందేందుకు ప్రభుత్వ సహాయ సహకారాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా కాంగ్రెస్ యువనాయకుడు హిసాముద్దీన్ జన్మదిన వేడుకలు




**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు హిసాముద్దీన్ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి హిసాముద్దిన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్లు గాజుల వెంకటేశ్వర్లు, తణుకు ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు తిరుపతి, బండారు తిరుపతి, దుర్గం తిరుపతి, మొలంగూర్ సదానందం గౌడ్, ఊకంటి మధుకర్, జనగామ శ్రీనివాస్ గౌడ్, షారుఖ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి2(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా సిరిసిల్ల జిల్లా గాంభీరావుపేటలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టబద్రులని ఉద్దేశించి మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు అనేది వజ్రాయుధం కంటే పదునైనదని ఆగం కాకండి ఆలోచించి ఓటు వేయండి అని పిలుపునిచ్చారు మనం చదువుకున్న విజ్ఞులమని పట్టభద్రుల శ్రేయస్సు కోరుకునేవాడినని ముఖ్యంగా ప్రజలలో ఉండేవాడిని ఎన్నుకోవాలని అన్నారు 22 సంవత్సరాలుగా ప్రజాసేవకే అంకితమైన వాడినని తెలంగాణలోని ప్రతి మండలంలో తిరిగనాని పట్టభద్రులు సమస్యను తెలిసినా వాడిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఇటు ప్రజలను పట్టబద్రులను మోసం చేశాయని అన్నారు. పట్టభద్రులకు అందుబాటులో ఉండేవాడినని ప్రతి సమస్యకు తనదైన శైలిలో పరిష్కారానికి కృషి చేస్తానని వేల కోట్లు సంపాదించడానికి సంపాదించిన దాచిపెట్టుకోవడానికి రావడం లేదని, పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనని గెలిపిస్తే తన జీతం తీసుకోబోనని తనకు వచ్చే జీతం మొత్తాన్ని పట్టభద్రులకే ఖర్చు చేస్తానని, మార్పు చేసి చూపెడతానని ప్రణాళిక బద్ధంగా ఒక లక్ష్యంతోనే ముందుకు వస్తున్నానని యువత ఒక్కసారి ఆలోచన చేసి పట్టభద్రుల ఎలక్షన్లలో అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈనెల 7న హైదరాబాదులో నిర్వహించే లక్ష డబ్బులు వేయి గొంతులు కార్యక్రమానికి సంబంధించి పోస్టర్ను ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. అనంతరం ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ..... గత 30 ఏళ్ల నుండి ఎస్సీ రిజర్వేషన్లలో మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి మాదిగ, మాదిగ ఉపకులాలతో ఈనెల 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హైదరాబాదులో లక్ష డబ్బులు వేయి గొంతులు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రానున్న రోజుల్లో మాదిగ బిడ్డల ఉన్నతమైన భవిష్యత్తుకై మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు గ్రామాల్లోని ప్రతి ఇంటి నుండి మహిళలు కానీ పురుషులు కానీ సంకన డబ్బుతో బయలుదేరి హైదరాబాద్ చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ వంగల శ్రీదేవి - పవన్ కుమార్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ఆయన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, కొత్త ఇంట్లో సుఖసంతోషాలతో, శుభం కలుగజేసే జీవనం సాగించాలని ఆకాంక్షించారు. ఒక కొత్త గృహం కట్టుకోవడం ప్రతి కుటుంబానికి ఆనందకరమైన విషయమని, ఈ ఆనంద సందర్భంలో కుటుంబానికి తమ అభినందనలు తెలియజేశారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### -ఎంఆర్పీఎస్ కరీంనగర్ శాఖ పిలుపు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి2(ది క్రైమ్ న్యూస్):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నిర్వహిస్తున్న చలో హైదరాబాద్, లక్ష డప్పులు - వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ నగర శాఖ పిలుపునిచ్చింది. కరీంనగర్ కారా?నా గడ్డ చౌరస్తాలో 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నక్క పద్మ కృష్ణ వారి తల్లి దండ్రులు కీర్తి శేషులు నక్క లక్ష్మి-హనుమంతు జ్ఞాపకార్థం తమ వంతుగా 25 డప్పులను ఎమ్మార్పీఎస్ కరీంనగర్ కి అందించే కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఈనెల హైదరాబాదులో జరగబోయే భారీ ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ కి పద్మశ్రీ రావడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నో సుదీర్ఘ పోరాటాల ఫలితం, దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా ఏబిసిడి వర్గీకరణ జరగాలని తీర్పునిచ్చిందని , ఆ తీర్పు కు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి రాష్ట్రంలో వర్గీకరణ అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్, ఎంఆర్పీఎస్, ఎంఎస్ఎఫ్ మరియు దళిత నాయకులు బెజ్జంకి అనిల్, దండు అంజయ్య,గోషికి శంకర్, సముద్రాల అజయ్, కమరపు శ్యామ్, దండు వరలక్ష్మి, నక్క లక్ష్మణ్,కొమ్ముల రాజమల్లు, జింక మల్లేశం, దండు మధు, సంపత్తి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాక్స్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి సతీమణి భారతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రవీందర్ రెడ్డిని పరామర్శించి గుజ్జుల భారతి చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్రనాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వీరారెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, మీసాల అంజయ్య,వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, దేవేందర్ రెడ్డి, రమేష్, రాజిరెడ్డి,శ్రీనివాస్,గట్టయ్య, అంజయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రజకులు ఆర్థిక, విద్యా రాజకీయంగా అభివృద్ధికి కృషి చేయాలి

### -రజక సంఘం నేతలు పిలుపు



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి2(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ మడేల్ సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ భవన్లో మడేల్ వికాస ప్రస్థాన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినరజక సంఘాలకు కోఆర్డినేటర్ కొల్లూరి మలేష్ కుమారు మాట్లాడుతూ రజకులు ఆర్థిక సామాజిక విద్యా రాజకీయపరమైన అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టాలి డ్రైక్లీనింగ్ మరియు లాండ్రి దుకాణాల పెండింగ్ విద్యుత్ బిల్లు తక్షణమే ప్రభుత్వమే చెల్లించాలి అని మడేల్ వృత్తి కార్మికునికి పించిని, ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలి అన్నారు. ఇతర కులాలు భహుళ జాతి కంపెనీలు దుకాణాలు పెట్టకుండా ప్రభుత్వం చట్టం చేయాలి అని అన్నారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా రజకుల సమస్యల పైన నూతన కమిటీని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పూసల శ్రీకాంత్, డ్రై క్లీనింగ్ అసోసియేషన్ అద్యక్షులు భూత్కురి శివ కృష్ణ,రజక సంఘం నేతలు కొత్తకొండ శ్రీనివాస్, పంతగి రవి, మునిగంటి అశ్విన్, జంగాలపల్లి శ్రీనివాస్,గంగిపెల్లి శ్రీనివాస్, నడిగొట్టు రమేష్ కోయిడ్ బాలయ్య , అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## మహిళ జట్టు కోచ్‌కు ఘన సన్మానం



**ధర్మారం, ఫిబ్రవరి 2 (ది క్రైమ్ న్యూస్ ):** ప్రపంచ కప్ గెలిచిన జాతీయ మహిళ ఖో ఖో జట్టు కోచ్ ఇస్లావత్ నరేష్ నాయక్ ను బంజారా ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ధర్మారం మండలం బంజేరుపల్లి తండా(బి) లో బంజార ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి స్వాగతం పలికి తండా లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం బంజార ఎంప్లాయిస్ అధ్యక్షులు నున్నా వత్ మోతిలాల్ నాయక్ ప్రధాన కార్యదర్శి బాధ వత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఇస్లావత్ నరేష్ నాయక్ ను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, బానోత్ రాము నాయక్ కోశాధికారి ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ , ప్రకాష్ నాయక్, ప్రవీణ్, రవి నాయక్ ఏఎంసి చైర్మన్ లావుడియ రూప్లా నాయక్ గ్రామ పెద్దలు శంకర్ నాయక్, రాజు నాయక్, ఇస్లావత్ రాజునాయక్, నరహరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ కళాశాలలోకి కొప్పుల ఈశ్వర్ ని అనుమతించని ప్రిన్సిపాల్

### -జిల్లా కలెక్టర్ ఆదేశం ఇస్తేనే అనుమతి ఇస్తామన్న కళాశాల ప్రిన్సిపాల్



**ధర్మపురి, జనవరి 2, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురి పట్టణం కేంద్రంలో మైనార్టీ గురుకుల కళాశాలలో శుక్రవారం జరిగిన ఫుడ్ పాయిజన్ ఐదుగురు ఇంటర్ విద్యార్థినులకు అస్వస్థత గురైన విద్యార్థినిలను కలిపి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కళాశాలకు వెల్లడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలకు ఉచితంగా నాణ్యమైన విద్య ను అందించాలని ఉద్దేశ్యం తో ఆనాడు ఈ రెసిడెన్షియల్ వ్యవస్థ ను బలోపేతం చేయడం తో పాటు దాదాపు ఒక వెయ్యి పైచిలుకు గురుకుల పాఠశాలను స్థాపించిన సంగతి అందిరికీ తెలుసన్నారు. కానీ ఈ రోజు దురదృష్టకరం ఏమిటంటే రాష్ట్రంలో అన్ని గురుకుల పాఠశాలు, కళాశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వెల్ఫేర్ కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అస్తవ్యస్తమైన పరిస్థితి, నిర్వాహణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని మాజీ మంత్రి కొప్పుల పేర్కొన్నారు. గురుకుల పాఠశాలల్లో భోజనం బాగా లేదని, పాములు వస్తున్నాయి, ఎలుకలు కురుస్తున్నాయి, తినే ఆహారంలో బల్లులు పడి విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని గురుకుల కళాశాలలో ఇలాంటి అనేక సంఘటనలు జరిగాయని, జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం గురుకుల పాఠశాలలో పాము కాటు వేసి ఓ విద్యార్థి మరణించడం జరిగిందని, మళ్ళీ అదే గురుకుల ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 57 మంది గురుకుల పాఠశాలలో విద్యార్థులు చనిపోవడం దురదృష్టకరమని అన్నారు. గతంలో చదువుకు దూరమైన వర్గాలు చదువుకు దూరంగా ఉండొద్దు అని, అన్ని వర్గాలకు సమానంగా విద్యను అందించాలని, కెసిఆర్ ఈ రెసిడెన్షియల్ స్కూల్ లను తీర్చిదిద్దడం జరిగిందని, కాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల పాఠశాల వ్యవస్థను కనుమరుగు చేసే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. ఎందుకు అంటే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తాం అని ఒక స్టేట్మెంట్ ఇచ్చాడని గుర్తు చేశారు. కెసిఆర్ ఆనవాళ్లు అంటే గురుకుల పాఠశాలలు కాళేశ్వరం ప్రాజెక్టు, కెసిఆర్ కిట్టు, కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్, గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ, పండుగల సందర్భంగా పేద ప్రజలకు దుస్తుల పంపిణీ ఇవన్నీ కెసిఆర్ ఆనవాళ్లే ఇవన్నీ కనుమరుగు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే ఉద్దేశ్యం పూర్వకంగానే గురుకుల పాఠశాలలో సౌకర్యాలు బాగాలేవని, పిల్లలు చనిపోతున్నారని, కాబట్టి పిల్లలను గురుకులకు పంపొద్దని ఒక అభిప్రాయాని తల్లిదండ్రులకు వచ్చే పరిస్థితికి కావాలనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని కొప్పుల తెలిపారు. గత సంవత్సరం తో పోల్చుకుంటే గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ శాతం తగ్గిందని, కెసిఆర్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ల కోసం పోటీ ఉండేది, రాష్ట్రంలో 40 వేల అడ్మిషన్ లు ఉంటే, 4 లక్షల అప్లికేషన్ లు వచ్చేవని గుర్తు చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో గురుకుల పాఠశాలలో చేరే వారి విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది, దానికి కారణం ఈ ప్రభుత్వం తల్లిదండ్రులు వారి పిల్లలకు భద్రత ఇచ్చే పరిస్థితి లేదని కొప్పుల ఆరోపించారు. ఈ రోజు గురుకుల పాఠశాల వ్యవస్థ ఒక అనాధ వ్యవస్థలా తయారు చేసింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని, ఇవన్నీ చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రుల మనసులు చెదిరిపోయినవని కొప్పుల ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం ధర్మపురి మైనారిటీ గురుకుల కళాశాలలో భోజనం వికటించి ఐదుగురు విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారన్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు వచ్చి ఆందోళన చేస్తే తప్ప చర్యలు తీసుకొని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు తాము కలుషితమైన ఆహారం తిని చికిత్స పొందిన విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోడానికి ధర్మపురి మైనారిటీ గురుకుల కళాశాల వస్తే లోనికి అనుమతించని పరిస్థితి, ఇది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో గురుకుల నిర్వాహణ అని ఎద్దేవా చేశారు. నిరుపేద పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, రానున్న రోజుల్లో గురుకుల కళాశాలల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి మాజీ మంత్రి కొప్పుల విజ్ఞప్తి చేశారు. మేము వచ్చింది ఇక్కడ ఆందోళన చేయడానికి కాదని, ఇక్కడ గురుకుల కళాశాలలో లోపాలను తెలుసుకొని, మళ్లీ మీ దృష్టికి తీసుకు రావడానికేనని కొప్పుల అన్నారు. ఇక్కడ జరుగుతున్న విషయాలను పిల్లలతో మాట్లాడనీయకుండా నిర్బంధించి, కలెక్టర్ అనుమతి లేకుండా ఎవరూ రావద్దని ఒక ఆంక్షలు పెట్టడం సరికాదని హెచ్చరించారు. ఈ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే గురుకులాల్లోకి ఎవరినైనా అనుమతించి, విద్యార్థులతో మాట్లాడే అవకాశం ఇవ్వాలని, విద్యార్థులు ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా వసతులు కల్పిస్తోంది అని చెప్పాలి.

## వైకల్యాన్ని జయించే దివ్య శక్తి దివ్యాంగులకే ఉంటుంది





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి2(ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, దివ్యాంగులకు దైవం తరపున దివ్య శక్తి ఉంటుందని, వైకల్యాన్ని జయించి రెట్టింపైన ఆత్మవిశ్వాసంతో బ్రతకడం కేవలం దివ్యాంగులకే సాధ్యమని సూడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని కళాభారతిలో ఆదివారం జరిగిన దివ్యాంగుల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యతో కలిసి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పరిస్థితుల్లో అంగవైకల్యం కలిగినప్పటికీ దానిని భర్తీ చేసేందుకు ఆత్మవిశ్వాసం తో పాటు ఏదో ఒక రంగంలో ప్రతిభను భగవంతుడు ప్రసాదిస్తాడన్నారు. పాటలైనా ఆటలైన ఎలాంటి నైపుణ్యాలను ప్రదర్శించిన ప్రకృతి ప్రసాదించిన వరం లాగా సకలాంగులను మైమరిపించే విధంగా అబ్బురపరిచే ప్రతిభ ఉంటుందన్నారు. అన్ని ఉండి కూడా ఆత్మవిశ్వాసం లేకుంటే శూన్యమన్నారు. ఆత్మవిశ్వాసంతో బ్రతికే వారిలో దివ్యాంగులు ముందంజలో ఉంటారని వైకల్యాన్ని జయించి సమాజంలో దివ్యాంగుల పాత్ర గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ఇందులో దివ్యాంగులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించడం ప్రభుత్వ పారదర్శకతకు సంకేతమన్నారు. దివ్యాంగులను అన్ని రంగాల్లో ఆదుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యతనిస్తూ, సమాన హక్కులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను కడుపులో పెట్టుకొని తల్లి వలె చూసుకుంటుందన్నారు. వికలాంగులకు రూ.4000పెన్షన్ సౌకర్యంతో పాటు ఉచిత ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మాదిరిగా త్వరలో అమలు చేయబోతుందన్నారు. మీకు ఏఇబ్బంది వచ్చినా ఎలాంటి సమస్యలు ఉన్నానేనున్నానంటూభరోసా కల్పించి, సుడా కార్యాలయానికి వచ్చి తన సేవలను వినియోగించుకోవాలని, చైర్మన్ నరేందర్ రెడ్డి చెప్పగానే దివ్యాంగులు కరతాల ధ్వనులతో ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందించిన పోచయ్యకు సన్మానం



**ధర్మపురి, జనవరి 2, (ది క్రైమ్ న్యూస్):** ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందించిన కాశవేణి పోచయ్య కు ధమ్మన్నపేట్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ధర్మపురి మండలం దమ్మన్నపేట్ గ్రామనికి చెందిన కాశవేణి పోచయ్య గత 37 సంవత్సరలుగా ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులకు విశేష సేవలు అందించి మరెందరో మన్ననలు పొంది, ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రశంసలు అందుకొని 31-01-2025 రోజున పదవి విరమణ చేసిన శుభ సందర్భంగా స్వంత గ్రామం దమ్మన్నపేట్ లో ఆయనకు ఆదివారం గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల ప్రభుత్వ కొలువులు సాదించిన ఐదుగురికి సన్మానం చేయడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువత, వీరిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు పోవాలి గ్రామ పెద్దలు తెలిపారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు, యువత అందరూ కూడా సన్మార్గంలో నడుచుకొని ఒక మంచి క్రమశిక్షణ కలిగివుండి, జీవితంలో మంచి స్థాయికి రావడానికి ఎలా నడుచుకోవాలో వారు వివరించారు. ఈ కార్యక్రమంలో దమ్మన్నపేట్ ప్రభుత్వ ఉపాధ్యాయులు మరియు వివిధ హోదాలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**పెగడపల్లి, ఫిబ్రవరి 2 (ది క్రైమ్ న్యూస్):** పెగడపెల్లి మండల కేంద్రానికి చెందిన కీ.శే అనిరెడ్డి సత్యనారాయణ జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ లో విజయం సాధించిన జట్టుకు బహుమతి అందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోర్నీలో విజయం సాధించిన జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, ఆట అన్నక గెలుపు ఓటములు సహజమని, ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత కష్టపడాలనీ,ఇంత పెద్ద ఎత్తున టోర్నీని నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందిస్తున్నామని, అన్నారు కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఉండే ఆర్గనైజేషన్ ఉంది అంటే అది కేవలం క్రీడలు, క్రీడ మైదానమే అని, క్రీడాకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్యూటీలో ఉన్న సెక్యూరిటీ గార్డుపై హెచ్.డీ కంపెనీ మేనేజర్ వాగ్వాదం


- గెట్ పాస్ లేని బులెరో నీ ఆపినందుకు
- పీఓకీ చెప్పి డ్యూటీ లేకుండా చేస్తానని బెదిరింపు
- సెక్యూరిటీ రూమ్ లోకి వెళ్లి బీభత్సం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 02:-** ఆర్జీ-త్రీ పరిధిలోని ఎన్.బీ.ఎక్స్ పొట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై ఆర్జీ-త్రీ పరిధిలోని ఓసి-వన్ విస్తరణ ప్రాజెక్టు లో ఓబి వెలికీ తీత పనులు నిర్వహిస్తున్న హెచ్డి క్యాంప్ మేనేజర్, నానా హంగామా చేసిన ఘటన ఆదివారం ఉదయం షిఫ్ట్ లో చోటుచేసుకుంది.. ఉదయం షిఫ్ట్ లో ఎన్.బీ.ఎక్స్ పొట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎస్అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్, ఎంహెచ్ 34 బీఆర్ 6870 నంబర్ గల బోలోరో వాహనాన్ని వెహికల్ పాస్ లేని కారణంగా లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదనీ తెలుపగా, మద్యం మత్తులో ఉన్న హెచ్డి క్యాంప్ మేనేజర్, డ్యూటీలో ఉన్న తనను దుర్భాషలాడుతూ, రూమ్ లోని ఇతర ఫైల్స్ కిందపడి వేసి, చైర్ నీ తన్ని విరగొట్టి నానా బీభత్సం సృష్టించాడని, నీవు ఉద్యోగం ఎలా చేస్తావో, పిఓ కి చెప్పి ఉద్యోగం తీపిస్తానని బెదిరింపులకు గురి చేసాడని సదరు సెక్యూరిటీ గార్డ్ ఆందోళన వ్యక్తం చేశాడు. నియమా నిబంధనలు పాటిస్తూ, సింగరేణి సంస్థకు చెందిన ఆస్థులు కాపాడెందుకు విదులు నిర్వహిస్తున్న తనను అకారణంగా, ఒక ప్రైవేటు సంస్థకు చెందిన మేనేజర్ బెదిరింపులు గురి చేసిన విషయాన్ని పీఓ, ఎస్ఎస్ఓ లకు తెలియజేశానని, బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న నాలాంటి సెక్యూరిటీ గార్డు లపై విచక్షణ మరిచి బెదిరింపులకు గురి చేసిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## పేదల వ్యతిరేఖ బడ్జెట్

### తెలంగాణ రాష్ట్రం పై తీవ్ర వివక్ష : మద్దెల దినేష్




**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వం శనివారం రోజున 2025 కేంద్ర బడ్జెట్ పేదల వ్యతిరేఖ, కార్పొరేట్ లకు అనుకూలంగా ఉన్న బడ్జెట్ అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ వ్యాఖ్యానిస్తూ, ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి వినూత్న పరిష్కారాలు లేవని వారు ఆరోపించారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన పెదల వ్యతిరేఖ బడ్జెట్ అని ప్రజల అగ్రహం వ్యక్తం చేసారన్నారు. బడ్జెట్ కీలక ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో విఫలమై, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మోదీ ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమని వారు ఆరోపించారు. గత దశాబ్దంలో 54.18 లక్షల కోట్ల ఆదాయపు పన్ను వసూలు చేసిన ప్రభుత్వం, మధ్యతరగతి వర్గాలకు కేవలం తక్కువ స్థాయి పన్ను మినహాయింపును మాత్రమే అందించిందని పేర్కొన్నారు. 12 లక్షల వరకు మినహాయింపు ఇవ్వడం వల్ల సంవత్సరానికి 80 వేల ఆదా అవుతుందని ఆర్థిక మంత్రి స్వయంగా ప్రకటించారు. ఇది నెలకు కేవలం 6,666 మాత్రమే, దేశం మొత్తం ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలతో పోరాడుతున్న వేళ, మోదీ ప్రభుత్వం తప్పుడు ప్రశంసలు పొందడంలో బిజీగా ఉందని వారు విమర్శించారు. యువత, మహిళలు, రైతులు, బడుగు, బలహీన వర్గాల కోసం ఈ బడ్జెట్‌లో సరైన చర్యలు లేవని వారన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని మోదీ హామీ ఇచ్చారు, కానీ అనుకున్న మార్గంలో ముందుకు సాగలేదని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి సరైన రోడ్‌మ్యాప్ లేదు, వ్యవసాయ ఇన్‌పుట్‌లపై జి ఎస్ టి లో రాయితీలు లేవు. అలాగే, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ఆరోగ్యం, విద్య, స్కాలర్‌షిప్‌ల కోసం ఏ ప్రణాళికలు లేవు' అని ఆయన విమర్శించారు. ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు, ఉద్యోగాల సృష్టికి లేదా తగ్గుతున్న వినియోగాన్ని అధిగమించడానికి ఎలాంటి సంస్కరణలు లేవని అగ్రహం వ్యక్తం చేసారు. విద్య,వైద్యం ఉపాధి లో సంబంధించి పూర్తిగా విస్మరించారన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కువగా ప్రచారానికి మాత్రమే పరిమితమై, సమర్ధవంతంగా అమలవడం లేదని విమర్శించారు. ఓవరాల్‌గా, ఈ బడ్జెట్ ప్రజలను మోసం చేసేందుకు మోదీ ప్రభుత్వం చేస్తున్న మరో ప్రయత్నమని దినేష్ పేర్కొన్నారు. వ్యవసాయం, మధ్యతరగతి వర్గాలతో పాటు వివిధ రంగాలకు ప్రయోజనం చేకూర్చేలా అనేక చర్యలను ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆమె పేర్కొన్నారు.

**బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం....**

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు మరోసారి ద్రోహం చేసిందని, తీవ్ర వివక్ష చూపరని, ఇది రైతులు, పేదల వ్యతిరేక బడ్జెట్. దిల్లీ, బిహార్ లాంటి ఎన్నికలున్న రాష్ట్రాలపైనే దృష్టి పెట్టి బడ్జెట్ను కేంద్రం వాడుకుంటోందన్నారు. తెలుగు కవి గురజాడ అప్పారావు వ్యాఖ్యలతో బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలుగు రాష్ట్రమైన తెలంగాణను మాత్రం పట్టించుకోలేదన్నారు. దేశ జీడీపీలో 4.5 శాతం వాటా ఉన్న రాష్ట్రానికి మొండిచేయి చూపారు. ఏపీ విభజన చట్టంలో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన వర్సిటీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఐటీఐఆర్ తదితర వాటి కోసం తెలంగాణ ప్రజలు దశాబ్దకాలంగా ఎదురు చూస్తున్నారు. అయినా భాజపా ప్రభుత్వం శీతకన్ను వేసిందని వారు విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం నుండి 26 వేల కోట్ల రూపాయలు కేంద్రానికి పన్నుల రూపకంగా వెళ్తున్నాయని, తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి కి 8 ఎంపి సీట్లు ఇచ్చిన ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని దినేష్ అన్నారు.

## ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

**తొర్రూరు, ది క్రైమ్ న్యూస్:** ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ల జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝూన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే వస్తుందని, ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులకు పార్టీ ఉత్తమ నాయకత్వాన్ని అందిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కష్టపడ్డ నాయకులకు మంచి స్థానం లభిస్తుందన్నారు.

# హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్ట్‌కు బిగ్ షాకిచ్చిన బడ్జెట్!

హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ పైన తెలంగాణ ప్రభుత్వం బోలెడు ఆశలు పెట్టుకుంది. హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేస్ ప్రాజెక్టును కేంద్ర అనుమతితో త్వరితగతిన ప్రారంభించాలని భావించింది. అయితే హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ పైన నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడంతో హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ ఇప్పట్లో లేనట్టేనా అన్న నిరాశ కనిపిస్తుంది. హైదరాబాద్ మెట్రో కీలక రవాణా వ్యవస్థ హైదరాబాద్లో మెట్రో ప్రజా రవాణాలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. దాదాపు హైదరాబాద్ నగరంలో ఐదు లక్షల మందికి పైగా ప్రజలు ప్రతిరోజు ఉద్యోగాలు, వ్యాపారాలు, వివిధ పనుల నిమిత్తం మెట్రోలో ప్రయాణాలు సాగిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్లో ఎల్బీనగర్ - మియాపూర్, జేబీఎస్ - ఎంజీబీఎస్, నాగోల్ - రాయదుర్గం మూడు కారిడార్లలో మెట్రో రైలు పరుగులు పెడుతుంది. ఇక 30కి పైగా మెట్రో రైళ్లు



ప్రయాణికులకు అందుబాటులో ఉన్నాయి. కేంద్రానికి మెట్రో విస్తరణకు తెలంగాణా డీపీఆర్ హైదరాబాద్ నగరం విస్తరణ దృష్ట్యా మరిన్ని ప్రాంతాలకు మెట్రోను విస్తరించాలని నిర్ణయించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెట్రో సెకండ్ ఫేజ్ లో భాగంగా కొత్తగా ఐదు కారిడార్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని కోసం డీపీఆర్ కూడా సిద్ధం చేసి కేంద్రానికి ఆమోదం కోసం పంపించారు. అయితే తాజాగా కేంద్ర బడ్జెట్లో మెట్రో కేటాయింపులు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో హైదరాబాద్ మెట్రో విస్తరణ పైన నీలి నీడలు కమ్ముకున్నాయి. హైదరాబాద్ మెట్రో విస్తరణకు ప్రత్యేక కేటాయింపులు నిల్ దేశవ్యాప్తంగా మెట్రో రైలు ప్రాజెక్టులకు కేవలం 31 వేల కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించారు. హైదరాబాద్ మెట్రో కోసం ప్రత్యేకంగా నిధులు అడిగినప్పటికీ బడ్జెట్లో ఎక్కడ ప్రత్యేకంగా ప్రస్తావన జరగలేదు. కేవలం హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ కు 24 వేల కోట్ల రూపాయల నిధులు అవసరమని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లినా, కేంద్రం దేశవ్యాప్తంగా మెట్రోకు 31 వేల కోట్లు కేటాయించడం గమనార్హం.

**మెట్రో సెకండ్ ఫేజ్ ఇప్పట్లో లేనట్టేనా?**

అయితే దేశం మొత్తానికి కేటాయించిన 31 వేల కోట్ల రూపాయల నిధులలో హైదరాబాద్ మెట్రో కు ఎంత మేరకు నిధులు దక్కుతాయి అన్న ప్రశ్న ప్రధానంగా ఉత్పన్నమవుతుంది. బడ్జెట్లో కేటాయింపులు లేకపోవడంతో హైదరాబాద్ మెట్రో సెకండ్ ఫేజ్ ఇప్పట్లో పట్టాలెక్కే పరిస్థితి లేదని అధికారులు భావిస్తున్నారు. మొత్తంగా కేంద్ర బడ్జెట్ లో హైదరాబాద్ మెట్రో కు నిరాశ మిగిలింది.


### అడిగిందేంటి? ఇచ్చిందేంటి?..

# కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్, శ్రీధర్ బాబు



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చిన కేటాయింపులపై మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. శనివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వారితో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రం పంపిన విజ్ఞప్తులు, కేంద్రం ఇచ్చిన నిధుల వ్యత్యాసంపై చర్చించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్నారు సీఎం రేవంత్. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే పెద్ద పీట వేశారన్నారు. మిగిలిన రాష్ట్రాలను పూర్తిగా విస్మరించారన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర బడ్జెట్?లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు మంత్రి శ్రీధర్ బాబు. బడ్జెట్ కేటాయింపులన్నీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలకు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకే దక్కాయన్నారు. కేంద్ర జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతం ఉన్నప్పటికీ ఆ మేరకు కూడా నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో రూ. 26 వేల కోట్లు కేంద్రానికి వెళ్లాయని తెలిపారు. గతంలో కంటే ఇది 12 శాతం మేర పెరిగినా.. రాజకీయ కారణాలతో తెలంగాణపై చిన్నచూపు చూశారన్నారు మంత్రి శ్రీధర్ బాబు. బీజేపీకి 8 ఎంపీలను ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ప్రధాని మోడీ సహా కేంద్రమంత్రులను కలిసి సహాయం కోసం అభ్యర్థించారని చెప్పారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రాజెక్టు విస్తరణకు కేంద్రం వాటాగా రూ. 17,212 కోట్లు కేటాయించాలని కోరినా.. రూపాయి కూడా ఇవ్వలేదని శ్రీధర్ బాబు కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ శివారు మున్సిపాలిటీలకు సీఎస్ఎంపీ కింద భూగర్భ డ్రైనేజీకి నిధులు కేటాయించాలని విన్నవించుకున్నా.. బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

## హుటాహుటిన ఢిల్లీకి చంద్రబాబు



పోలింగ్ గడువు సమీపిస్తోన్న కొద్దీ దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి ప్రతాక స్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల సమరంలో దిగాయి. హోరాహోరీగా ప్రచారాన్ని సాగిస్తోన్నాయి. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. అదే నెల 8వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. కిందటి నెల 10వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ వెలువడింది. నామినేషన్ల పర్వం సైతం ముగిసింది. మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో ముఖ్యమంత్రి ఆతిషి సహా 96 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఈ ఎన్నికల బరిలో దిగారు. కల్కాజీ నుంచి ఆతిషి పోటీలో ఉన్నారు. అల్కా లంబా, పూజా బల్యాన్, రేఖా గుప్తా, పూనం శర్మ.. వంటి వివిధ పార్టీల మహిళ అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. రేపటితో ఎన్నికల ప్రచారానికి తెర పడబోతోంది. ఈ పరిస్థితుల మధ్య తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారబరిలో దిగబోతోన్నారు. బీజేపీ అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం సాగించనున్నారు. తెలుగు ప్రజలు ఎక్కువగా నివసించే నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. నేడు, రేపు ఆయన ఢిల్లీ ప్రచార పర్వంలో పాల్గొంటారు. ఎన్డీఏలో కీలక భాగస్వామి అయినందున ఆయన సేవలను ఎన్నికల ప్రచారంలో వినియోగించుకుంటోంది బీజేపీ. దీనికోసం చంద్రబాబు ఈ మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. హైదరాబాద్ బేగంపేట్ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. సాయంత్రం 5 గంటలకు అక్కడికి చేరుకుంటారు. ప్రచార కార్యక్రమాలు ముగిసిన అనంతరం చంద్రబాబు.. పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్.. సహా పలువురిని కలుస్తారని తెలుస్తోంది.

### అల్లు అర్జున్‌కు

# రేవంత్ రెడ్డి సర్కార్ మరో షాక్

చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణ పోలీసులు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు మరో షాకిచ్చారు. ఆ మధ్య రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆయన నటించిన 'పుష్ప–2' సినిమా ప్రీమియర్ షోస్ రోజున ఎటువంటి సమాచారం లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లడంతో అక్కడ భారీ తొక్కిసలాట ఏర్పడింది. ఈ క్రమంలో రేవతి అనే ఓ మహిళ మరణించారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రి పాలయ్యాడు. ఈ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కూడా కేసులు నమోదయ్యాయి. ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఒక రాత్రి ఆయన చర్లపల్లి జైలులోనే గడపాల్సి వచ్చింది. భారీ ట్విస్ట్‌ల మధ్య అల్లు అర్జున్ బెయిల్‌పై బయటకు వచ్చారు. తాజాగా మరోసారి అల్లు అర్జున్ అతిథిగా వస్తోన్న ఈవెంట్‌కు హైదరాబాద్ పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. దీనికి గల కారణాలను కూడా పోలీసులు వివరించారు. అక్కినేని నాగ చైతన్య



హీరోగా నటిస్తోన్న తండేల్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారం నిర్వహించడానికి చిత్ర యూనిట్ ప్లాన్ చేశారు. ఈ ఈవెంట్‌కు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రాబోతున్నారని చిత్ర యూనిట్ ప్రకటించింది. అయితే తండేల్ ఈవెంట్‌కు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు రావడంతో సీఎం చంద్రబాబు భార్య నారా భువనేశ్వరి గ్రాండ్‌గా పార్టీని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని చంద్రబాబుకు చెందిన ఫాంహౌస్‌లో ఈ పార్టీ జరగనుంది. ఈ పార్టీకి ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు నందమూరి, నారా కుటుంబ సన్నిహితులు, బంధువులందరూ హాజరు కానున్నారు. అలాగే ఇండస్ట్రీకి చెందిన కొందరు దర్శక, నిర్మాతలకు కూడా ఈ పార్టీకి రానున్నారు. ఈ పార్టీ సినిమా ఈవెంట్ కాకపోయినా, అభిమానులు రాకపోయినా, ఒకే రోజు రెండు సినీ ఈవెంట్లకు అనుమతి ఇవ్వడం కుదరదని చెప్పడంతో తండేల్ ఈవెంట్ వాయిదా వేశారని సమాచారం. పోలీసులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆదివారం సాయంత్రానికి వాయిదా వేస్తున్నట్టు చిత్ర బృందం ప్రకటించింది.

# వైసీపీ ఫీజు పోరుకు ఈసీ బ్రేక్?



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం–జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధపడుతోంది వైఎస్ఆర్ కాంగ్రెస్. ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ మరో ఉద్యమానికి సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఫీజు పోరుకు తలపెట్టింది. దీని కోసం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, పార్టీ శ్రేణులు సిద్ధపడుతున్నారు. దీనికి సంబంధించి వైఎస్ఆర్సీపీ నేతలు పోస్టర్లను సైతం విడుదల చేశారు. అన్ని జిల్లాల్లోనూ పోస్టర్ల కార్యక్రమాన్ని ఇదివరకే చేపట్టారు. తెలుగు స్టార్ హీరోయిన్ సంచలనం తల్లికి వందనం కింద 3,900 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించకుండా చంద్రబాబు వేధిస్తోన్నారంటూ వైసీపీ నాయకులు మండిపడుతున్నారు. బకాయిలు ఉన్నందున విద్యార్థులకు కళాశాలలు, విద్యాసంస్థల యాజమాన్యాలు సర్టిఫికేట్లు కూడా ఇవ్వట్లేదంటూ ఆరోపిస్తోన్నారు. ఫలితంగా– ఉన్నత విద్యను అభ్యసించాల్సిన విద్యార్థులు కూలీగా మారిపోతున్నారంటూ వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. 2014–19లో కూడా చంద్రబాబు ఇలాగే బకాయిలు పెడితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. ఈ పరిణామాల మధ్య ఫీజు పోరు ఉద్యమానికి ఎన్నికల కోడ్ అడ్డుపడటం ఖాయంగా కనిపిస్తోంది. గుంటూరు–కృష్ణా, ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాలు, శ్రీకాకుళం–విజయనగరం–విశాఖపట్నం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేయడమే దీనికి కారణం. %=వఞశీఎవవఅఏవవ ఖీశీతీ ˆశీబ% "రఘురామ కేసులో మరో కీలక పరిణామం–హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే..!" %ఛశీఞవతీవఏ దీఎ% ఈ నేపథ్యంలో వైఎస్ఆర్సీపీ అప్రమత్తమైంది. ఎన్నికల ప్రవర్తన నియమావళి అడ్డు లేకుండా ఉండటానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ క్రమంలో– కేంద్ర ఎన్నికల కమిషన్‌కు వైఎస్ఆర్సీపీ లేఖ రాసింది. ఫీజు పోరును నిర్వహించడానికి అనుమతి ఇవ్వాలంటూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి లేఖ రాశారు.

# కాపు నేత ముద్రగడ ఇంటిపై దాడి

కాపు రిజర్వేషన్ల ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభం మరోసారి టార్గెట్ అయ్యారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటి తరహాలోనే ఇప్పుడు కూడా ఆయన ఇంటిపై దాడి ఘటన చోటు చేసుకుంది. కాకినాడ జిల్లాలోని కిర్లంపూడిలో గల ముద్రగడ పద్మనాభం ఇంటిపై ఈ తెల్లవారు జామున ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. ట్రాక్టర్‌తో దాడికి దిగాడు. కిర్లంపూడి ఇంటి గేటు విరగ్గొట్టుకుని మరీ లోపలికి ప్రవేశించాడు. జై జనసేన అంటూ నినాదాలు చేస్తూ ప్రహరీగోడను దాటుకుని ఇంట్లోకి వచ్చినట్లు చెబుతున్నారు. ఇంటి ఆవరణలో పార్క్ చేసి ఉంచిన కారును ట్రాక్టర్‌తో ఢీ కొట్టాడు. దీనితో కారు వెనుక భాగం దెబ్బతిన్నది. ఆ సమయంలో పెద్ద శబ్దం రావడంతో ముద్రగడ పద్మనాభం ఇంట్లో నుంచి బయటకొచ్చారు. ఇంట్లో ఉన్న అనుచరులు ఆ వ్యక్తిని పట్టుకుని, పోలీసులకు అప్పగించారు. ఈ సమాచారం తెలియడంతో ముద్రగడ అభిమానులు పెద్దసంఖ్యలో ఆయన నివాసానికి చేరుకుంటోన్నారు. ఫలితంగా కిర్లంపూడిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముద్రగడ ఇంటివద్ద బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ ఘటన పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఘాటుగా స్పందిస్తోన్నారు. ఈ దాడి ఘటన ఉద్దేశపూరకంగా చోటు చేసుకుందంటూ చెబుతున్నారు. దీని వెనుక ఎవరు ఉన్నారో దర్యాప్తు జరపాలంటూ పట్టుబట్టుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతీసారీ ముద్రగడ పద్మనాభం, ఆయన ఇంటిపై దాడి జరగడం సర్వసాధారణమైపోయిందంటూ మండిపడుతున్నారు. ముద్రగడ ఇంటిపై దాడి జరగడం పట్ల వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ దాడిని తప్పు పట్టారు. కిర్లంపూడిలో ముద్రగడ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానంటూ ట్వీట్‌ను పోస్ట్ చేశారాయన.

# బహిరంగంగా చంద్రబాబు నిలదీత

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం– జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తోంది. సామాజిక భద్రత కింద పింఛన్లు మినహా మరే పథకం కూడా పెద్దగా అమలు కావట్లేదనేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆరోపణ. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం.. మొదలుకుని– అధికారంలోకి వచ్చిన వెంటనే దీన్ని అమలు చేస్తామంటూ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలేవీ కార్యాచరణలోకి రావట్లేదు. మహిళలకు ఉచిత బస్సు హామీ– ఎప్పటికప్పుడు తేదీలు మారుతూ వస్తోందే తప్ప అమలు కావట్లేదు. గత ఏడాది ఆగస్టు 15, ఆ తరువాత సంక్రాంతి పండగ, ఇప్పుడు ఉగాది.. ఇలా ఆర్టీసీ బస్సు స్టాపుల్లాగే ఎక్కడికక్కడ ఆగుతూ వస్తోంది. దీనిపై ప్రభుత్వం ఓ కమిటీ వేయడంతో అక్కడ ఆగింది. రవాణా శాఖ, మహిళా– శిశు, గిరిజన సంక్షేమం, హోమ్ మంత్రులతో ఈ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి సమన్వయకుడిగా వ్యవహరిస్తారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. మెగా డీఎస్సీ, తల్లికి



వందనం.. వంటి పథకాల ఊసే ఎత్తట్లేదు చంద్రబాబు సర్కార్. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత నోటిఫికేషన్ ఇస్తామంటూ మరోసార వాయిదా పద్ధతిని అనుసరించారు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్. ఆ తరువాతైనా అమలులోకి వస్తుందా? అంటే అనుమానమేనంటూ వైఎస్ఆర్సీపీ నాయకులు సందేహాలు వ్యక్తం చేస్తోన్నారు. ఈ పరిస్థితుల మధ్య– సంక్షేమ పథకాలపై జనం ప్రశ్నించడం మొదలు పెట్టినట్టే కనిపిస్తోంది. చంద్రబాబు నాయుడు తాజాగా అన్నమయ్య రాయచోటి జిల్లా పర్యటనలో ఇది వెలుగులోకి రావడం ప్రాధాన్యతను సంతరించు కుంది. సంబేపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో ఓ యువకుడు నేరుగా చంద్రబాబును ప్రశ్నించడం చర్చనీయాంశమైంది. చంద్రబాబు మాట్లాడుతున్న సమయంలో ఓ యువకుడు పథకాల గురించి నిలదీయడంతో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సభాప్రాంగణం నుంచి బయటికి తీసుకెళ్లారు. ఆ సమయంలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు మరింత వివాదానికి దారి తీసినట్టయింది. ఇలాంటి అవుట్ డేటెడ్ థింకింగ్ ఉండే కుర్రాళ్లు ఉంటారు కొంతమంది. వాళ్లు చెడగొడతా ఉంటారు. ఇదే పని వీళ్లకు. మనమేమీ చేయలేం. వాళ్ల విధానాలు కూడా ఇట్లే ఉంటాయి.. అంటూ చంద్రబాబు చెప్పడం వినిపించింది.

# జగన్‌కు మోదీ అస్త్రం- చంద్రబాబుపై గురి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్ర నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో రాష్ట్రానికి ఆశించిన స్థాయిలో కేటాయింపులు లేకపోవడం రాజకీయ రచ్చకు దారి తీసింది. ఎన్డీఏ కూటమిలో అత్యంత కీలకమైన తెలుగుదేశం పార్టీ సారథ్యంలో సంకీర్ణ కూటమి అధికారంలో ఉన్నప్పటికీ ఏపీపై కేంద్రం చిన్నచూపు చూడటం దుమారానికి తెర తీసింది. కేటాయింపుల్లో కేంద్రం ప్రదర్శించిన నిర్లక్ష్య వైఖరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అస్త్రాన్ని అందించినట్టయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం–జనసేన– భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఇప్పుడు పూర్తిగా ఆత్మరక్షణలో పడేసింది. బిహార్ సహా ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే ఏపీకి ఎలాంటి ప్రాజెక్టులు గానీ, పథకాలను గానీ కేటాయించకపోవడం వల్ల వైఎస్ఆర్సీపీ విమర్శనాస్త్రాలను సంధిస్తోంది కూడా. పార్లమెంటరీ పార్టీ అధినేత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఇప్పటికే కూటమి సర్కార్‌పై నిప్పులు చెరిగారు. ఈ విషయంలో ఏపీ ముఖ్యమంత్ర చంద్రబాబు నాయుడు పూర్తిగా విఫలం అయ్యారని విమర్శించారు. బడ్జెట్‌లో బిహార్‌కు బొనాంజాను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం



ఏపీకి మొండిచెయ్యి చూపించిందని, ఇచ్చింది గుండుసున్నానేనని మిథున్ రెడ్డి ధ్వజమెత్తారు. దీనిపై చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ అంతర్మథనం చేసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం టీడీపీ మద్దతు మీద ఆధారపడినప్పటికీ ఏపీకి ప్రత్యేక కేటాయింపులు, ప్రత్యేక ప్రాజెక్టులు లేవని బుగ్గన ధ్వజమెత్తారు. రాజకీయ అనివార్య పరిస్థితులను రాష్ట్రానికి అనుకూలంగా మార్చుకోవడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమైందంటూ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో బిహార్ ప్రస్తావన పదే పదే వినిపించిన విషయాన్ని గుర్తు చేశారు. పాట్నాలో ఉన్న ఐఐటీ ఆధునీకరణ, సమర్థత పెంపు, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ, ఈఆర్ఎం ప్రాజెక్టు, మకానా బోర్డు, ఒక ఎయిర్ పోర్టు ఆధునీకరణ, మరొక కొత్త ఎయిర్ పోర్టు నిర్మాణం.. ఇలాంటి ఎన్నో ప్రాజెక్టులకు కేంద్రం ప్రత్యేకంగా బిహార్‌కు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా వచ్చే అయిదు సంవత్సరాల కాలంలో 75,000 మెడికల్ సీట్లు పెంచుతామంటూ నిర్మల సీతారామన్ ప్రకటించారని, ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా

తమ ప్రభుత్వం వైద్య విద్యలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిందని, కొత్తగా 17 మెడికల్ కాలేజీ నిర్మాణాలను చేపట్టిందని అన్నారు. వైఎస్ జగన్ ముందుచూపుతో వల్ల రాష్ట్రానికి అదనంగా 2,550 మెడికల్ సీట్లు వస్తాయని, ఆ అవకాశాన్ని చంద్రబాబు చేతులారా పోగొట్టుకున్నారని బుగ్గన విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేసిందని, కేంద్రం మెడికల్ సీట్లు ఇస్తున్నా సరే..ఏపీకి వద్దంటూ లేఖలు రాసిందని పేర్కొన్నారు.

### జగన్‌కు షాక్..

# వైఎస్ షర్మిలతో సాయిరెడ్డి భేటీ?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఊహించని కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్టు ప్రకటించిన వైసిపి రాజ్యసభ మాజీ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి ఇక తాను వ్యవసాయం చేసుకోవటానికే పరిమితం అవుతానని చెప్పి తాజాగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తో భేటీ అయ్యారు. హైదరాబాద్లోని లోటస్పాండ్ లో వైయస్ షర్మిల నివాసంలో ఈ భేటీ జరిగినట్టు పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. షర్మిలతో విజయసాయిరెడ్డి భేటీ? విజయ సాయి రెడ్డికి వైఎస్ షర్మిలకు మధ్య దాదాపు మూడు గంటల పాటు సమావేశం జరిగినట్టు టాక్ వినిపిస్తుంది. మూడు రోజుల క్రితం హైదరాబాద్ లో షర్మిల ఇంటికి విజయ సాయి రెడ్డి వెళ్లారని మధ్యాహ్నం అక్కడే భోజనం చేశారని అనేక రాజకీయ అంశాల పైన మూడు గంటల పాటు షర్మిల తో చర్చించారని తెలుస్తోంది. షర్మిలతో సాయిరెడ్డి భేటీపై రాజకీయ వర్గాల్లో చర్చ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయన సోదరి షర్మిల మధ్య కుటుంబ, రాజకీయ సంబంధాలు గత సార్వత్రిక ఎన్నికల ముందు నుంచి గందరగోళంగా ఉన్న విషయం తెలిసిందే. ఉప్పు, నిప్పులా ఇద్దరి మధ్య విబేధాలు ఉన్నాయి. ఇక ఈ సమయంలో తాను రాజకీయాలకు గుడ్ బై చెబుతున్నానని చెప్పిన విజయసాయిరెడ్డి వైసీపీకి గుడ్ బై చెప్పి షర్మిలను కలవడం రాజకీయ వర్గాలలో రకరకాల చర్చలకు



కారణంగా మారింది. సాయిరెడ్డి షర్మిలతో కలిసి పని చేస్తారా? ప్రస్తుత రాజకీయాల పైన చర్చించిన అనంతరం విజయసాయిరెడ్డి భవిష్యత్తులో షర్మిల తో కలిసి పని చేయాలని నిర్ణయం తీసుకున్నట్టుగా కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. అయితే షర్మిల తో సయోధ్య నేపథ్యంలో జగన్ విజయసాయిరెడ్డిని షర్మిల వద్దకు పంపించినట్టుగా కూడా మరో ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ తాజాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విజయ సాయి రెడ్డి షర్మిలతో భేటీ కావడం రాజకీయ వర్గాలలో చర్చకు కారణమైంది. సాయిరెడ్డి ఏం చేస్తారు? షర్మిల ఏం చేయబోతున్నారు? ఊహించని నిర్ణయం తీసుకున్న సాయి రెడ్డి భవిష్యత్తులో ఏం చేయబోతున్నాడు.

### గుంటూరులో
# సీబీఐ మెరుపు దాడి

**వీసీ సహా 10 మంది అరెస్ట్: ప్రెసిడెంట్‌పై ఎఫ్ఐఆర్**




గుంటూరులో సీబీఐ అధికారులు మెరుపుదాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటీలో విస్తత తనిఖీలు నిర్వహించారు. మెరుగైన నాక్ రేటింగ్ కోసం లక్షల రూపాయల మేర ముడుపులు ఇచ్చినట్టు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఈ దాడులు చేపట్టారు. అవి రుజువు కావడంతో కేఎల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జీపీ సారథి వర్మను అరెస్ట్ చేశారు. లంచం తీసుకున్న కేసులో నాక్ టీమ్ సభ్యులు సైతం ఉండటం నివ్వెరపరుస్తోంది. గుంటూరుతో పాటు దేశవ్యాప్తంగా పలు ఉన్నత విద్యాసంస్థలపై ఏకకాలంలో ఈ దాడులు కొనసాగాయి. దీనికోసం సీబీఐ అధికారులతో కూడిన 15కు పైగా టీమ్స్ రంగంలోకి దిగాయి.గుంటూరు వడ్డేశ్వరంలో ఉందీ కేఎల్ యూనివర్శిటీ. అక్రిడిటేషన్ రేటింగ్ కోసం లంచం ఇచ్చారంటూ పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందడం, దీనికి సంబంధించిన కొన్ని సాక్ష్యాలు తమ చేతికి చిక్కడంతో సీబీఐ అధికారులు ఈ మెరుపుదాడులకు దిగారు. నాక్ రేటింగ్ గుట్టురట్టు చేశారు. నాక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు రుజువు కావడంతో వైస్ ఛాన్సలర్ జీవీ సారథి వర్మతో పాటు మరో 10ని అరెస్ట్ చేశారు. మరో 14 మందిపై కేసు నమోదు చేశారు. యూనివర్శిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలంటూ ఏకంగా నాక్ టీమ్‌కు లంచం ఇచ్చినట్లు తమ దర్యాప్తులో తేలిందని సీబీఐ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. గుంటూరు, చెన్నై, బెంగళూరు, విజయవాడ, పాలాము, సంబాల్‌పూర్, భోపాల్, బిలాస్‌పూర్, గౌతమ్ బుద్ధ నగర్, న్యూఢిల్లీతో సహా దేశవ్యాప్తంగా 20 ప్రాంతాల్లో సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ ఆపరేషన్ సందర్భంగా– అక్రిడిటేషన్ ప్రక్రియను ప్రభావితం చేయడానికి లంచంగా ఇచ్చిన నగదు, బంగారం, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.దాదాపుగా 37 లక్షల రూపాయల నగదు, ఆరు లెనోవా ల్యాప్‌టాప్‌లు, ఒక ఐఫోన్ 16 ప్రో మొబైల్ ఫోన్, ఒక బంగారు నాణెం, అమెరికన్ టూరిస్టర్ ట్రాలీ బ్యాగ్‌ను వాళ్లు సీజ్ చేశారు. అరెస్టయిన వారిలో గుంటూరు కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ ఛాన్సలర్ జీపీ సారథి వర్మ, కేఎల్‌యూ వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్, కేఎల్ యూనివర్సిటీ– హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఏ రామకృష్ణ, రామచంద్ర చంద్రవంశీ యూనివర్సిటీ ఛైర్మన్– నాక్ తనిఖీ టీమ్ సభ్యుడు సమరేంద్ర నాథ్ సాహా ఉన్నారు. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజీవ్ సిజారియా, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా డీన్ డాక్టర్ డీ గోపాల్, జాగరణ్ లేక్ సిటీ యూనివర్శిటీ డీన్ రాజేష్ సింగ్ పవార్, జీఎల్ బజాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మానస్ కుమార్ మిశ్రా, దావణగెరె యూనివర్శిటీ ప్రొఫెసర్ గాయత్రీ దేవరాజ, సంబాల్‌పూర్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ బులు మహారాణా అరెస్ట్ అయ్యారు. వీరందరూ కూడా నాక్ తనిఖీ టీమ్ సభ్యులు. కేఎల్ యూనివర్శిటీ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణపై ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. ఆయనతో పాటు నాక్ ఉప మాజీ సలహాదారు డాక్టర్ ఎల్ మంజునాథరావు, బెంగళూరు యూనివర్శిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్సెస్ ప్రొఫెసర్, నాక్ ఐక్యూఏసీ డైరెక్టర్ ఎం హనుమంతప్ప, బెంగళూరు నాక్ సలహాదారు ఎంఎస్ శ్యాంసుందర్‌పై ఎఫ్ఐఆర్ నమోదుచేశారు.

# బడ్జెట్ అంచనాల్ని అందుకుందా ? జేపీ విశ్లేషణ ఇదే..!



ఇవాళ పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో ఆర్థిక క్రమశిక్షణ కనిపించిందని లోక్ సత్తా వ్యవస్థాపకులు జయప్రకాష్ నారాయణ అభిప్రాయపడ్డారు. బడ్జెట్ ముఖ్యంగా మధ్యతరగతికి ఎంతో ఊరటనిచ్చే విధంగా ఉందని ఆయన తెలిపారు. బడ్జెట్ లో ప్రభుత్వం ఎంచుకున్న వ్యూహాన్ని ఆయన వన్ ఇండియా తెలుగు పోర్టల్ తో ఎక్స్ క్లూజివ్ గా పంచుకున్నారు. ఆయన ఏమన్నారో ఓసారి చూద్దాం.. కచ్చితంగా ఈ బడ్జెట్ కు టాప్ మార్కులు వస్తాయని జేపీ తెలిపారు. గత మూడు నాలుగేళ్లుగా మోడీ సర్కార్ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తోందని, ఈ బడ్జెట్ లోనూ అదే కనిపించిందన్నారు. 9.5 శాతానికి వెళ్లిన ద్రవ్యలోటును ఇప్పుడు కేంద్రం 4.48 శాతానికి తీసుకువచ్చారన్నారు. అలాగే వచ్చే ఏడాది కల్లా 4.4 శాతానికి ద్రవ్యోల్బణం తగ్గిస్తామని ప్రతిపాదించారన్నారు. అలాగే ప్రజలపై పన్నుల భారం పెంచకుండా తగ్గించడం కూడా బడ్జెట్ లో మరో హైలెట్ అన్నారు. నూటికి 98 శాతం మందిపై ఆదాయపు పన్ను ప్రభావం లేకపోవడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్రాలకు లక్షా 50 వేల కోట్లు 50 ఏళ్లకు వడ్డీ లేని రుణాలు ఇస్తామనడాన్ని కూడా జేపీ స్వాగతించారు. చాలా ముందుచూపుతో, ఆర్థిక క్రమశిక్షణతో తీసుకున్న నిర్ణయంగా దీన్ని అభివర్ణించారు. బడ్జెట్లో అంకెల గారడీ కూడా లేదన్నారు. రాష్ట్రాలకు ఇచ్చే నిధుల వాటాను కూడా కొనసాగించారని తెలిపారు. జాతీయ స్థాయిలో సొంత ఆదాయం 48 లక్షల 37 వేల కోట్లు ఉండగా ఇందులో 53 శాతం రాష్ట్రాలకు ఇస్తున్నారన్నారు. వ్యవసాయం, చిన్న పరిశ్రమల గురించి ఆలోచించారని, పట్టణాల్లో మౌలిక సదుపాయాల పెంపు, వ్యవసాయ అనుబంధ రంగాల ఆదాయం పెంపు వంటివి మంచి నిర్ణయాలు అన్నారు. 25 లక్షల కోట్ల రూపాయలు రాష్ట్రాలకు కేంద్రం బడ్జెట్ లో కేటాయించిందని, బీహార్ లో ఎన్నికల నేపథ్యంలో ఎక్కువ నిధులు ఇచ్చి ఉండొచ్చన్నారు. ఏపీకి ప్రత్యేకంగా ఏమీ రాకపోయినా మిగతా వారితో పోలిస్తే సమానంగానే వచ్చిందన్నారు. బీహార్ వంటి వెనుకబడిన రాష్ట్రానికి భారీగా నిధులు ఇవ్వడంలో తప్పులేదన్నారు. రాష్ట్రాల వారీగా కేంద్ర బడ్జెట్ ను చూడలేమన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల్ని ఇక్కడ ఉన్న సమర్థవంతమైన ప్రభుత్వం తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు.

# తిరుమలలో టీటీడీ ఛైర్మన్, ఈఓ చేసిన సంయుక్త తనిఖీలు



ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ తగ్గింది. శుక్రవారం నాడు 51,818 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 19,023 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 2.52 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో రెండు కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 6 నుంచి 8 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.రథ సప్తమి కోసం తిరుమలలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. శ్రీవారిని దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో భక్తులు తిరుమలకు రావడం ఆనవాయితీగా వస్తోంది. ఈ దఫా రెండు నుంచి మూడు లక్షల మంది వరకు భక్తులు తిరుమలకు వస్తారని అధికారులు అంచనా వేస్తోన్నారు. దీనికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే టీటీడీ పాలకమండలి సమావేశమైంది. పలు నిర్ణయాలను తీసుకుంది. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. రథ సప్తమి నాడు సామాన్య భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించడానికి ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో పలు సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేసింది. ప్రొటోకాల్ ప్రముఖులు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలన్నీ రద్దయ్యాయి. బ్రేక్ దర్శనాలకు సంబంధించి ఫిబ్రవరి 3వ తేదీన ఎలాంటి సిఫారసు లేఖలను కూడా టీటీడీ సిబ్బంది స్వీకరించరు. ?ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు ఉన్న భక్తులు వేచి ఉండకుండా నిర్ణీత సమయంలో మాత్రమే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద రిపోర్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ బోర్డు భేటీ, భక్తుల కోసం ఇక – బ్రేక్ దర్శనాలపై కీలక నిర్ణయం..!!" తిరుమల నాలుగు మాడ వీధుల్లో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యులు, కార్యనిర్వహణాధికారి జే శ్యామల రావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. మాడ వీధుల్లో భక్తుల సౌకర్యార్థం వేసిన చలువ పందిళ్లు, గ్యాలరీల్లోకి భక్తుల ప్రవేశం, నిష్క్రమణ, అత్యవసర గేట్లు, భక్తులు నడిచే సమయంలో వేడి తగలకుండా వైట్ పెయింట్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. గ్యాలరీలలోని భక్తులకు ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ద్వారా సమాచారం చేరవేసేలా ప్రకటనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. భక్తులు గ్యాలరీలోకి ప్రవేశించాక వారికి కావాల్సిన అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను క్రమం తప్పకుండా అందించాలని కోరారు. అనంతరం ఈఓ గాలిగోపురం, 7వ మైలులో ఆకస్మిక తనిఖీ చేశారు. గాలి గోపురం వద్ద వైద్యులు, మందుల లభ్యతను ఆయన పరిశీలించారు. 7వ మైలు వద్ద ఉన్న దుకాణాల శుభ్రతను తనిఖీ చేశారు.

# కుంభమేళాకు కోల్డ్‌ప్లే సింగర్ క్రిస్ మార్టిన్..

**ప్రయాగ్‌లో పుణ్యస్నానాలు**



మహా కుంభమేళాకు మన దేశంలో నుంచే గాక ప్రపంచంలోని నలు మూలల నుంచి కోట్లాది మంది భక్తులు వచ్చి ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా, మహా కుంభమేళాకు ప్రముఖ బ్యాండ్ కోల్డ్‌ప్లే సింగర్ క్రిస్ మార్టిన్ అతడి స్నేహితురాలు డకోటా జాన్సన్ వచ్చారు. వీరిద్దరూ త్రివేణి సంగమంలో పుణ్యస్నానమాచరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గత కొంత కాలంగా క్రిస్ మార్టిన్ భారత్‌లో వరుసగా మనదేశంలో మ్యూజిక్ కాన్సర్ట్‌లు చేస్తున్నారు. ఇటీవల ముంబైలో ఒకటి జరిగింది. ఆ తర్వాత జనవరి 25, 26 తేదీల్లో గుజరాత్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో కాన్సర్ట్ నిర్వహించగా.. బాలీవుడ్ నటుడులు, గాయకులతోపాటు భారీ సంఖ్యలో అభిమానులు తరలిచ్చారు. ఇదే సమయంలో ప్రయాగ్ రాజ్‌లో మహా కుంభమేళా జరుగుతుంటంతో ప్రయాగ్ రాజ్ వచ్చి పుణ్యస్నానమాచరించారు క్రిస్ మార్టిన్. ఇటీవల అహ్మదాబాద్‌లో నిర్వహించిన కన్సర్ట్‌లో తాను తెలంగాణ వాడినేనని క్రిస్ మార్టిని ప్రటించడం గమనార్హం. తన ఈవెంట్‌లలో తాను ఎక్కడికి వెళితే అక్కడ ఆ ప్రాంతంకి చెందిన వాడినని క్రిస్ చెబుతుంటాడు. ఇండియా కన్సర్ట్‌లో కూడా తాను తెలంగాణ వాడినని.. తమ బ్యాండ్‌కు చెందిన సభ్యులంతా భారత్‌కు చెందినవారేనని చెప్పుకొచ్చారు. అయితే క్రిస్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణలోని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నువ్వు మా తెలంగాణ ముద్దు బిడ్డవి అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఈ విషయంపై టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ కూడా స్పందించారు. ఇన్‌స్టా వేదికగా రాసుకోస్తూ.. వెల్‌కమ్ క్రిస్ మార్టిన్. జై బోలో తెలంగాణ సినిమాలోని పొడుస్తున్న పొద్దు మీద సాంగ్‌తో పాటు, కోల్డ్ ప్లే మీద ఎవరైనా మ్యాషప్ చేస్తే బాగుంటుంది అని విజయ్ రాసుకొచ్చారు. దీంతో కామెంట్ వైరల్‌గా మారింది. ఇందుకు మద్దతుగా పలువురు నెటిజన్లు పోస్టులు పెట్టారు.

# సిద్ధరామయ్యకు విశ్రాంతి..



కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. మోకాలి నొప్పి కారణంగా బెంగళూరు మణిపాల్ ఆసుపత్రిలో వైద్య చికిత్స తీసుకుంటోన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయం నిర్ధారించింది. రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకోనున్నారని తెలిపింది. గతంలో సిద్ధరామయ్య ఎడమ మోకాలికి శస్త్ర చికిత్స జరిగింది. ఆ నొప్పి ఇప్పుడు తిరగబెట్టింది. మోకాలి లిగమెంట్ సర్జరీ జరిగిన చోట ఒత్తిడి పడటం వల్ల గాయం రేగింది. ఫలితంగా– నడవడానికి ఇబ్బంది పడ్డారు. అధికారిక నివాసంలో డాక్టర్లు ఆయనకు పరీక్షలను నిర్వహించారు. వారి సూచనల మేరకు మణిపాల్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ఆసుపత్రిలో సిద్ధరామయ్యకు వైద్య పరీక్షలను నిర్వహించారు. మోకాలికి స్కానింగ్ తీశారు డాక్టర్లు. లిగమెంట్ సర్జరీ మీద ఒత్తిడి పడటం వల్ల నొప్పి తీవ్రమైనట్లు వెల్లడించారు. ఆయనకు మరే ఇతర అనారోగ్య సమస్యలు లేవని, రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య పాల్గొనాల్సి ఉన్న అన్ని అధికారిక కార్యక్రమాలను కూడా రద్దయ్యాయి. ఈ రెండు రోజుల్లో సిద్ధరామయ్య పాల్గొనాల్సిన కార్యక్రమాలు, సమీక్షా సమావేశాలు, జిల్లా పర్యటనలను రద్దు చేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. రెండు రోజుల పాటు ఇంట్లో విశ్రాంతి తీసుకుంటారని పేర్కొంది. నేడు ఆయన దక్షిణ బెంగళూరు (రామనగర), చిక్‌బళ్లాపుర జిల్లాల్లో పర్యటించాల్సి ఉంది. కొన్ని శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించాల్సి ఉంది. సోమవారం నాడు తన అధికారిక నివాసంలో సమీక్షా సమావేశాలను నిర్వహించాల్సి ఉంది. అలాగే– కేంద్ర బడ్జెట్‌లో కర్ణాటకకు ఎలాంటి కేటాయింపులు లేకపోవడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలకు హాజరు కావాల్సి ఉండగా అవి రద్దయ్యాయి.

# అప్పు చేసి మరీ మరదలిపై సామూహిక అత్యాచారం, హత్య



ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ లో హృదయ విదారక ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఓ వ్యక్తి తన మరదలిని హత్య చేసేందుకు రూ.40వేల అప్పు తీసుకున్నాడు. తర్వాత మరదలిని సామూహిక అత్యాచారం చేసి హత్య చేసేందుకు ఇద్దరు కాంట్రాక్ట్ కిల్లర్లను కూడా నియమించుకున్నాడు. ఆపై ఆమెను గొంతు కోసి చంపాడు. ఆ తర్వాత మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్టు చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితుడిని ఆశిష్ గా గుర్తించారు. సమాచారం ప్రకారం, ఈ ఘటన జనవరి 21న మీరట్‌లోని నాను కెనాల్ సమీపంలో జరిగింది. నిందితుడు తన 21 ఏళ్ల మరదలిని హత్య చేయడానికి కుట్ర పన్నాడని పోలీసులు తెలిపారు. నిందితుడు తన మరదలితో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని, దాని కారణంగా ఆమె తనను తరచుగా బ్లాక్ మెయిల్ చేసేదని విచారణలో తేలింది. ఈ కారణంగా ఆమె హత్యకు ఆశిష్ కుట్ర పన్నాడు. ఈ క్రమంలోనే ఆశిష్ శుభం అనే యువకుడిని సంప్రదించాడు.శుభం అతనికి దీపక్ అనే వ్యక్తిని పరిచయం చేయగా.. అతను హత్య చేయడానికి అంగీకరించాడు.పోలీసుల కథనం ప్రకారం.. ముగ్గురూ కలిసి హత్యకు ప్లాన్ చేశారు. దీని కోసం ఒప్పందం రూ. 30,000కు జరిగింది. నిందితుడు రూ.40 వేలు అప్పు తీసుకుని ముందస్తుగా రూ.10 వేలు ఇచ్చి, హత్య తర్వాత మిగిలిన రూ.20 వేలు ఇస్తానని ఒప్పందం కుదిరింది. అనంతరం జనవరి 21న ఆశిష్, శుభం, దీపక్ లు బాధిత మహిళను స్కూటర్ పై కాలువ వద్దకు తీసుకెళ్లి సామూహిక అత్యాచారం ఆపై స్కార్ఫ్ తో గొంతు నులిమి చంపేశారు. ఆపై మృతదేహంపై పెట్రోల్ పోసి దహనం చేశారు. బాధితురాలు కనిపించడం లేదని ఆమె కుటుంబం జనవరి 23న పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు లో చివరిసారిగా ఆమె తన బావ ఆశిష్, శుభం, దీపక్ లతో కనిపించిందని తెలిసింది. ఆ ఆధారాలతో పోలీసులు మృతురాలి బావను అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. దర్యాప్తు సమయంలో ఫోరెన్సిక్ బృందం కొన్ని కీలక ఆధారాలను సేకరించింది. ఘటనాస్థలం నుంచి కాలిన బట్టలు, బాధితురాలి ఉంగరం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన గురించి పోలీసులు ఏం చెప్పారంటే.. జనవరి 23న 21 ఏళ్ల మహిళ కనిపించడం లేదని ఫిర్యాదు అందిందని రూరల్ ఎస్పీ ఆదిత్య బన్సల్ తెలిపారు. దర్యాప్తు సమయంలో ఆమె తన బావ, అతని ఇద్దరి స్నేహితులు శుభం, దీపక్ లతో కనిపించిందని తేలిందని చెప్పారు. ఈ ముగ్గురు ఏదో తప్పు చేశారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారని చెప్పారు. ఈ సమాచారం ఆధారంగా వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడంతో మొత్తం కథ వెలుగులోకి వచ్చిందన్నారు. నిందితుడు తన మరదలితో 2 సంవత్సరాలుగా అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని తేలిందన్నారు. ఆమె దగ్గర కొన్ని అశ్లీల ఫోటోలు, వీడియోలు ఉన్నాయని.. ఆ వీడియోలతో బాధితురాలు నిందితుడిని బ్లాక్ మెయిల్ చేసి ఉండొచ్చని ఎస్పీ వెల్లడించారు.

### కేంద్రంపై యుద్ధమే..
# బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ పిలుపు



కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణకు నిధుల కోసం యుద్ధం చేయకతప్పదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరసనలో మహేశ్ కుమార్ గౌడ్ తోపాటు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దేశాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతోందని.. కానీ, కేంద్రం మాత్రం రాష్ట్రంపై వివక్షచూపుతోందని ఆరోపించారు. కేంద్రం వివక్షను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సాయం చేయాలని పలుమార్లు కేంద్రానికి నివేదికలు ఇచ్చినా పట్టించుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. నిధుల కేటాయింపుల్లో రాష్ట్రానికి ప్రతి సంవత్సరం అన్యాయం జరుగుతోందన్నారు. జీడీపీలో తెలంగాణ రాష్ట్ర వాటా 5 శాతం ఉన్నప్పటికీ.. రాష్ట్రానికి ఎప్పుడూ మొండిచేయే చూపిస్తున్నారని మండిపడ్డారు.అన్ని పార్టీలు ఏకమై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంపై పోరాటానికి బీఆర్ఎస్ నేతలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో మంత్రి పొన్న ప్రభాకర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, చిన్నారెడ్డి, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.మరోవైపు, శనివారం కూడా కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై మహేశ్ కుమార్ గౌడ్ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మరోసారి అన్యాయం జరిగిందన్నారు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్. తెలుగు కోడలైనా కూడా నిర్మలమ్మ తెలంగాణపై ప్రేమ చూపలేదని.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు.తెలంగాణకు కేంద్రం గాడిద గుడ్డు బడ్జెట్ ఇచ్చిందని మండిపడ్డారు మహేశ్ కుమార్ గౌడ్. ఇది బీహార్ ఎన్నికల బడ్జెట్‌లా ఉందన్నారు. ఎన్నికల కోసమే బీహార్‌కు నజరానాలు ఇచ్చారన్నారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని ఆరోపించారు.రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రం.. తెలంగాణకు ఒక్కపైసా ప్రత్యేక కేటాయింపు జరపలేదన్నారు. త్వరలో బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో అక్కడ రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటోందని మహేశ్ కుమార్ ఆరోపించారు.

### తెలంగాణలో
# బీసీ జనాభా ఎంతో తెలుసా?



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయం మేరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక అందజేశారు. ఈ అంశంపై ఉత్తమ్ కుమార్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. ఈ సమావేశం అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని తెలిపారు. స్వాతంత్ర్యం ముందు నుంచీ మనదేశంలో జనగణన జరుగుతోందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. బలహీన వర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణకు కులగణన చేపట్టామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారని చెప్పారు. 96.9 శాతం (3.50 కోట్ల మంది) సర్వేలో పాల్గొని వివరాలు అందించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదని వెల్లడించారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి ఇతర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఏ వర్గం జనాభా ఎంత ఉందో ప్రభుత్వం దగ్గర డేటా ఉందని.. బీసీ జనాభా 46.25 శాతం ఉందని తెలిపారు. సామాజిక న్యాయం కోసమే సర్వే చేసినట్లు మంత్రి తెలిపారు. సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా.. అధికారులు విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఫిబ్రవరి 4న మంత్రివర్గం ముందు కులగణన సర్వే నివేదికను ప్రవేశపెడతామన్నారు. కేబినెట్‌లో చర్చించి వెంటనే శాసనసభలో ప్రవేశపెడతామని తెలిపారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకెళ్తోందని మంత్రి ఉత్తమ్ వివరించారు.

# 15 లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

### -పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఫిబ్రవరి 15లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్నికలు వస్తున్నాయ్.. జాగ్రత్త అంటూ కార్యకర్తులకు ఆయన సూచించడం గమనార్హం. కాగా, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర కుటుంబ సర్వేపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల అంశంపై కూడా చర్చించారు. ఈ క్రమంలో ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామంటూ పంచాయతీరాజ్, ఎన్నికల సంఘం అధికారులు తెలిపినట్లు తెలిసింది. ఆ దర్శకుడితో డేటింగ్ కన్ఫర్మ్ చేసిన సమంత...? మరోవైపు, కులగణన నివేదిక కేబినెట్ సబ్ కమిటీకి ఆదివారం అందింది. ఈ అంశంపై కేబినెట్ సమావేశంలో చర్చించిన అనంతరం ఫిబ్రవరి 5న అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం చేసి.. కేంద్ర ప్రభుత్వానికి పంపించే అవకాశం ఉంది. కేంద్రం స్పందన ఎలా ఉన్నా.. రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకుని ఫిబ్రవరి చివరి వారంలో లేదా మార్చి తొలి వారంలో గ్రామ పంచాయతీల ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న తొలి పంచాయతీ ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉన్నప్పటికీ.. మెజార్టీ పంచాయతీలను దక్కించుకోవాలని ఇప్పట్నుంచే కసరత్తులు ప్రారంభించింది. తెలంగాణలో అత్యధిక పంచాయతీలను గెలుచుకుంటుం దని కాంగ్రెస్ నేతలు అంటున్నారు.

# చివరి టీ-20లో ఇంగ్లండ్‌పై టీం ఇండియా 150 పరుగులతో విజయం..!




ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య జరిగిన చివరిది.. ఐదో టీ20 మ్యాచ్‌లో టీం ఇండియా 150 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తేడాతో సొంతం చేసుకుంది. ఇంగ్లండ్, టీం ఇండియా మధ్య ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆదివారం జరుగుతున్న చివరి-ఐదో టీ20 మ్యాచ్‌లో 248 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ బ్యాటర్లు భారత్ బౌలర్ల దాటికి విలవిలలాడారు. క్రీజ్‌లో నిలవలేక పోయారు. ఫలితంగా కేవలం 10.3 ఓవర్లలోనే 97 పరుగులకు ఆలౌట్ అయ్యారు. దీంతో 150 పరుగుల తేడాతో టీం ఇండియా భారీ విజయాన్ని నమోదు చేసింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తేడాతో సొంతం చేసుకుంది. భారీ విజయ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఓపెనర్ ఫిల్ సాల్ట్ 23 బంతుల్లో ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 55 పరుగులు చేసి మెరుపులు మెరిపించినా ఉపయోగం లేకపోయింది. మరో ఓపెనర్ బెన్ డకెట్ డకౌట్ అయ్యాడు. జాకబ్ బెతెల్ పది పరుగులు చేసి శివమ్ దూబె బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మిగతా బ్యాటర్లెవరూ క్రీజ్‌లో నిలవలేక పోయారు. సారథి జాస్ బట్లర్ కేవలం ఏడు పరుగులకు వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టాడు. హ్యారీ బ్రూక్ రెండు, లియాం లివింగ్‌స్టోన్ తొమ్మిది పరుగులు, బ్రైడాన్ కార్స్ మూడు, అదిల్ రషీద్ ఆరు పరుగులు చేశారు. భారత్ బౌలర్లలో మహ్మద్ షమీ మూడు, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబె, అభిషేక్ శర్మ రెండేసి వికెట్ల చొప్పున తీసుకున్నారు. అంతకు ముందు ఇంగ్లండ్ జట్టు ముందు టీం ఇండియా 248 పరుగుల విజయ లక్ష్యాన్ని నిలిపింది. తొలుత టాస్ గెలుచుకున్న ఇంగ్లండ్ ఫీల్డింగ్ ఎంచుకున్నది. భారత్ ఓపెనర్లు సంజూ శాంసంన్, అభిషేక్ శర్మ బ్యాటింగ్‌కు దిగినా సంజూ శాంసన్ ఏడు బంతుల్లో ఒక ఫోర్, రెండు సిక్సర్లతో 16 పరుగులు చేశాడు. మార్క్ వుడ్ బౌలింగ్‌లో జోఫ్రా అర్చర్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ దారి పట్టాడు. వన్ డౌన్ బ్యాటర్ తిలక్ వర్మ, సారథి సూర్య కుమార్ యాదవ్ వెంటవెంటనే ఔటయినా అభిషేక్ శర్మ క్రీజ్‌లో నిలుచుండి పోయాడు. 37 బంతుల్లో స్పీడ్‌గా సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్ శర్మ నిలకడగా ఆడి స్కోర్ పెంచాడు. మొత్తం 54 బంతుల్లో 135 పరుగులు చేసి అదిల్ రషీద్ బౌలింగ్‌లో జోఫ్రా ఆర్చర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. శివం దూబె 13 బంతుల్లో 30 పరుగులు, అక్షర్ పటేల్ 15 పరుగులుచేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ మూడు, మార్క్ వుడ్ రెండు, జోఫ్రా ఆర్చర్, జామీ ఓవర్‌టన్, అదిల్ రషీద్ చెరో వికెట్ తీశారు. తొలుత టీం ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 247 పరుగులు చేసింది.



## ఆస్తులు అమ్మైనా సరే.. రోహిత్ శర్మను దక్కించుకుంటా

### పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా

స్థిరత్వం, ఛాంపియన్ మైండ్‌సెట్ ఉన్న కెప్టెన్ తమ జట్టుకు అవసరం అని పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింటా అభిప్రాయపడ్డారు. ఐదుసార్లు ఐపీఎల్ విజేత రోహిత్ శర్మకు ఆ లక్షణాలు ఉన్నాయని, హిట్‌మ్యాన్ మెగా వేలంలో అందుబాటులో ఉంటే ఆస్తులు అమ్మైనా సరే దక్కించుకుంటాం అని అన్నారు. ఐపీఎల్ 2024కు ముంబై ఇండియన్స్ యాజమాన్యం కెప్టెన్‌గా రోహిత్‌ను తప్పించి.. హార్దిక్ పాండ్యాకు జట్టు పగ్గాలు అప్పగించిన సంగతి తెలిసిందే. దాంతో రోహిత్ అసహనంలో ఉన్నాడని తెలుస్తోంది. వచ్చే ఏడాది మెగా వేలం జరగనుంది. ఆ వేలంకు రోహిత్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. గత 16 సీజన్‌లుగా పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ ట్రోఫీ గెలవని విషయం తెలిసిందే. కనీసం ఒక్కసారి కూడా ఫైనల్‌కు చేరలేదు. ఐపీఎల్ 2024లో కూడా పంజాబ్ టీమ్ రాణించలేకపోతోంది. ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడి.. 2 విజయాలే సాధించింది. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచులో పంజాబ్ ఓడిపోయింది. మ్యాచ్ అనంతరం స్టార్ స్పోర్ట్స్‌తో ప్రీతీ జింటా మాట్లాడుతూ.. జట్టు వైఫల్యాలు, కెప్టెన్సీపై స్పందించారు. 'ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి రోహిత్ శర్మ వస్తే అతడిని ఎలాగైనా దక్కించుకుంటాం. నా దగ్గరున్నదంతా బిడ్ వేస్తా. పంజాబ్ కింగ్స్ జట్టుకు స్థిరత్వం, ఛాంపియన్ మైండ్‌సెట్ ఉన్న కెప్టెన్ అవసరం' అని ప్రీతీ అన్నారు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని రోహిత్ శర్మ ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన విషయం తెలిసిందే. అయితే ఐపీఎల్ 2024 ముందు ముంబై ఫ్రాంచైజీ అనూహ్య నిర్ణయం తీసుకుంది. కెప్టెన్‌గా రోహిత్‌ను తప్పించి.. హార్దిక్ పాండ్యాకు జట్టు పగ్గాలు అప్పగించింది. కెప్టెన్సీ పోయిన రోహిత్ అసహనంలో ఉన్నాడని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. హిట్‌మ్యాన్ ముంబైని వీడుతాడని ప్రచారం జరుగుతోంది. రోహిత్ ముంబై ఫ్రాంఛైజీని వదిలేస్తాడా?, మెగా వేలంలోకి వస్తాడా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా హిట్‌మ్యాన్ వేలల్లోకి వస్తే రికార్డులు బద్దలు అవ్వడం పక్కా.





## ధోనీ షాట్లకు బాలీవుడ్ నటి ఫిదా..

ఐపీఎల్ లో భాగంగా.. నిన్న వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్-చెన్నై సూపర్ కింగ్స్ మధ్య బిగ్ ఫైట్ జరిగింది. ఈ మ్యా?లో సీఎస్కే ఉత్కంఠ విజయం సాధించింది. ముంబైలో మ్యాచ్ జరిగినప్పటికీ, ముంబై అభిమానులతో పాటు చెన్నై అభిమానులు కూడా లైవ్?లో మ్యాచ్ తిలకించారు. అక్కడ కూడా.. చెన్నై చెన్నై అంటూ, ధోని ధోని అంటూ సీఎస్కే అభిమానుల అరుపులే ఎక్కువగా వినపడ్డాయి. అయితే.. ముంబైలో చెన్నై ఫ్యాన్స్ అధికంగా రావడానికి కారణం 'తలా'. అదేనండీ మహేంద్ర సింగ్ ధోని. అతని ఆటను చూసేందుకు సీఎస్కే అభిమానులు భారీగా వచ్చారు. మొన్న హైదరాబాద్?లో కూడా సీఎస్కే అభిమానులు ధోనీని చూసేందుకు అధిక సంఖ్యలో వచ్చారు. అందుకు కారణమేంటంటే ఈ సీజన్?కు ధోని చివరిదని అందరూ భావిస్తున్న క్రమంలో ధోనీ ఆటను చూసేందుకు ఫ్యాన్స్ తరలివస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఈ సీజన్ లో చెన్నై ఆడిన 6 మ్యాచ్ ల్లో ధోనీ బ్యాటింగ్ దిగింది కేవలం 3 మ్యాచ్?ల్లోనే. మొదటి మ్యాచ్?లో, నిన్న ముంబైతో జరిగిన మ్యాచ్?లో ఫ్యాన్స్ కు ఉత్సాహం నింపాడు. మరీ ముఖ్యంగా.. ఆడిన 4 బంతుల్లోనే 20 పరుగులతో చెలరేగాడు. వరుసగా 3 బంతుల్లో హ్యాట్రిక్ సిక్సులు కొట్టి ఫ్యాన్స్ కు కనువిందు చేశాడు. దీంతో అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి. కూర్చున్న సీట్లలో నుంచి ధోనీ..ధోనీ అంటూ కేకలు వేస్తూ ఎంజాయ్ చేశారు. సామన్య ప్రేక్షకులతో పాటు సెలబ్రిటీలు కూడా ధోనీ ఇన్నింగ్స్ ను ఎంజాయ్ చేశారు. దివంగత క్రికెటర్ బిషన్ సింగ్ బేడి కోడలు, బాలీవుడ్ నటి నేహా ధుపియా ధోనీ కొట్టిన షాట్లకు ఫిదా అయింది. సంతోషంతో పెద్దగా అరుస్తూ వైల్డ్ గా సెలబ్రేట్ చేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో, ఫోటోలు నేహా సోషల్ మీడియాలో షేర్ చేయగా.. అవి వైరల్ అవుతున్నాయి. ఈ మ్యాచ్ కు నేహా ధుపియా తన భర్త అంగద్ బేడి, ఫ్రెండ్స్ కరీనా కపూర్, జాన్ అబ్రహంతో కలిసి తిలకించింది. కాగా.. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో నెట్టింట వైరల్ గా మారాయి.

## ఎంఎస్ ధోనీ అరుదైన రికార్డు!

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో ఎదుర్కొన్న తొలి మూడు బంతులను సిక్సర్లుగా మలిచిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2024లో భాగంగా ఆదివారం వాంఖడేలో ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధోనీ హ్యాట్రిక్ సిక్సులు బాదిన విషయం తెలిసిందే. ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా వేసిన 20వ ఓవర్‌లోని 3, 4, 5 బంతులను ధోనీ సిక్సర్లుగా మలిచాడు. ఐపీఎల్‌లో సునీల్ నరైన్, నికోలస్ పూరన్‌లు తాము ఎదుర్కొన్న తొలి మూడు బంతులను సిక్సర్లుగా మలిచారు. వీరిద్దరూ విదేశీ ప్లేయర్స్ కాగా.. ఎంఎస్ ధోనీ స్వదేశీ ఆటగాడు. హార్దిక్ పాండ్యా వేసిన 19వ ఓవర్ రెండో బంతికి డారిల్ మిచెల్ ఔట్ కాగా.. ధోనీ క్రీజులోకి వచ్చాడు. 3, 4, 5 బంతులను మహీ సిక్సర్లుగా మలిచాడు. ఇక ఆఖరి బంతికి రెండు పరుగులు తీశాడు. దాంతో ఈ ఓవర్‌లో చెన్నై ఏకంగా 26 పరుగులు పిండుకుంది. ధోనీ చివరి ఓవర్‌లో చేసిన 20 పరుగులే.. ముంబై, చెన్నై స్కోర్లకు వ్యత్యాసం కావడం విశేషం.

## బీసీసీఐ కొత్త రూల్‌తో ఐపీఎల్ ఫ్రాంచైజీలకు పరేషాన్

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి మ్యాచ్‌తో టోర్నీ ఉత్కంఠ పెరుగుతోంది. ప్రతిరోజూ ఏదో ఒక కొత్తదనం కనిపిస్తుంది. అయితే ఇంతలో, వ్యాఖ్యాతలు, ఐపీఎల్ జట్లు, ఆటగాళ్లకు సంబంధించి బీసీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది అభిమానులను కూడా ఆశ్చర్యపరిచింది. గత వారం, మాజీ టీమ్ ఇండియా బ్యాట్స్‌మెన్ వ్యాఖ్యానం సమయంలో ఫొటోను క్లిక్ చేసి, దానిని తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్‌లో పంచుకున్నారు. అయితే కొద్దిసేపటికే బీసీసీఐ సిబ్బంది ఆ ఫొటోను తొలగించాలని ఆదేశించారు. వ్యాఖ్యాత అందుకు నిరాకరించాడు. కాగా, వ్యాఖ్యాతకు 1 మిలియన్ కంటే ఎక్కువ మంది అనుచరులు ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, బీసీసీఐ సిబ్బంది పదేపదే ఫోర్స్ చేయడంతో.. వ్యాఖ్యాత చివరకు ఈ ఫొటోను తొలగించవలసి వచ్చింది. దీని వల్ల ఎవరైనా పెద్ద సమస్యను ఎదుర్కొంటే, అది ప్రసార హక్కుల హోల్డర్లు అనే సంగతి తెలిసిందే. ఎందుకంటే ఎవరైనా ఇలా చేస్తే అది నిబంధనలకు విరుద్ధం, ప్రసారకర్తలకు కూడా నష్టం కలిగిస్తుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం, ఈ విధంగా వీడియోలు, ఫొటోలను అప్‌లోడ్ చేయడం మంచిది కాదని బీసీసీఐ, అధికారిక ప్రసారకులు కోరుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే, వారు దానిని భర్తీ చేయవలసి ఉంటుందని వ్యాఖ్యాతలు, ఆటగాళ్లు, ఐపీఎల్ యజమానులు, సోషల్ మీడియా, కంటెంట్ టీమ్ అందరికీ బీసీసీఐ ఆదేశాలు జారీ చేసింది. అలాగే, ఒక వ్యాఖ్యాత స్టేడియం నుంచి ఇంస్తాగ్రాం లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇది మిలియన్ వీక్షణలను పొందింది. అదే సమయంలో లైవ్ మ్యాచ్ సందర్భంగా వీడియో పోస్ట్ చేసినందుకు ఐపీఎల్ జట్టుకు రూ.9 లక్షల జరిమానా విధించారు. స్టార్ ఇండియా, వయాకామ్ 18 డిజిటల్ హక్కులను కలిగి ఉన్నాయి.ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌తో మాట్లాడుతూ, బీసీసీఐ అధికారి మాట్లాడుతూ, ఐపీఎల్




జట్లు మైదానం నుంచి ఫుటేజ్ లేదా వీడియోలను తీయడానికి, నేరుగా వారి సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో పోస్ట్ చేయడానికి అనుమతిలేదు. అయితే వారు మ్యాచ్ రోజున పరిమిత ఫొటోలను పోస్ట్ చేయవచ్చు. వ్యాఖ్యాతలు, ఆటగాళ్ల మాదిరిగానే బీసీసీఐ లేదా ఐపీఎల్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన విషయాలను తిరిగి పోస్ట్ చేయడానికి జట్లకు అనుమతి ఉంది.

# స్పోర్ట్స్




## రోహిత్ జట్టు కోసమే ఆడతాడు

ఆదివారం వాంఖడే మైదానంలో జరిగిన హైవోల్టేజీ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ 20 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. ముంబై మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 సీజన్‌లో తన మొదటి సెంచరీని సాధించాడు. అయితే 207 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే సమయంలో తన జట్టును విజయపథంలో నడిపించడంలో విజయం సాధించలేకపోయాడు. మ్యాచ్ చివరి ఓవర్లో రోహిత్ 61 బంతుల్లో సెంచరీ పూర్తి చేసినా ఆ తర్వాత మ్యాచ్ పూర్తిగా చేజారింది. సెంచరీ చేసిన తర్వాత కూడా ఈ ముంబై ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సంబరాలు చేసుకోలేదు లేదా బ్యాట్‌ను పైకి ఎత్తలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఈ విషయంలో రోహిత్‌పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.ఆస్ట్రేలియా మాజీ ఫాస్ట్ బౌలర్ బ్రెట్ లీ ఇప్పుడు రోహిత్‌ని నిస్వార్థంగా పిలిచాడు. ప్రశంసించాడు. మ్యాచ్ అనంతరం జియో తో మాట్లాడిన లీ.. రోహిత్ ఇన్నింగ్స్‌ను కొనియాడాడు. రోహిత్ సెంచరీ చేసినా.. సెలబ్రేషన్స్ చేసుకోకపోవడం జట్టు విజయమే అతనికి ఎంత ముఖ్యమో తెలియజేస్తోందని పేర్కొన్నాడు. బ్రెట్ లీ మాట్లాడుతూ, ' రోహిత్ శర్మ అద్భుత సెంచరీ చేశాడు. అతను క్రీజులోకి వచ్చి దాడి చేయడం ప్రారంభించాడు. అతను సెంచరీ సాధించినప్పుడు నాకు నచ్చింది. కానీ అతని బ్యాట్ ఎత్తలేదు. నాకు ఇది సెంచరీని చూపిస్తుంది. తన వ్యక్తిగత మైలురాయి కంటే, రోహిత్ మొదటి బంతి నుంచి తన ఉద్దేశాలను స్పష్టంగా తెలిపాడు. 5 సిక్సర్ల సహాయంతో అజేయంగా 105 పరుగులు చేసినా, తనలో జట్టు విజయం సాధించలేదనే కసి కనిపించింది' అంటూ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ తప్ప మరే ఇతర ముంబై బ్యాట్స్‌మెన్ కూడా హాఫ్ సెంచరీ చేయలేకపోయారు. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, టిమ్ డేవిడ్‌లు రోహిత్‌కు సాయం చేయడంలో విఫలమవడంతో చివర్లో క్రీజులో హిట్‌మ్యాన్ ఒక్కడే మిగిలాడు. చెన్నై బౌలర్లు రోహిత్‌ను ట్రాప్ చేయడానికి స్లో బంతులను అద్భుతంగా ఉపయోగించారు. అతన్ని వేగంగా పరుగులు చేయడానికి అనుమతించలేదు. చెన్నై బౌలర్లు చివరి 7 ఓవర్లలో ఆట మొత్తాన్ని మార్చేశారు. ఈ ఓటమితో ముంబై జట్టు పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో నిలిచింది.

## అభిమానుల కోసమే ధోనీ బ్యాటింగ్‌కు వస్తున్నాడు!

ఐపీఎల్ 2023 తర్వాత మోకాలికి శస్త్రచికిత్స జరిగినా, అప్పుడప్పుడు మళ్లీ నొప్పి తిరగబెడుతోన్నా.. అభిమానుల కోసమే ఎంఎస్ ధోనీ బ్యాటింగ్‌కు వస్తున్నాడని చెన్నై సూపర్ కింగ్స్ బౌలింగ్ కోచ్ ఎరిక్ సిమన్స్ తెలిపాడు. ప్రతిసారి ధోనీ తన బ్యాటింగ్‌తో తమని ఆశ్చర్యానికి గురి చేస్తూనే ఉన్నాడని, మహీతో దగ్గరగా ఉండి పనిచేయడం అద్భుతం అని పేర్కొన్నాడు. ఐపీఎల్ 2024లో ధోనీ క్రీజులోకి వచ్చాడంటే.. సిక్సులు బాదుతూ అభిమానులను అలరిస్తున్నాడు. విశాఖలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 16 బంతుల్లో 37 పరుగులు చేసిన ధోనీ.. ముంబై ఇండియన్స్‌పై 4 బంతుల్లో 20 రన్స్ చేశాడు. వైజాగ్ మ్యాచ్ అనంతరం ఎంఎస్ ధోనీ తన కాలికి ప్రత్యేకమైన పట్టీతో కనిపించాడు. అపుడప్పుడు వచ్చే నొప్పిని భరిస్తూనే ముంబై ఇండియన్స్‌పై హిట్టింగ్ చేశాడు. ఇదే విషయంపై చెన్నై బౌలింగ్ కోచ్ ఎరిక్ సిమన్స్ మాట్లాడుతూ%ఔ% 'ముంబై బౌలింగ్‌ను చూసి మా స్కోరు 200ల్లోపే ఉంటుందనుకున్నా. ధోనీ బ్యాటింగ్‌తో 206 పరుగులకు చేరాం. ప్రతిసారి అతడు మమ్మల్ని ఆశ్చర్యానికి గురి చేస్తూనే ఉన్నాడు. మహీతో దగ్గరగా ఉండి పనిచేయడం అద్భుతం. క్రీజ్‌లోకి వెళ్లడంతోనే సిక్స్ బాదడం అంత సులువేం కాదు. అప్పటికే వికెట్ తీసి ఉత్సాహం మీదున్న బౌలర్ (హార్దిక్) ఆటలు ధోనీ ముందు సాగలేదు. నెట్స్‌లో మహీ ప్రాక్టీస్‌ను చూస్తే అసాధారణంగా ఉంటుంది. ప్రాక్టీస్‌లోనిదే మైదానంలో అమలు చేస్తాడు. అందుకే అతడిని మా బ్యాటింగ్ వ్యూహంలో భాగంగా వాడుకుంటున్నాం' అని అన్నాడు. 'డెత్ ఓవర్లలో ఎలా బౌలింగ్ చేయాలో ధోనీ ఆటను చూసి నేర్చుకుంటున్నాం. సీజన్‌కు ముందు నిర్వహించిన ప్రాక్టీస్ సెషన్స్‌లో మా ప్లాన్లను మహీపైనే ప్రయోగించాం. అది పనికొస్తుంది. ఐపీఎల్ 2023 తర్వాత ధోనీ మోకాలికి శస్త్రచికిత్స జరిగింది. అప్పుడప్పుడు మళ్లీ ఆ గాయం తిరగబెడుతోంది. అయినా సరే అభిమానుల కోసం ధోనీ బ్యాటింగ్‌కు వస్తున్నాడు. ఇప్పటివరకు నేను చూసిన క్రికెటర్లలో అతడు అరుదైన వ్యక్తి. ఆడాలనుకుంటే నొప్పిని పట్టించుకోకుండా బరిలోకి దిగుతాడు.

# విశ్వజ



## తప్పు చేయకండి.. ఎండలో అవి అవసరాలు కాదు.. అనర్థాలు!

ఎండాకాలం వచ్చిందంటే చర్మానికీ, శరీరానికీ అవసరాలు మారతాయి. దానికి తగ్గట్టు కొన్ని విషయాల్లో మనమూ మారతాం. అక్కడే తప్పు చేసే అవకాశం ఉంది. ఇవి అవసరాలు కాదు,అనర్థాలు అంటున్నారు చర్మ, ఆరోగ్య నిపుణులు.

ఇంట్లో అక్కర్లేదు.. సన్‌స్క్రీన్ బయటికెళ్లేప్పుడు మాత్రమే రాసుకోవాలి. ఇంట్లో ఉన్నా, కారులో వెళ్తున్నా అక్కర్లేదు అనుకోవడం అపోహ మాత్రమే. మనం ఎక్కడ ఉన్నా మన చుట్టూ ఉండే వెలుతురులో చర్మానికి హాని చేసే అతినీల లోహిత కిరణాలు ఉంటాయి. కాబట్టి తప్పకుండా ఈ సమయంలో సన్‌స్క్రీన్ వాడాలి.

కడుగుతూనే ఉండాలి... ఎండాకాలం వచ్చిందంటే అదేదో యాడ్‌లో 'కడుగు బాబు కడుగు' అన్నట్టు మొహాన్ని మాటి మాటికీ నీళ్లతో కడుగుతుంటారు. ఇది ఎండవేళ చర్మానికి హాయిని కలిగించి, తేమగా ఉంచుతుందని అనుకుంటారు. కానీ ఇది నిజం కాదు. ఇలా మాటిమాటికీ నీటితో చర్మాన్ని కడగడం వల్ల 'ట్రాన్స్ ఎపిడెర్మల్ వాటర్ లాస్ (టీఈడబ్ల్యూఎల్)' అని పిలిచే ప్రత్యేక పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో చర్మం తేమను కోల్పోయి పొడిబారుతుంది. అదైతే చాలు..

వేసవిలో ఏ వీధి మూలన చూసినా మజ్జిగ, పుదీనా రసం కుండలు, జీరా నీళ్లు, నిమ్మరసాలు దొరుకుతుంటాయి. ఎండవేళ చలువ చేస్తాయన్న ఉద్దేశంతో వాటిని స్వేచ్ఛగా తాగుతుంటారు. కానీ, ఇలా బయట దొరికేవి తాగేప్పుడు అక్కడ ఎంత పరిశుభ్రత పాటిస్తున్నారు, ఎలాంటి నీళ్లు వాడుతున్నారులాంటివి గమనించాలి. లేకపోతే పొట్టకు లేనిపోని తంటా తెచ్చినట్టే. అన్నీ తాగొచ్చు.. ఎండవేళ శరీరంలో నీటి స్థాయుల్ని నిలిపి ఉంచేందుకు ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలి. కాబట్టి మంచీ చెడులతో సంబంధం లేకుండా ఏమైనా తాగొచ్చు అనుకోవడం పొరపాటు. కేవలం మజ్జిగ, కొబ్బరినీళ్లలాంటి సంప్రదాయ ఆరోగ్యకర పానీయాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. మిల్క్‌షేక్‌లు, శీతల పానీయాల్లాంటి హై క్యాలరీ డ్రింకులను ఏ కాలంలో అయినా పక్కన పెట్టేయాల్సిందే.

# ఎదుర్కోడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి



'కోరుకున్న రంగంలో రాణించాలంటే మనలో ఒక తపన ఉండాలి. ఒక తపస్సులా ఆ రంగాన్ని స్వీకరించాలి. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలి' అంటారు. ఐదు పదుల వయసు దాటిన విపుల్ వర్షిణే. లక్నోవాసి అయిన విపుల్ వర్షిణే ముప్పైఏళ్లుగా ఆర్కిటెక్చర్ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, గుర్తింపు పొందారు. ఒక్కరూ తన మాట వినడం లేదు అనే నిరాశ నుంచి రెండు విమానాశ్రయాల రూపకల్పన చేసేంత స్థాయికి ఎదిగారు. విపుల్ వర్షిణే తనను తాను శక్తిగా మలుచుకున్న విధానం నేటి మహిళలకు స్ఫూర్తిని కలిగిస్తుంది. 'నా పేరు విపుల్ అనే ఉండటంతో మగ ఆర్కిటెక్ట్ అనుకుని, సంప్రదించేవారు. నేను మహిళను అని తెలిసి వర్క్ ఇవ్వడానికి వెనకడుగు వేసేవారు. ఇప్పుడు ఈ పరిస్థితుల్లో కొంతమార్పు చూస్తున్నాను కానీ, 30 ఏళ్ల క్రితం నేను ఆర్కిటెక్ట్ అని చెబితే చాలామంది ఆశ్చర్యపోయేవారు. ఇప్పుడు నేను రెండు విమానాశ్రయాలను డిజైన్ చేసే స్థాయికి ఎదిగాక ఈ రంగంలో అమ్మాయిలూ రాణించగలరు అనే స్పష్టత వచ్చింది. ఈ విషయాన్ని నిరూపించడానికి నేను చేసిన ప్రయత్నం ఆషామాషీ కాదు. సృజనతో అడుగు... పుట్టి, పెరిగింది లక్నోలో. స్కూల్ ఏజ్ నుంచి పెయిం టింగ్స్ వేయడం, కార్టూన్స్ గీయడం వంటివి చూసి వాటిని పత్రికలకు పంపించే వారు నాన్న. మొదట నేను మెడిసిన్ చదవాలని కోరుకున్న మా నాన్న నాలోని సృజనాత్మకత చూసి ఆర్కిటెక్ట్ ఇంజినీరింగ్ చేయమని సలహా ఇచ్చారు. ఎందుకంటే ఆర్కిటెక్చర్ సైన్స్, సృజనాత్మకతల సమ్మేళనంగా ఉంటుంది. మా నాన్న మనసులో నేను గవర్నమెంట్ ఉద్యోగం చేయాలని, అది నాకు సురక్షితమైనదని భావించేవారు. నేను ఎంచుకున్న రంగం చాలా శ్రమతో కూడుకున్నదని ఆయనకు తెలియదు. అప్పట్లో కంప్యూటర్లు లేవు కాబట్టి రాత్రంతా డ్రాయింగ్ బోర్డ్ పైనే పని చేయాల్సి వచ్చేది. ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు.. "నేను ఆర్కిటెక్చరల్ ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడు మా క్లాస్‌లో ముగ్గురం మాత్రమే అమ్మాయిలం. ఈ వృత్తిలో అబ్బాయిలదే అధిపత్యమని అప్పుడు అర్థమైంది. కాలేజీలో చదివే సమయంలోనే పెళ్లి అయ్యింది. మావారు సివిల్ ఇంజనీర్ కాబట్టి పెళ్లయ్యాక ఆయనతోనే కెరీర్‌ప్రారంభించాను. భవనాలు కట్టే లోకేషన్‌కు వెళ్లేటప్పుడు నాతో మాట్లాడేందుకు కూలీలు తడబడేవారు. మేస్త్రీలు నా మాటలను అస్సలు పట్టించుకునేవారు కాదు. ఒక మహిళ యజమానిగా మారడం వారెవరికీ ఇష్టం ఉండదని అప్పుడు అర్థమైంది. అసలు నన్ను వారు నిర్మాణశిల్పిగా అంగీకరించలేదు. నిరాశగా అనిపించేది. కానీ, నా డిజైన్ ప్రకారమే పనిచేయాల్సి ఉంటుందని నా నిర్ణయాన్ని సున్నితంగానూ, అంతే కచ్చితంగానూ తెలియజేశాను. అక్కడ నుంచి ఆర్కిటెక్ట్‌గా ఎదగడానికి నన్ను నేను మార్చుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. ఆఫీస్‌లో నాకు, నా భర్తకు విడివిడిగా క్యాబిన్లు ఉండేవి. క్లయింట్స్ వచ్చినప్పుడల్లా నా సలహా తీసుకోవాలని నా భర్త తరచూ వారికి చెప్పాల్సి వచ్చేది. తీసుకున్నప్రాజెక్ట్ పూర్తి చేయడం పట్ల పూర్తి శ్రద్ధ పెట్టేదాన్ని. కానీ వచ్చిన వాళ్లు మాత్రం 'మిస్టర్ విపుల్ వర్షిణే ఎప్పుడు వస్తారు' అని అడిగేవారు. నేనే విపుల్ అని, ఆర్కిటెక్ట్ అని తెలిసి ఆశ్చర్యపోయేవారు. 200 భవనాల జాబితా.. భవన నిర్మాణంలో నా వర్క్‌ని కొనసాగిస్తూనే లక్నోలోని చారిత్రక కట్టడాలపై, వాటి పరిరక్షణ గురించిప్రాజెక్ట్ వర్క్ చేశాను. అక్కడి వారసత్వ కట్టడాల పట్ల ఎలాంటి జాగ్రత్తలూ తీసుకోవడం లేదని తెలుసుకొని దాదాపు 200 భవనాల జాబితాను తయారు చేశాను. ఆ జాబితాను పురావస్తు శాఖకు అప్పగించాను. ఆ సమయంలోనే 500 పేజీల ఆప్రాజెక్ట్ వర్క్‌ని పుస్తకంగా తీసుకువస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్న సన్నిహితుల సలహాతో బుక్‌గా తీసుకువచ్చాను. అలా రచనా ప్రపంచంలోకి అడుగుపెట్టాను. ఇప్పటి వరకు మన దేశ వారసత్వ సంపదపైన ముఖ్యంగా లక్నో సంస్కృతి, వారసత్వ నగరం, చరిత్ర ద్వారా నడక, మ్యూజింగ్స్ ఇన్ బెనారస్, ఎ కెలిడోస్కోప్ ఆఫ్ ది హార్ట్, లక్నో ఎ ట్రెజర్ పేర్లతో 5 పుస్తకాలు ప్రచురిత మయ్యాయి. ఇటీవలే అయోధ్యకు సంబంధించి ఎ వాక్ త్రూ ది లివింగ్ హెరిటేజ్ ప్రచురితమైంది. 'షామ్ ఎ అవద్ పుస్తకంలో లక్నో సంస్కృతిపై స్కెచ్‌లు కూడా వేశాను. లక్నోలోని చికంకారీ ఎంబ్రాయిడరీ, ఈ నగరంలోని వీధులు, మార్కెట్ల గురించి ప్రస్తావించాను. లక్నో ఇన్‌టాక్‌కి కన్వీనర్‌గా ఉన్నాను. లేహ్ విమానాశ్రయం .. ఓ సవాల్!

2018లో లేహ్ ఎయిర్‌పోర్ట్ డిజైన్ చేసే అవకాశం వచ్చింది. ఈప్రాజెక్ట్ నాకు అత్యంత సవాల్‌గా ఉండేది. ఎందుకంటే అక్కడ భూమి, పర్యావరణం చాలా భిన్నంగా ఉంటాయి. పర్వతాల కారణంగా భూభాగం చాలా తేడాగా ఉంటుంది. విమానాశ్రయం అరైవల్, డిపార్చర్ లాంజ్‌ల మధ్య 3 అంతస్తుల వ్యత్యాసం ఉంది. అక్కడ లగేజీ బెల్ట్ రివర్స్ చేయాల్సి వచ్చింది. ఉష్ణోగ్రత చాలా తక్కువ కాబట్టి, ఎయిర్ కండీషనర్లలో ఉపయోగించే ద్రవం ఘనీభవన స్థానం కంటే తక్కువగా ఉంది. అలాంటప్పుడు ప్రత్యేక రసాయనాలను ఉపయోగించి, దానిని ఏర్పాటు చేశాను. లేహ్‌లో అనేక బౌద్ధ విహారాలు ఉన్నాయి. ప్రవేశం ద్వారం వద్ద 30 అడుగుల ఎత్తైన బుద్ధుని విగ్రహాన్ని ఉంచాను. అక్కడి స్థానిక సంస్కృతి, కళ, హస్తకళలను దృష్టిలో ఉంచుకుని రంగు రంగుల వలలు,ప్రార్థన చక్రాలను ఏర్పాటు చేయించాను. అయోధ్య విమానాశ్రయం పనిప్రారంభించినప్పుడు అక్కడ మహంతులు, సాధువులను కలుస్తూ ఉండేదాన్ని. ఎందుకంటే అక్కడి నిర్మాణాన్ని బాగా అర్థం చేసుకోవాలి, సరైన సమాచారం కోసం చాలా పుస్తకాలు చదివాను. వివిధ వృత్తులలో ఉన్న వ్యక్తులతో మాట్లాడాను. దీంతో అయోధ్యపై నాకు ఆసక్తి పెరుగుతూ వచ్చింది. ఆ తర్వాత దానినే పుస్తకంగా తీసుకు వచ్చాను. ఒక సృజనాత్మక వ్యాపకం నన్నూ నా దిశను మార్చింది. సవాల్‌గా ఉన్న రంగంలో సమున్నతంగా నిలబడేలా చేసింది. ఏ రంగం ఎంచుకున్నా అందులో మనదైన ముద్ర తప్పక వేయాలి. అప్పుడే, ఎక్కడ ఉన్నా సరైన గుర్తింపు లభిస్తుంది' అని వివరిస్తారు విపుల్ వర్షిణే.

# విజయాలకు తను ఒక 'ల్యాండ్ మార్క్'..



సంపన్న కుటుంబ నేపథ్యం లేని మిక్కీ జగ్తియాని 'ల్యాండ్‌మార్క్'తో ఒక్కోమెట్టు ఎక్కుతూ ప్రపంచ కుబేరుల సరసన నిలిచాడు. భర్త అడుగు జాడల్లో నడిచి వ్యాపార నైపుణ్యాన్ని సొంతం చేసుకున్న రేణుకా జగ్తియాని 'ల్యాండ్ మార్క్'కు తనదైన మార్క్ జోడించి ఆ వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించింది. తాజాగా.. ఫోర్బ్స్ న్యూ బిలియనీర్స్ 2024 జాబితాలో చోటు సాధించింది.రేణుకా జగ్తియాని నేతృత్వంలోని దుబాయ్ చెందిన రిటైలింగ్ దిగ్గజం 'ల్యాండ్‌మార్క్' 21 దేశాలలో పాదరక్షల నుంచి గృహోపకరణ వస్తువుల వరకు వివిధ బ్రాండ్‌లతో విజయపథంలో దూసుకుపోతుంది. హాస్పిటాలిటీ బిజినెస్‌లో కూడా గెలుపు జెండా ఎగరేసింది. ఎప్పటికప్పుడు కొత్త ప్రణాళికలతో ముందుకువెళ్లే రేణుక మిడిల్ ఈస్ట్, ఇండియా, ఆగ్నేయాసియాలోని కీలక మార్కెట్‌లలో రాబోయే కాలంలో వందలాది స్టోర్‌లను ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఎలాంటి వ్యాపార అనుభవం లేని రేణుక 1993లో ల్యాండ్‌మార్క్ గ్రూప్‌లోకి అడుగు పెట్టింది. 'ఇది సాధ్యమా!' అనుకునే వాళ్లు సందేహాల దగ్గరే తచ్చాడుతారు. 'కచిత్చంగా సాధ్యమే' అనుకునే వాళ్లు ముందుకు దూసుకుపోతారు. రేణుక రెండోకోవకు చెందిన మహిళ. వేగంగా వ్యాపార నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవడమే కాదు ఫాస్ట్-ఫ్యాషన్ బిజినెస్ 'స్ప్లాష్'తో తనదైన ముద్ర వేసింది. 'స్ప్లాష్' పదకొండు దేశాలలో 200 స్టోర్స్ వరకు విస్తరించింది. మన దేశంలో 1999లో లైఫ్‌స్టైల్, హోమ్ సెంటర్ అండ్ మాక్స్‌లాంటి అయిదు ఫార్మట్స్‌లో ప్రస్థానం ప్రారంభించి 900 స్టోర్స్‌లో విస్తరించింది ల్యాండ్‌మార్క్. 2017లో రేణుక ల్యాండ్ మార్క్ గ్రూప్ చైర్‌పర్సన్, సీయీవోగా బాధ్యతలు స్వీకరించింది. రేణుక భర్త మిక్కీ జగ్తియాని సౌత్ ఆఫ్రికా ఇమిగ్రెంట్స్‌ను దృష్టిలో పెట్టుకొని బహ్రెయిన్‌లో బేబీ ?డక్ట్స్ స్టోర్‌ను మొదలుపెట్టాడు. అక్కడినుంచిప్రారంభమైన బుడి బుడి అడుగుల వ్యాపారం 'ల్యాండ్‌మార్క్' రూపంలోఎక్కడికో వెళ్లింది. భర్త నిర్మించిన వ్యాపార సామ్రాజ్యాన్ని చెక్కుచెదరకుండా నిలబెట్టడం అంత సులువు కాదు. కాని ఎక్కడా రేణుక వెనకడుగు వేయలేదు. అయితే ప్రపంచంలోని ఎన్నో కంపెనీలపై పడినట్లే కోవిడ్ సంక్షోభ ప్రభావం 'ల్యాండ్‌మార్క్' పై పడింది. రెండు నెలలకు పైగా స్టోర్స్ అన్నీ క్లోజ్ అయిపోయాయి. ఆ తరువాత మెల్లమెల్లగా కొత్త గైడ్‌లైన్స్‌తో తెరుచుకోవడం మొదలైంది. 'విపత్కరమైన పరిస్థితుల్లో ఆపరేషనల్‌ప్రాసెస్‌లో ర్యాపిడ్ చేంజెస్ చేశాము. ఉద్యోగుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాం. క్వారంటైన్‌లో ఉన్న ఉద్యోగులు లేదా వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయం అందించాం, వారిలో ధైర్యం నింపాం. ఆఫీస్, స్టోర్ ఉద్యోగుల కోసం ప్రత్యేక వసతి ఏర్పాటు చేశాం. ఉద్యోగుల కోసమే కాదు కోవిడ్ బాధితుల కోసం మా ఫౌండేషన్ తరపున ఎన్నోరకాల సేవాకార్యక్రమాలు చేపట్టాం' అంటూ ఆ రోజులను గుర్తు తెచ్చుకుంటుంది రేణుక. రేణుక జగ్తియాని భర్త మిక్కీ జగ్తియాని 71 సంవత్సరాల వయసులో చనిపోయారు. కొన్ని సంవత్సరాల క్రితం ఒక రిపోర్టర్ ఆయనను 'మీ నెక్ట్స్ ?్లన్ ఏమిటి?' అని అడిగాడు. దీనికి మిక్కీ జగ్తియాని చెప్పిన జవాబు.. 'నా గురించి నేను పూర్తిగా తెలుసుకోవడానికి ఎక్కువ సమయం గడపాలనుకుంటున్నాను. వ్యాపార సంబంధిత విషయాల గురించి కాకుండా నేనెవరిని? జీవితపరమార్థం ఏమిటి? లాంటి విషయాల గురించి ఆలోచిస్తుంటాను. వ్యాపార లాభాలే కాదు జీవితానికి సంబంధించిన ఎన్నో అంశాలలో ఆనందం దొరుకుతుంది' భర్త అడుగుజాడల్లో నడిచి, వ్యాపార నైపుణ్యాన్నే కాదు సేవాదృక్పథాన్ని సొంతం చేసుకున్న రేణుకా జగ్తియాని వ్యాపారంతో పాటు సేవాకార్యక్రమాలకు కూడాప్రాధాన్యత ఇస్తోంది. భర్త అడుగుజాడల్లో నడిచి, వ్యాపారనైపుణ్యాన్నే కాదు సేవాదృక్పథాన్ని సొంతం చేసుకున్న రేణుకా జగ్తియాని వ్యాపారంతోపాటు సేవా కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తోంది.

# 'నిద్రాయోగం'! శారీరక ఆరోగ్యంపై నిద్ర ముద్ర ఇది..



అనేక యోగ ముద్రలు ఉన్నట్లే, 'యోగ నిద్ర' కూడా ఉంది. నిద్ర కూడా ఒక యోగమే." నిద్ర పట్టడం ఒక యోగం, బాగా నిద్రపోవడం ఒక భోగం, నిద్ర పట్టకపోవడం ఒక రోగం" అని చెప్పవచ్చు. ముఖ్యంగా మారిన పని సంస్కృతి (వర్క్ కల్చర్), వివిధ ఒత్తిళ్ల నేపథ్యంలో నిద్ర కొంతమందికి వరంగా, ఎక్కువమందికి శాపంగా మారి కొత్త కొత్త ఆరోగ్య సమస్యలు పుట్టుకొస్తున్నాయని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కొందరికి నిద్ర ఎక్కువ కావడం, కొందరికి తగ్గిపోవడం ఈ మధ్యకాలంలో వచ్చిన ముఖ్య పరిణామంగా పరిశీలకులు భావిస్తున్నారు. మన జీవన గమనంపై, మానసిక, శారీరక ఆరోగ్యంపై నిద్ర వేసే ముద్ర చాలా గొప్పది. "కంటికి నిద్ర వచ్చునే? సుఖంబగునే రతికేళి?" అంటాడు శ్రీనాథ కవి సార్వభౌముడు ఒక సందర్భంలో. "మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా" అన్నాడు ఆధునిక కవి కొసరాజు రాఘవయ్య చౌదరి. ఇలా నిద్ర చుట్టూ అనేక మాటలు, చర్చలు, సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. 'నిద్ర' శరీరానికి సంబంధించిన ఒక విశ్రాంత స్థితిగా చెప్పినప్పటికీ, అది మనసుకు, మెదడుకు కూడా వర్తిస్తుందని చెప్పాలి. శరీరానికి విశ్రాంతి ఎంత అవసరమో, మెదడుకు కూడా అంతే అవసరం. అవయవాల అలసట తీర్చి, తిరిగి రెట్టింపు శక్తితో దైనందిన కార్యక్రమాలను చేపట్టడంలో నిద్ర పోషించే పాత్ర చాలా కీలకమైంది. మానవ జీవితంలో నిద్ర ప్రాథమిక అవసరమని, అది పౌరుల ప్రాథమిక హక్కు, అని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసింది. నిద్ర, నిశ్శబ్దం, విశ్రాంతి ఆరోగ్య రీత్యా మానవులకు తప్పనిసరి అవసరమని, నిశ్శబ్దం బంగారం లాంటిదని న్యాయస్థానాలు సైతం వ్యాఖ్యానించాయి. నిద్రపై అనేక పరిశోధనలు జరుగుతూనే ఉన్నాయి. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం జరిపిన పరిశోధనల పరంగా చూస్తే, రోజుకు 8 గంటల కంటే తక్కువ నిద్ర పోయే వారిలో శారీరక సామర్థ్యం తక్కువగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ప్రతి సంవత్సరం మార్చి నెల మూడో శుక్రవారం నాడు 'ప్రపంచ నిద్ర దినోత్సవం' కూడా జరుపుకుంటున్నారు. సాధారణంగా పెద్దవాళ్ల కంటే చిన్నపిల్లలకు ఎక్కువ నిద్ర ఎంతో అవసరం. ఇది వారి శారీరక పెరుగుదలలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. నెలబాలుడు నుంచి వృద్ధుడి వరకూ నిద్ర పోవాల్సిన సగటు సమయంపై అనేక పట్టికలు విడుదలయ్యాయి. కానీ, పాటిస్తున్న వారిసంఖ్య పరిమితం మాత్రమే. ముఖ్యంగా, ఆధునిక జీవనశైలి నిద్రపై పెను ప్రభావాలను చూపిస్తోంది. నిద్రకు సంబంధమైన అంశాల్లో ఆహారం పాత్ర ఎంతో కీలకం. మెలటోనిన్ స్థాయిల్ని పెంచే ఆహారం వల్ల గాఢ నిద్ర పడుతుందని ఆస్టిన్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు తాజాగా విడుదల చేసిన నివేదికలో వివరిస్తున్నారు. మన ఆలోచనా విధానంతో పాటు మనం తీసుకొనే ఆహార, పానీయాల బట్టి కూడా నిద్ర ఆధారపడుతుందని కొందరు శాస్త్రవేత్తలు నమ్ముతుంటారు. ఈ అంశం ఇంకా శాస్త్రీయంగా రుజువు కావాల్సిన అవసరం ఉంది. మెలటోనిన్ అనేది ఒక హార్మోన్. మనం తీసుకొనే ఆహారం.. నిద్రకు అత్యంత అవసరమైన మెలటోనిన్‌ను అనుకూలంగా, లేదంటే ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. దానికి అనుగుణంగా నిద్ర తీరు మారిపోతుంది. అమైనో ఆమ్లం(ట్రిప్టోఫాన్) ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల మెలటోనిన్ హార్మోన్ స్థాయిలు బాగా పెరుగుతాయి. తద్వారా నిద్ర బాగా పడుతుంది. విటమిన్-డి, మెగ్నీషియం, జింక్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు మంచి నిద్రకు ప్రేరకాలుగా నిలుస్తాయి. చేపలు, కివీ పండు, టార్ట్ చెర్రీలు నిద్ర పట్టడానికి ఎంతో ఉపయోగపడతాయి. పడుకునే ముందు గ్లాసు వేడి పాలు తాగితే మంచి నిద్ర పడుతుంది. ఇలా నిద్రకు - ఆహార, పానీయాలకు ఉండే సంబంధాలను నిపుణులు వివరిస్తున్నారు. నిద్రను - మత్తును వేరు వేరుగా చూడమంటున్నారు. (గుండెలు పిండే విషాదం : మరణానికి ఏర్పాట్లు చేసుకుంటున్న స్టార్ యాక్టర్) మద్యపానం వల్ల మెదడు చైతన్య రహితంగా మారి మత్తుగా అనిపిస్తుంది.అది మత్తే కానీ, నిద్ర కాదని వైద్యులు అంటున్నారు. నిద్ర విషయంలో నిర్దిష్ట సమయాలను పాటించడం కూడా ఎంతో ముఖ్యమని చెబుతున్నారు. నేటి కాలంలో, పెరిగిన వృత్తుల వైవిధ్యం, వేళల నేపథ్యంలో సమయపాలన పాటించడం అందరికీ సాధ్యపడదు. వారి వారి వీలునుబట్టి నిద్ర వేళల విషయంలో క్రమశిక్షణను అనుసరించాల్సి ఉంటుంది. ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్స్ నుంచి వచ్చే వెలుగులు కూడా హానికరం అని అంటున్నారు. నిద్రకు ఉపక్రమించే ముందు, పడక గదులలో వీటికి దూరంగా ఉండమని నిపుణులు చేసే సూచనలను గౌరవిస్తే మంచిది. వ్యాయామం, నడక, శారీరక శ్రమ, యోగాభ్యాసం, ధ్యానం, ప్రాణాయామం నిత్యం సాధన చేయడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. సంగీతం వినడం, పుస్తకాలు చదవడం, మెదడుకు మేత వేసే పనులు చేయడం కూడా నిద్రపై మంచి ప్రభావాన్ని చూపిస్తాయని తరచూ మనం వింటున్నాం. రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం ఎంత ముఖ్యమో ఈ కరోనా కాలంలో బాగా ప్రచారంలో ఉంది. నిద్ర అందుకు ఎంతో ఉపయోగపడుతుంది. నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలన్నా, మంచి నిద్ర అవసరం. నిద్ర తగ్గితే కాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. 'నిద్ర ఒక చిత్తవృత్తి'గా పతంజలి యోగ సూత్రాలు చెబుతున్నాయి. ఆహారంతో పాటు మనసును అదుపులో ఉంచుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన నిద్రకు శరీరం అలవాటు పడుతుందని యోగాచార్యులు సూచిస్తున్నారు. నిద్ర ఎంతసేపు పొయ్యామన్నదాని కంటే? ఎంత బాగా నిద్ర పోయామన్నదే ముఖ్యం. 'నిద్రించడం' ఒక కళగా భావిస్తే అన్నీ సర్దుకుంటాయి. యోగం, భోగం, ఆరోగ్యం అన్నీ కలిసి వస్తాయి.

## ఇలా మాత్రం 'చెవి'ని శుభ్రం చేయకండి..

పెరుగుతున్న కాలుష్యానికి ఆరోగ్య సమస?్యలు కూడా అధికమవుతున్నాయి. మనకు తెలియకుండానే రోగాల బారిన పడుతున్నాం. ఈ కాలుష్యానకి చెవి, ముక?్కు, కంటి సమస్యలు నిత్యం వెంటాడుతున్నాయి. చెవి విషయానికొస్తే, చిన్న పిల?్లల్లోనే కాకుండా పెద్దవారిలోనూ వినికిడి లోపం పెరుగుతంది. వాటికి కారణాలు కూడా చాలా ఉన్నాయి. మరి చెవిని కాపాడడంలో.. చేయాల్సిన జాగ్రత్తలను చూద్దాం.

చెవులను రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలివి..

పల్లెటూళ్లలో వేసవి సెలవులు రాగానే ఈత నేర్చుకోవడం కోసం పిల్లలు నీటి కుంటలు, చెరువులకు వెళ్తుంటారు. చెరువుల్లోని మురికి నీరు చెవుల్లోకి చేరి ఇన్ఫెక్షన్లు రావచ్చు. అందువల్ల ఈత నేర్చుకోవాలనుకునే పిల్లలు పరిశుభ్రమైన నీళ్లలోనే దిగాలి. చెవులను శుభ్రం చేయడానికి కొందరు గోరువెచ్చగా కాచిన కొబ్బరి నూనె, ఆముదం చెవుల్లో పోస్తారు. ఇలా ఎట్టిపరిస్థితుల్లోనూ చేయకూడదు. అపరిశుభ్రమైన నీటితో తయారు చేసే ఐస్‌క్రీముల వంటివాటితో గొంతుకు సంబంధించిన ఇన్ఫెక్షన్లు వస్తాయి. అవే ఇన్ఫెక్షన్లు చెవులకూ సోకే ప్రమాదం ఉంది. కాబట్టి చెవి, గొంతు, ముక్కు.. భాగాల్లో ఎక్కడ ఇన్ఫెక్షన్ కనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. ముఖ్యంగా పిల్లల విషయంలో ఈ జాగ్రత్తను మరింతగా పాటించాలి. పై జాగ్రత్తలు పాటించాక కూడా.. గులివి, చీము వంటి సమమస్యలతో పాటు.. చెవిపోటు ఎక్కువగా వస్తున్నా, సరిగా వినిపించకపోయినా.. వీలైనంత త్వరగా ఈఎన్‌టీ వైద్యనిపుణులను సంప్రదించాలి.



# పథకాల కొనసాగింపులో ఏదీ హేతుబద్ధత?

రెండు పర్యాయాల తన పదవీకాలంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రూపకల్పన చేసి, అమలుపరచిన కొన్ని విధానపరమైన (అసంబద్ధ) నిర్ణయాలు, స్వస్తిపలికిన ఆయనకు ముందున్న యుపిఎ ప్రభుత్వం అమలుచేసిన కొన్ని పథకాలు, కార్యక్రమాలు, ఆచరణలో సారూప్యతలు, అభద్రతా భావాన్ని కలిగించిన కేంద్ర ప్రభుత్వ వ్యవస్థల తీరుతెన్నులు, పాలనాపరమైన అత్యుత్సాహాన్ని ప్రదర్శించిన మరికొన్ని అంశాలు, ఎనిమిది నెలల క్రితం జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికలలో, బహుశా బిజెపికి, ఎన్‌డిఎకి సంఖ్యాపరంగా సభ్యులు తగ్గడానికి కారణమని కొందరు రాజకీయ, సామాజిక విశ్లేషకుల భావన. ఉదాహరణకు, 'పెద్దనోట్ల రద్దు' నిర్ణయం, 'జిఎస్‌టి' గందరగోళం,'అగ్నిపథ్' పథకం, జమిలి ఎన్నికల నినాదం ('వన్ నేషన్ వన్ పోల్స్') ఇవన్నీ దీర్ఘకాలిక లాభాలను కలిగిస్తాయనిమభ్యపెట్టే ప్రయత్నం జరిగింది. ప్రజాసంక్షేమానికి, దేశీయ సమస్యలకు ప్రాధాన్యత తగ్గించి, అంతర్జాతీయ వ్యవహారాలమీద అమితమైన దృష్టి పెట్టడం, సాంప్రదాయేతర హిందూత్వ రాజకీయభావజాలం' లాంటివి కూడా ప్రతికూలాంశాలుగా విశ్లేషకులు భావించారు. సాక్షాత్తూ అయోధ్యలో ఓటమి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సగానికి సగం స్థానాలు ఓడిపోవడం, మోడీకి వారణాసి నియోజకవర్గంలోనే మెజారిటీ బాగా తగ్గడం, హిందుత్వ సిద్ధాంతం పూర్తిగా పని చేయలేదని స్పష్టంగా చెప్పడానికి కారణాలు. మొత్తం మీద 2024 ఎన్నికల్లో బిజెపి తప్పక గెలవాల్సిన స్థానాలమీద ప్రతికూల ప్రభావం చూపింది. సంఖ్యాపరంగా ప్రధాని మోడీకి, బిజెపికి, ఎన్‌డిఎకి ఓటర్లు 'విద్యుత్ షాక్' ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ స్థానాలు ఇండియా (యుపిఎ) కూటమి స్థానాలు పెరిగాయి. మోడీ మూడవ పర్యాయం పదవీకాలంలో తీసుకునే విధాన నిర్ణయాలు, పథకాల, కార్యక్రమాల రూపకల్పనలో సరిదిద్దు చర్యలు ప్రారంభించమని ఓటర్లు సున్నితంగా హెచ్చరించారు. నరేంద్ర మోడీజీ అజేయుడు అనడానికి అంగీకరించకుండా, ఆయన నాయకత్వం మరి కొంతకాలం తప్పనిసరిగా అవసరమే' అని ఓటర్లు తెలివిగా, స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నికైన తరువాత వినయ విధేయతలతో ప్రసంగించిన మోడీ, ఓటర్ల నిర్ణయాన్ని స్వీకరిస్తున్నానని, శిరసావహిస్తున్నానని, స్వీయ - ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం తమ పార్టీకి వుందని చెప్పిన మాటలలో, ఓటర్ల పరోక్ష, నిర్మాణాత్మక, సున్నితమైన హెచ్చరిక సారాంశసారం స్పష్టంగా ప్రతిబింబించింది. కాకపోతే అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది నెలలకాలంలో మార్పు ఏమేరకు వచ్చిందో అనే విషయంలో స్పష్టత ఇంకా రాలేదు. ఇదిలా వుంటే, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు పది సంవత్సరాల పరిపాలనలో అమలుపరచిన విధానాలను, పథకాలను, కార్యక్రమాలను, పాక్షికంగానో, పూర్తిగానో రద్దు చేసే దిశగానో లేదా పేర్లను మార్చే దిశగానో, ఏడాదికిపైగా అధికారంలో వున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వం ఆలోచనలో వున్నదని బిఆర్ఎస్




నేతల అనుమానం, ఆందోళన. 'కాంగ్రెస్ పార్టీ మార్క్'ను, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ పేర్లను, పార్టీ చిహ్నాన్ని ప్రతిబింబించేలా, పథకాల పేర్లలో మార్పులు జరుగున్నాయని వారి ప్రధానమైన ఆరోపణ. అలాగే అటు అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో అమలైన పథకాలను చంద్రబాబునాయుడు మారుస్తున్నట్లు కనిపిస్తున్నది. ప్రజాస్వామ్యంలో, నిత్యం మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా, రాజకీయ పార్టీలు, ఎన్నికల సమయంలో, అప్పటికే అమల్లో వున్న విధానాలను, పథకాలను, కార్యక్రమాలను మారుస్తామనో, పునర్వ్యవస్థీకరణ చేస్తామనో, అదనపు ఆర్థిక ప్రయోజనాలను చేకూర్చే విధంగా సరికొత్త (ఉచిత) పథకాలకు శ్రీకారం చుట్టామనో వాగ్దానాలు చేయడం సర్వసాధారణం. అందులో తప్పేమీ లేదు. తప్పల్లా గత ప్రభుత్వం చేసిన ప్రతిదాన్నీ హేతుబద్ధత లేకుండా విమర్శించడమే!

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ, వ్యూహాత్మకంగా, తెలివిగా, బహుళ ప్రచారంచేసి, తమ పథకాలకు ఓటర్ల విశ్వశనీయత పొందింది. మెజారిటీ అత్యంత స్వల్పమే అయినప్పటికీ, పదేళ్ల పాటు సుపరిపాలన చేసిన బిఆర్ఎస్‌ను ఓడించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటిసారి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ. అలాగే చంద్రబాబునాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ పథకాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించి, ఓటర్ల విశ్వసనీయత పొంది, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీ తో ఓడించి, రాష్ట్రం విడిపోయిన తరువాత రెండవ పర్యాయం అధికారంలోకి రావడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, అధికారంలోకి రాగానే, తమకు పూర్వం అధికారంలో వున్న ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలను, అభివృద్ధి- సంక్షేమ పథకాలను, ఇతర కార్యక్రమాలను కొనసాగించే లేదా తాత్కాలికంగానో, శాశ్వతంగానో స్వస్తిపలికే పద్ధతులు విభిన్నంగా ఉంటాయి. ఇవన్నీ, అధికారంలోకి వచ్చిన పార్టీ, దాని నాయకుడి వ్యక్తిగత ప్రాధాన్యతలవల్ల స్పష్టంగా ప్రభావితమవుతాయి. ప్రజాస్వామ్యాల్లో ప్రభుత్వం మారినప్పుడు, ఎన్నికల హామీలకు, మారుతున్న అవసరాలకు అనుగుణంగా స్పందించాల్సిన అవసరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి, దాని నాయకుడికి తప్పనిసరి. ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలనుండి వీటికి సంబంధించిన ఉదాహరణలు మార్గదర్శకంగా వుంటాయి. 'ఉక్కు మహిళ'గా పిలువబడ్డ కన్సర్వేటివ్ పార్టీ మార్గరెట్ థాచర్, బ్రిటన్ ప్రధానిగా తన 11 సంవత్సరాల పదవీకాలంలో అమలు పరచిన(థాచరిజం) పిలువబడిన ఆర్థిక సంస్కరణలను, ప్రపంచవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన ప్రభుత్వరంగ సంస్కరణలను, ఆమె వారసుడు, లేబర్ పార్టీ ప్రధాన మంత్రి టోనీ బ్లెయిర్, స్వల్పమార్పులతో (థర్డ్‌వే అప్రోచ్) కొనసాగించారు. కన్సర్వేటివ్ పార్టీకి చెందిన మరో ప్రధాని డేవిడ్ కామెరాన్ శ్రీకారం చుట్టిన, యూరోపియన్ యూనియన్ నుండి యునైటెడ్ కింగ్‌డమ్ ఉపసంహరణకు సంబంధించిన 'బ్రెగ్జిట్ రెఫరెండం' నాయకత్వాలు మారినప్పటికీ, ప్రధానులు థెరిసా మే, బోరిస్ జాన్సన్‌లు కొనసాగించారు. అమెరికాలో ఎనిమిదిన్నర దశాబ్దాల క్రితం, ఫ్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రారంభించబడి, బహుళ ప్రాచుర్యం పొందిన 'ఫుడ్ కూపన్ కార్యక్రమం' (ఇప్పటి 'సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెన్స్ కార్యక్రమం') అనేకానేక విమర్శలను అధిగమించి, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, మారుతున్న ఆర్థిక పరిస్థితుల, విధాన ప్రాధాన్యతలకు అనుగుణంగా కొనసాగుతూ, అమెరికన్ సామాజిక భద్రతా వ్యవస్థలో ఒక మూలస్తంభంగా నిలిచిపోయింది. 'ఒబామా సరసమైన ఆరోగ్యసంరక్షణ విధానం' తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కున్నప్పటికీ, ట్రంప్ పరిపాలనలో తగు సవరణలతో కొనసాగించడం జరిగింది. ఒకనాటి కమ్యూనిస్ట్ సోవియట్ యూనియన్‌లో, బోల్షవిక్ విప్లవ నాయకుడు, సోవియట్ యూనియన్ ఆవిర్భావానికి కారకుడు, లెనిన్ మహాశయుడిని, స్టాలిన్ విమర్శించడమే కాకుండా, సోవియట్ ఆర్థిక వ్యూహంలో గణనీయమైన సంస్కరణగా, భావజాలంగా చరిత్రలో ప్రసిద్ధికెక్కిన, ఆయన 'నూతన ఆర్థిక విధానాన్ని' వ్యతిరేకించాడు. కేంద్రీకృత, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ, శీఘ్ర పారిశ్రామికీకరణ, సమూహీకరణ పాలనకు స్టాలిన్ ప్రాధాన్యమిచ్చాడు.

'డీస్టాలినైజేషన్'లో భాగంగా, స్టాలిన్ అనుసరించిన వ్యక్తిపూజను ఖండించి, సోవియట్ విధానాలలో సరళీకృతకు ప్రాధాన్యం ఇచ్చాడు స్టాలిన వారసుడు కృశ్చేవ్. భారతదేశం ప్రథమ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పంచవర్ష ప్రణాళికలు, పారిశ్రామికీకరణ, ప్రభుత్వరంగసంస్థల ఆవిర్భావం, అలీనోద్యమాలకు ప్రాధాన్యం ఇచ్చాడు. లాల్‌బహదూర్ శాస్త్రి వాటిని కొనసాగిస్తూ, 'హరిత విప్లవం' నినాదంతో ఆహార ఉత్పత్తి పెరుగుదలకు బాటలు వేశారు. అవి కొనసాగిస్తూ, ఇందిరా గాంధీ, బాంకులను జాతీయం చేసింది. జనతా పార్టీ ప్రధాన మంత్రి మొరార్జీ దేశాయి, ఇందిరా గాంధీ 'ప్రాథమిక ఆర్థిక వ్యవస్థను' కొనసాగించారు. ఐటి, టెలికాం విప్లవ విధానాలకు ఆద్యుడు రాజీవ్ గాంధీ, విపి సింగ్ మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేశారు. పివి నరసింహారావు తన నవీన 'ఆర్థిక సంస్కరణల' ద్వారా, 'సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ' దిశగా దేశాన్ని అభ్యుదయంలో నడపడం, నూతన పారిశ్రామిక విధానం ద్వారా ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించడం భారీ విధాన మార్పు అనాలి. అటల్ బిహారీ వాజ్‌పేయి సరళీకృత ఆర్థిక విధానాలను కొనసాగించి, మౌలిక సదుపాయాలు, టెలికాం, బీమా రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థికవిధానాలను కొనసాగిస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం తెచ్చారు. నరేంద్ర మోడీ సరళీకృత ఆర్థిక విధానాలను, నరేగా పథకాన్ని కొనసాగించి, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, జన్‌ధన్ యోజన, ఆయుష్మాన్ భారత్‌లను తీసుకువచ్చారు. విడిపోక ముందు, ఆ తరువాత కూడా, తెలంగాణ, ఎపి రాష్ట్రాలలో, ఎన్ని మౌలిక విభేదాలున్నా అత్యంత ప్రజాదరణ పొందిన 108 అంబులెన్స్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం లాంటివి కొనసాగాయి. 'వ్యూహాత్మక రాజకీయ నాయకులుగా, టీంవర్క్‌కు ప్రాధాన్యం ఇస్తున్నవారిగా' భావించే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబునాయుడు కూడా, ఇటు కేంద్రంలోనూ, అటు బ్రిటన్, అమెరికా లాంటి ప్రజాస్వామ్య దేశాలలోనూ, పాటిస్తూ వస్తున్న 'సత్సంప్రదాయాలకు' అనుగుణంగా, ప్రజా ప్రయోజనాలను ప్రతిబింబించే గత ప్రభుత్వాల 'పథకాల, విధానాల సమీక్ష, సవరణ, స్వస్తి' అంశాలలో హేతుబద్ధత మృగ్యమవ్వడం సమంజసమా?!

# పరువు హత్యలపై పెదవి మెదపరేం?

'తల్లిదండ్రుల ఇష్టాయిష్టాలకు వ్యతిరేకంగా కులాంతర వివాహాలు చేసుకుంటున్న యువతీ యువకులు వందలాది మంది ప్రతి సంవత్సరం దారుణ హత్యలకు గురవుతున్నారు. ఇది చాలా దారుణం. దుర్మార్గం. ఇవి కేవలం చట్టాలు, శాసనాల వల్ల ఆగిపోవు. దానికి సమాజంలో పరివర్తన జరగాలి" అంటూ ఇటీవల పదవీ విరమణ పొందిన చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ తన అసక్తతను వ్యక్తపరిచారు. గత రెండు నెలల కాలంలోనే తెలంగాణలో రెండు పరువు హత్యలు జరిగాయి. ఒకరు సొంత చెల్లెలినే ఒక అన్న ఇబ్రహీంపట్నం సమీపంలో హత్య చేయగా, రెండోది నాలుగు రోజుల క్రితం సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటి తాను వివాహం చేసుకున్న అమ్మాయి కుటుంబం చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. గత ఆరు నెలల క్రితం జహీరాబాద్ ప్రాంతంలో కూడా ఇటువంటి ఘటన చేటుచేసుకున్నది. గత పదేళ్లలో 120 మందికి పైగా కులాంతర వివాహాల కారణంగా కుల దురహంకార హత్యలకు బలయ్యారని అనధికార లెక్కలు చెబుతున్నాయి. గతంలో ఇటువంటి దారుణాలను మనం ఉత్తర భారతదేశం నుంచి వింటుండేవాళ్లం. ముఖ్యంగా హర్యానా కాప్ పంచాయతీల దుర్మార్గాలు కథకథలుగా ఉండేవి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఇటువంటి ఘోరాలు కనిపించేవి. వినిపించేవి. ఆ హత్యల పరంపర తెలంగాణకు కూడా పాకింది. ఇందుకు గల కారణాలను కొంత లోతుగా పరిశీలించాలి. వీటి మీద ఒక సమగ్రమైన అధ్యయనం జరగాలి. అయితే కులాంతర వివాహాలు సహించలేక జరుగుతున్న కుల దురహంకార హత్యలకు ప్రధాన కారణం కుల వ్యవస్థ. ముఖ్యంగా ఇప్పటికీ హిందూ వ్యవస్థలో, హిందూమతావలంబకులలో కులమనే ఒక దొంతరల, నిచ్చెనమెట్ల వ్యవస్థ మనుషులందరినీ ఒక్కటిగా జీవించడానికి అంగీకరించదు. అయితే ఈ మధ్యకాలంలో హిందూ మతమనగానే ఉలిక్కిపడే కొంత మంది వ్యక్తులు, సంస్థలు ఇటువంటి దారుణాల సమయంలో నోరు మెదపడం లేదు. గత రెండు నెలల కాలంలో జరిగిన ఘటనలపైన ఏ సంస్థలు స్పందించలేదు. ఇక్కడ ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, హిందూమతంలో కులాలు లేవని, అందరూ హిందువులేనని భాష్యం చెటుతుంటారు. కానీ ఇప్పటి వరకు కులాలను నిర్మూలించి, సంఘటితమైన ఒక మతాన్ని నిర్మించే బాధ్యతను ఏ హిందూ సంఘం కాని, నాయకులు గాని తీసుకోలేదు. కుల వ్యవస్థ భౌతికమైన నిర్మాణం కాదు. ఇది మానసిక రోగం. నరనరాన కుల స్వభావం ప్రతికణంలో ఇమిడి ఉన్నది. ఇక్కడ మనుషులు లేరు. కులాల మనుషులు లేరు. ఇక్కడ హిందూ మతం లేదు కులాలు మాత్రమే ఉన్నాయి. ఈ కులాలు కూడా ఒక దాని మీద ఒకటి నిలబడి ఉంటాయి. తాను కింద ఒక మనిషిని తొక్కేస్తుంటాడు. పై కులం కాళ్లను భుజాల మీద మోస్తుంటాడు. ఇక్కడ ధనం, హెూదా, భూమి కులం విషయంలో లెక్కలోకి రాదు. ఒకవేళ పైన ఉన్న కులం పేదరికంలో ఉన్నప్పటికీ ధనవంతులైన కింది వాళ్లతో కలిసి జీవించడానికి, పెళ్లిళ్లు చేసుకొని జీవితాలను పంచుకోవడానికి అంగీకరించరు. ఇక్కడ ఒక సామెతను గుర్తు చేసుకోవాలి. కూటికి పేదోళ్లం కావచ్చు, కానీ కులానికి పేదోళ్లం కాదు అనే ఈ సామెత ఎంత బలమైన వాక్యమో వేల ఏళ్లుగా రుజువవుతున్నది. సూర్యాపేటలో జరిగిన సంఘటనలో ఒక విషయం వెలుగులోకి వచ్చింది. అందులో వడ్లకొండ కృష్ణ భార్య నాయనమ్మ ఈ హత్యలో కీలక సూత్రధారి అని పోలీసులు తేల్చివేశారు. తన మనవరాలు తక్కువ కులానికి చెందిన వాణ్ణి పెళ్లి చేసుకున్నందున ఆమె సహించలేకపోయింది. కృష్ణను చంపినోడికి తన ఆస్తిని ఇస్తానని చెప్పినట్టు రిపోర్టులో పేర్కొన్నారు. అంటే ఒక వృద్ధురాలు కులమంటే ఎంత పరువుగా భావించిందో అర్థమవుతుంది. అందువల్ల ఆ కుటుంబమంతా ఏకమై కృష్ణను హత్య చేశారు. అది వాళ్లకు గర్వకారణం. చాలా గర్వంతో ఉంటారు వాళు . గతంలో పెద్ద నేరస్థులు కాదు. హంతకులు అయి ఉండకపోవచ్చు. ఆ వృద్ధురాలు గతంలో సాయుధ ముఠాలను నడిపి ఉండే అవకాశం లేదు. కాని ఆ దారుణ హత్యను ఆ కుటుంబమంతా సంతోషంగా చేసింది. ఇది వాస్తవ చిత్రం. ఇది ఒక కుటుంబ దుర్మార్గమనుకుంటే పొరపాటే. ప్రధానమైన పాత్ర ఆ గ్రామ కులాల వ్యవస్థది. సొంత కులపోల్లు, పై కులపోల్లు ఏదైనా తగువు వస్తే , మీ పిల్ల ఆ ఎక్కువ కులపోన్ని చేసుకున్నదని, మీకేమీ పరువు ఉందని అనడం సర్వసాధారణంగా జరిగేదే. అంటే కుల వ్యవస్థను కుటుంబం, ఆ తర్వాత కులాల సమాహార నివాసమైన గ్రామం కారణం కాక తప్పదు. అందువల్లనే కాటికి కాలు చాపే ఒక వృద్ధురాలు కూడా పరువు కోసం ఆస్తిని, ప్రాణాన్ని కూడా లెక్క చేయలేదంటే అతిశయోక్తి కాదు.

# ప్రజారోగ్యంపై కాలుష్యం కాటు



'లాన్సెట్' ప్లానెటరీ హెల్త్ జర్నల్‌లో ఇటీవల ప్రచురించిన అధ్యయనంలో 'కాలుష్యం' ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యానికి తక్షణ గండంగా మారిందని వెల్లడించింది. కాలుష్యం వల్ల 2019లో 9 మిలియన్లమంది చనిపోవడానికి కారణమైందని ఈ నివేదిక పేర్కొంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురిలో ఒకరి మరణానికి కారణమని చెప్పవచ్చు. గాలికాలుష్యం అత్యంత ప్రాణాంతక రూపంగా 6.7 మిలియన్ల మరణాలకు కారణమైంది. ఆ తరువాత నీటికాలుష్యం కూడా విషపూరిత రసాయనాల వల్ల కలిగే ప్రాణనష్టం ఎక్కువగా ఉంది. ఈ కాలుష్యంతో మృతిచెందిన వారిలో అధిక శాతం మధ్య-తక్కువ ఆదాయ దేశాల్లో ఉన్నారు. భారతదేశం, దక్షిణా ఆసియాలో ఈ సమస్య అత్యంత తీవ్రంగా ఉంది.ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం కారణంగా సంభవించే మరణాలలో ముఖ్యంగా 2.4 మిలియన్ల వరకు భారతదేశంలోనే చోటుచేసుకున్నాయి. గృహ గాలి కాలుష్యం, తాగడానికి అనుకూలంగా లేని నీటికొరత, తగిన శుభ్రతాలోపం ప్రధాన కారణాలుగా గుర్తించబడ్డాయి. దేశరాజధాని ఢిల్లీ ప్రపంచం లో అత్యంత కాలుష్యగ్రస్త నగరాల్లో ఒకటిగా నిలిచింది. 2022లో 'ఐక్యూఎయిర్' నివేదిక ప్రకారం 100 అత్యంత కాలుష్యగ్రస్త నగరాల్లో 63 నగరాలు భారతదేశంలోనే ఉన్నా యి. భారతదేశంలో 'యునిసెఫ్', 'ప్యూర్ ఎర్త్' నివేదిక ప్రకారం 275 మిలియన్లకు పైగా చిన్నారులు రక్తంలో అధిక లీడ్‌స్థాయిలకు గురయ్యే ప్రమాదంలో ఉన్నారు. కాలుష్యం కారణంగా భారత ఆర్థిక వ్యవస్థపై భారీ ప్రభావం పడుతోంది. లాన్సెట్ నివేదిక ప్రకారం, పపంచవ్యాప్తంగా కాలుష్యం- సంబంధిత వ్యాధుల వల్ల 4.6 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. ఇది ప్రపంచ జిడిపి 6.2 శాతం. భారతదేశం కేవలం గాలి కాలుష్యంవల్లే సంవత్సరానికి 150 బిలియన్ డాలర్లకుపైగా ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నదని 'అంతర్జాతీయ సుస్థిర అభివృద్ధి సంస్థ' నివేదిక పేర్కొంది. మన దేశం కాలుష్యాన్ని తగ్గించేందుకు కొన్ని చర్యలను ప్రారంభించింది. 'నేషనల్ క్లీన్‌ఎయిర్ ప్రోగ్రామ్' ద్వారా 2024 నాటికి పార్టిక్యులేట్ మ్యాటర్ సాంద్రతలను 20-30 శాతం వరకు తగ్గించే లక్ష్యంతో చర్యలు చేపట్టారు. 'స్వచ్ఛ భారత్ మిషన్' శానిటేషన్ కవరేజీలో కొంతమేరకు ప్రగతిని సాధించగలిగింది. అయినప్పటికీ ఇప్పటికీ బొగ్గుఆధారిత విద్యుత్ కేంద్రాలు భారత గాలి కాలుష్యంలో 60% పైగా వాటాను కలిగి ఉన్నందున దీని ప్రభావం ఇంకా తీవ్రంగా ఉంది. ప్రత్యేకించి పంజాబ్, హర్యానా వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తుల్లో వ్యర్థాలు కాలుష్యాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. పట్టణాలు, మహానగరాల్లో గాలి కాలుష్యానికి 40 శాతం కారణం అయిన ట్రాన్స్‌పోర్ట్ రంగం కూడా సమర్థవంతమైన సంస్కరణలను అవసరపడుతోంది. కాలుష్యాన్ని తగ్గించడానికి సమన్వయ పూర్వక చర్యలు అవసరం. శక్తివంతమైన పర్యావరణ నియంత్రణ, శుభ్రమైన శక్తిమార్పిడి, అలాగే నిలకడైన మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు అత్యవసరం. బొగ్గును తగ్గించడంలో, పునరుత్పాదక శక్తి ప్రాజెక్టులను విస్తరించడం, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడంలో భారత్ కీలకమైన చర్యలను తీసుకోవాలి. అదనంగా కాలుష్య ప్రభావంపై ప్రజలలో అవగాహన పెంచడం మరీ అవసరం . కాలుష్యం అనేది ఒక్క పర్యావరణ సమస్య మాత్రమే కాదు, ఇది ప్రజారోగ్యాన్ని, అలాగే ఆర్థిక సంక్షోభానికి మూలం కూడా. దీని ప్రభావం తీవ్రతను అధిగమించాలంటే తక్షణ చర్య అవసరం. భారతదేశానికి ఈ సమస్యను ఎదుర్కొనేందుకు సవాళ్లు ఉన్నప్పటికీ, వాటిని పరిష్కరించగల అవకాశాలు కూడా ఉన్నాయి. సమష్టి ప్రయత్నాలతో భారతదేశం కాలుష్యాన్ని తగ్గించడంలోనూ ప్రజలకోసం ఒక శుభ్రమైన, ఆహ్లాదకమైన భవిష్యత్తును నిర్ధారించడంలో ఆదర్శంగా నిలువగలదు.

# ఎఐ సంస్థలకు ఇదో మేలుకొలుపు

ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ)లో వస్తున్న మార్పులు రానురాను అద్భుతాలను సృష్టిస్తున్నాయి. రాబోయే కొన్నేళ్లలో మన భవిష్యత్తును ఎఐ సమూలంగా మార్చేస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే చాట్‌జిపిటి, జెమిని, కోపైలట్ లాంటివి ఎఐలో దూసుకుపోతుండగా వీటిలో అగ్రగామిగా ఉన్న చాట్‌జిపిటిని మించిన చైనా డీప్‌సీక్ ఎఐ రంగప్రవేశం చేసింది. ఇప్పటికే చాట్‌జిపిటిని మొబైల్ వినియోగదారులంతా విచ్చలవిడిగా వాడుతున్నారు. ఇమెయిల్ రాయాలన్నా, ఏదైనా సలహా కావాలన్నా, ఏదైనా అనువాదం కావాలన్నా, కొత్త భాష నేర్చుకోవాలన్నా చాట్‌జిపిటి మనకు సహాయం చేస్తోంది. సంక్లిష్టమైన అంశాలను సులభంగా వివరిస్తోంది. పెద్దపెద్ద సమస్యలను పరిష్కరించగలుగుతోంది. చాట్‌జిపిటిని మించినది మరొకటి లేదని నిన్నటివరకు అందరం అనుకునేవాళ్లం కానీ డీప్‌సీక్ వచ్చిన తరువాత పరిస్థితి మారిపోయింది. చాట్‌జిపిటి ద్వారా ప్రపంచానికి తామే కింగ్ అని ఇన్నాళ్లూ భావిస్తూ వచ్చిన అమెరికా ఇప్పుడు చైనా అభివృద్ధి చేసిన డీప్‌సీక్‌ను చూసి నోరెళ్లబెడుతోంది. చాట్‌జిపిటిని మించి డీప్‌సీక్‌లో ఉన్న ప్రత్యేకతలేంటి? అని పరిశీలిస్తే అతితక్కువ ఖర్చుతో అత్యంత ప్రభావవంతమైన మోడళ్లను ఇది అభివృద్ధి చేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి దిగ్గజ కంపెనీలు రూపొందించిన వాటి కంటే డీప్‌సీక్ కొన్ని వందల రెట్లు అత్యంత ప్రభావవంతంగా ఉంటోంది. అందుకే డీప్‌సీక్ ధాటికి అమెరికా స్టాక్ మార్కెట్ కుప్పకూలింది. మనం ఇచ్చిన ప్రాంప్ట్‌కి సమాధానం ఇచ్చే ముందు రీజనింగ్ కూడా ఇస్తుండటం డీప్‌సీక్ ప్రత్యేకత. చాట్‌జిపిటి సహా మిగిలిన సంస్థ లేవీ ఈ పని చేయలేకపోతున్నాయి. అంతేకాదు చాట్‌జిపిటి లాంటి వాటిని అభివృద్ధి చేసేందుకు ఓపెన్ ఎఐ లాంటి సంస్థలు కొన్ని మిలియన్ డాలర్లు ఖర్చు చేశాయి. కానీ డీప్‌సీక్‌ను కేవలం 5.6 మిలియన్ డాలర్ల ఖర్చుతోనే రూపొందించడం విశేషం. పైగా డేటా విషయంలో కానీ, టెక్నాలజీలో కానీ, స్టోరేజి విషయంలో కానీ మిగిలిన వాటికంటే డీప్‌సీక్ చాలా ముందుంది. అందుకే లక్షలాది మంది డీప్‌సీక్‌ని డౌన్‌లోడ్ చేయడం ప్రారంభించడంతో సర్వర్ తట్టుకోలేక క్రాష్ అయింది. ఆ వెంటనే (జనవరి 28న)డీప్‌సీక్ ఎ1అసిస్ట్‌పై సైబర్ దాడి జరగడం గమనార్హం. అమెరికన్ టెక్ కంపెనీలకు డీప్‌సీక్ గట్టి షాక్ ఇవ్వడంతో రెండు రోజుల క్రితం నాస్టాక్ షేర్లు 3%, ఎన్విడియా సంస్థ షేర్లు 17% నష్టపోయాయి. ఒక్క ట్రేడింగ్ సెషన్ లోనే 600 మిలియన్ డాలర్లు ఎన్విడియా నష్టపోయింది. ఎన్వీడియా స్టాక్ ధర ఇంట్రాడేలో 18% మేర క్షీణించి కనిష్ఠంగా 116.70 డాలర్లకు దిగజారింది. అమెరికాకు చెందిన అతిపెద్ద చిప్ తయారీదారు ఎన్వీడియా గత ఏడాది ఒక్క రోజులోనే భారీగా లాభపడి వాల్‌స్ట్రీట్‌లో కొత్త చరిత్రను సృష్టించింది. అలాంటి సంస్థ ఇప్పుడు డీప్‌సీక్ షాక్‌కు ఒక్క రోజులోనే భారీ పతనాన్ని ఎదుర్కొని మరోసారి చరిత్రలోకి ఎక్కడం గమనార్హం. మరి డీప్‌సీక్‌లో లోపాలు లేవా అని సందేహాలు కలగవచ్చు. డీప్‌సీక్‌కు కూడా కొన్ని మైనస్ పాయింట్లు ఉన్నాయి. చైనా సంస్థ కావడమే డీప్‌సీక్‌కు పెద్ద మైనస్ పాయింటు. భద్రత విషయంలో ఈ సంస్థను పూర్తిగా నమ్మలేకపోతున్నారు. మన డేటాను దుర్వినియోగం చేసే అవకాశాలుంటాయని అనుమానిస్తున్నారు. డీప్‌సీక్‌ను డౌన్‌లోడ్ చేసుకునే వాళ్లు తమ డేటా విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది చైనా సంస్థ కాబట్టి ఆ దేశ భద్రతాపరమైన అంశాలను సెన్సార్ చేస్తోంది. చాట్‌జిపిటి సహా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సంస్థలు తమ సర్వీసులను వాడుకునేందుకు ఎంతో కొంత ఛార్జీ వసూలు చేస్తున్నాయి. కానీ డీప్‌సీక్ మాత్రం పూర్తిగా ఉచితం. దీనికి తోడు మిగిలిన వాటి కంటే వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది. ఇంతకీ సంచలనం కలిగిస్తున్న ఈ డీప్‌సీక్ ఎ1 స్టార్టప్ వ్యవస్థాపకుడు లియాంగ్ వెన్‌ఫెంగ్ 1985లో చైనాలో గ్వాంగ్‌డాంగ్‌లోని ఝాన్‌జియాంగ్‌లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు. లియాంగ్ చదువులో చాలా తెలివైనవాడు. ఎలక్ట్రానిక్ ఇన్‌ఫర్మేషన్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీని పొందాడు. చైనాలోని జెజియాంగ్ విశ్వవిద్యాలయం నుండి ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీని పొందాడు. మెషిన్ లెర్నింగ్ ఫైనాన్షియల్ విశ్లేషణపై విస్తృతమైన పరిశోధనలు చేశాడు. క్వాంటిటేటివ్ ఫైనాన్స్‌లో స్పెషలైజేషన్ చేసిన తరువాత 2023లో డీప్‌సీక్ స్టార్టప్ కంపెనీని ప్రారంభించాడు. ఫైనాన్షియల్ డేటాను విశ్లేషించేందుకు ఎఐని వినియోగించే హెడ్‌ఫండ్‌కు గతంలో నేతృత్వం వహించాడు. ఈయన టీం ఓపెన్‌సోర్స్ ఎఐ మోడల్‌ను డెవలప్‌చేసింది. దీన్ని డీప్‌సీక్ ఆర్1గా పిలుస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న డెవలపర్స్‌కు దీన్ని ఉచితంగా అందించారు. వాళ్లు తమ టెక్నాలజీని మెరుగుపర్చుకునేందుకు డీప్‌సీక్ ఆర్ 1ను వినియోగించుకోవడం పరిపాటి అయింది. సాంకేతిక ఆధిపత్య రేసులో చైనా ముందుకు వెళ్లకుండా నిరోధించడానికి, జిపియు, సెమీకండక్టర్ల వంటి అత్యంత ఆధునిక టెక్నాలజీలను చైనాకు ఎగుమతి చేయడాన్ని అమెరికా నిషేధించింది. కానీ ఇవేవీ చైనాపై ఎలాంటి ప్రభావం చూపలేదని డీప్‌సీక్ అద్భుత విజయంతో స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా టెక్ కంపెనీలకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక చేశారు. ఇదో మేలుకొలుపుగా గుర్తించాలని అప్రమత్తం చేశారు. అతితక్కువ ఖర్చుతో డీప్‌సీక్ అందుబాటులోకి రావడం సానుకూల అభివృద్ధిగా అభివర్ణించారు. బిలియన్ల కొద్దీ ఖర్చు చేసే బదులు తక్కువ ఖర్చుతోనే ఇలాంటివి చేయాలని, అలాంటి పరిష్కారంతోనే ముందుకు రావాలని శాస్త్రవేత్తలకు సూచించారు. ట్రంప్ ఈ విధంగా స్పందించారంటే డీప్‌సీక్ ప్రకంపనలు ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుంది.





## రజనీకాంత్‌తో నటించడం అంటే..జ్వరం వచ్చేసింది

వేట్టయ్యన్ హీరోయిన్ దుషార విజయన్ సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయ్యన్'లో యువ నటి దుషార విజయన్ ఛాన్స్ దక్కించుకుంది. ఇటీవలే సినిమాలో తన పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకోగా డబ్బింగ్ కూడా పూర్తి చేసింది. ఈ అవకాశంపై ఆమె స్పందించింది. తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ అ షూటింగ్ సమయంలో జరిగిన తన అనుభవాలను పంచుకుంది. 'వేట్టయ్యన్' చిత్రంలో తలైవర్‌తో కలిసి నటించాననే గర్వంతో పాటు భయం ఏర్పడింది. షూటింగ్‌కు ముందు రోజు ఏకంగా జ్వరమే వచ్చింది. ఆయనతో కలిసి నటించే సమయంలో ఒక వైపు జ్వరం, మరోవైపు ముచ్చెమటలు పట్టాయని తెలిపింది. పట్టరాని సంతోషం.. మరోవైపు భయం, ఆందోళన. ఈ రెండింటిని ఏక కాలంలో అనుభవించాను. అలాంటి మానసికస్థితిలో రజనీతో కలిసి నటించాను. ఇది ఒక కలగానే ఉంది. అలాగే, ఫహద్ ఫాజిల్‌తో కలిసి 'వేట్టయ్యన్' కోసం కలిసి చేయడం కూడా గొప్ప అనుభూతిగా ఫీలవుతున్నాను. అందుకే 'రాయన్' తరహాలోనే 'వేట్టయ్యన్' మూవీ కూడా నా కెరీర్‌లో నిలిచిపోతుంది' అని పేర్కొన్నారు. 'బోధై ఏరి బుద్ధి మారి' చిత్రం ద్వారా 2019లో చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టింది నటి దుషారా విజయన్. ఆ తరువాత పా.రంజిత్ దర్శకత్వం వహించిన 'సార్పట్టా పరంబరై' చిత్రంతో నటిగా మంచి పేరు తెచ్చుకోవడంతో అవకాశాలు వరుస కట్టాయి. అలాగే 'నక్షత్రం నగర్గిరదు', 'కళువేత్తి మూర్కన్', 'అనీతి' వంటి చిత్రాల్లో నటించింది ఇటీవలే ధనుష్ హీరోగా వచ్చిన 'రాయన్' చిత్రంలో కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం రజనీకాంత్ హీరోగా తెరకెక్కుతున్న 'వేట్టైయాన్' లో, విక్రమ్ 'వీర ధీర శూరన్' చిత్రంలోనూ నటిస్తోంది.





## మల్టీస్టారర్ కుదిరేనా?

ప్రస్తుతం మల్టీస్టారర్ ట్రెండ్ నడుస్తుంది. ఒకప్పుడు ఇద్దరు హీరోలు కలిసి నటించడం అంటే పెద్ద ప్రహసనం. ఇప్పుడైతే పరిస్థితులు అలాలేవు. స్టార్లు కలిసి స్క్రీన్‌షేర్ చేసుకునేందుకు ఓ రేంజ్‌లో ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ విషయంలో వెంకటేష్ అందరికంటే కాస్త ముందున్నారనే చెప్పాలి. ఆయన ఇప్పటికే మహేష్‌తో 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు', పవన్‌కల్యాణ్‌తో 'గోపాలా గోపాలా', రామ్‌తో 'మసాలా' సినిమాలు చేసేశారు. ఇక ఎన్టీఆర్, రామ్‌చరణ్ 'ఆర్ఆర్ఆర్' గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం హృతిక్‌రోషన్‌తో మల్టీస్టారర్ 'వార్2' చేస్తూ తారక్ బిజీగా ఉన్నారు. రీసెంట్‌గా 'అన్‌స్టాపబుల్' కార్యక్రమంలో బాలకృష్ణ కూడా చిరంజీవితో నటించేందుకు సై అనేశారు. ఇక దమ్మున్న కథలు తయారవ్వడమే తరువాయి. అలాంటి ఓ దమ్మున్న కథనే దర్శకుడు చందూ మొండేటి సిద్ధం చేసుకున్నారట. అదొక కాప్‌స్టోరీ. నాగార్జున, వెంకటేష్‌ల కోసం ఆయన ఈ కథను రాసుకున్నారట. వారితో ఆ కథను తెరకెక్కించడం జీవితాశయంగా చందూ భావిస్తున్నట్టు సమాచారం. మరి చందూ మొండేటి లక్ష్యం ఎప్పుడు నెరవేరుతుందో.. తెరపై నాగ్, వెంకీలను ఒకేసారి చూసే భాగ్యం ఆడియన్స్‌కి ఎప్పుడు కలుగుతుందో చూడాలి.





## మళయాళ బ్యూటీల నటపథం

### పాత్ర చిన్నదైనా నటనకు సై

మలయాళ చిత్రపరిశ్రమకు చెందిన పలువురు యువ హీరోయిన్లు తమిళ చిత్రాల్లో నటించేందుకు ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. హీరో, దర్శకుడు, నిర్మాత, నిర్మాణ సంస్థ, ఆ సినిమాలో నటించే సహ నటీనటులు ఎవరు? ఇలా ఏ ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, స్టోరీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నారు. ఆ పాత్ర చిన్నదా? పెద్దదా? అనే విషయాన్ని కూడా వారు పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో నిఖిలా విమల్ , అన్నా బెన్, రజీషా విజయన్, పార్వతి తిరువోతులను ప్రధానంగా చెప్పుకోవచ్చు. 'వాళై' చిత్రంలో నటించిన నిఖిల, 'కొట్టుకాలి' మూవీలో నటించిన అన్నా బెన్ , తంగలాన్ సినిమాతో పార్వతి అచ్చం గ్రామీణ మహిళలుగా మారి తమ నటనతో ప్రాణం పోస్తున్నారు. ఈ సినిమాలు విడుదలైన తర్వాత ఈ ముగ్గురు యువ హీరోయిన్లు తమ పాత్రల్లో జీవించారంటూ ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తారని ఆయా చిత్ర యూనిట్ సభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా తమిళ చిత్రపరిశ్రమలో ఇతర భాషలకు చెందిన హీరోయిన్లు ఆధిపత్యం చెలాయిస్తుంటారు. కోలీవుడ్ దర్శకులు సైతం అందానికి ప్రాధాన్యత ఇవ్వకుండా నటీనటుల ప్రతిభకు పెద్దపీట వేసి హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు. అవకాశాలు ఇస్తున్నారనే టాక్ వినిపిస్తుంది. అలా వచ్చిన అవకాశాన్ని కూడా ఈ యువ హీరోయిన్లు సద్వినియోగం చేసుకుంటూ సినీ రంగంలో స్థిరపడిపోతున్నారు.

## అలీభాయ్‌గా ప్రకాశ్ రాజ్ లాస్ట్ ఛాయిస్

ఆలస్యమైనా కొందరి కోసం కొన్ని పాత్రలు రాసి పెట్టి ఉంటాయి. అందులో ఎవరు నటించాలని ప్రయత్నించినా చివరకు చేరాల్సిన వారికే చేరతాయి. అలాంటి పాత్రే 'అలీభాయ్'. మహేశ్‌బాబు కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్‌బస్టర్ మూవీ 'పోకిరి'. ఈ సినిమాలో మహేశ్‌బాబు పాత్రకు ఎంత క్రేజ్ వచ్చిందో అలీభాయ్ పాత్రకు కూడా అంతే క్రేజ్ వచ్చింది. కనిపించేది కొద్దిసేపే అయినా ఆ పాత్ర ఉన్నంతసేపు స్క్రీన్ దదదదలాడిపోతుంది.తొలుత ఈ పాత్ర కోసం వేరే నటులను అనుకున్నారట దర్శకుడు పూరి జగన్నాథ్. నటీనటుల ఎంపిక జరుగుతున్న సమయంలో ప్రకాశ్‌రాజ్‌ను పిలిచి ఆషిశ్ విద్యార్థి చేసిన ఎస్సై పశుపతి పాత్ర ఇస్తానని చెప్పారట పూరి. అయితే, తనకు ఆ పాత్ర సెట్ కాదని సున్నితంగా తిరస్కరించారట. ఆ వెంటనే షాయాజీ షిండే చేసిన డీసీపీ సయ్యద్ పాత్ర ఆఫర్ చేసినా వద్దని చెప్పారట. మాటల సందర్భంలో 'వేరే ఊరి నుంచి వస్తాడు కదా! వాడెవడు' అని ప్రకాశ్‌రాజ్ అడిగితే 'అలీభాయ్.. అది కేవలం ఏడు రోజుల వేషం అంతే. అది నీకెందుకు' అని పూరి ప్రశ్నించారు. దీంతో 'హీరో ÷-లకైమాక్స్‌లో ఎవరితోట్ చేస్తాడు చెప్పు' అని ప్రకాశ్‌రాజ్ తిరిగి ప్రశ్నించడంతో ఆలోచనలో పడ్డ పూరి, చివరకు అలీభాయ్ పాత్రకు తీసుకున్నారు. ముమైత్‌ఖాన్ పాట జరుగుతున్న సమయంలో ప్రకాశ్‌రాజ్ సెట్‌లోకి అడుగుపెట్టారు. ఐదు రోజులు షూటింగ్ అయిన తర్వాత సడెన్‌గా పూరి జగన్నాథ్‌కు మరో ఆలోచన వచ్చింది. వెంటనే మరో ఎ-లోర్‌లో సెట్ వేయించి ప్రకాశ్‌రాజ్ పాత్ర కోసం కొత్త సన్నివేశాలను అప్పటికప్పుడు రాసుకొని, దాని నిడివి పెంచారు. 'గిల్లితే గిల్లించుకోవాలి' అంటూ ప్రకాశ్‌రాజ్ చెప్పే డైలాగ్‌లు, క్లైమాక్స్‌లో మహేశ్ కొడితే అలీభాయ్ చెవులు కొద్దిసేపు పనిచేయకపోవడం వంటి సన్నివేశాలు బాగా పేలాయి.



## స్త్రీ-2 అడ్వాన్స్ బుకింగ్స్‌లో రికార్డు

### స్టార్ హీరోల సినిమాలను మించి అంచనాలు

రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా అమర్‌కౌశిక్ తెరకెక్కించిన కామెడీ హారర్ చిత్రం 'స్త్రీ 2' . ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇప్పుడు దీనికి సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం బాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. హిందీలో అడ్వాన్స్ బుకింగ్స్‌లో స్టార్ హీరోల సినిమాలను దాటేసింది. తాజాగా 'స్త్రీ 2' సినిమాకు అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. బాలీవుడ్‌లో 'ఫైటర్', 'కల్కి 2898 ఏడీ'ల అడ్వాన్స్ బుకింగ్స్‌ల కలెక్షన్లను అది దాటేసింది. ఇప్పటివరకు రూ.20 కోట్లకు పైగా వచ్చినట్లు చిత్రబృందం పేర్కొంది. ఇదిలాగే కొనసాగితే.. తొలిరోజు కలెక్షన్లు కూడా ఈ సినిమాలను దాటేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. బాలీవుడ్‌లో ఆగస్టు 15న విడుదల కానున్న చిత్రాలన్నిటి అడ్వాన్స్ బుకింగ్స్ కంటే 'స్త్రీ 2'కే ఎక్కువ రావడం విశేషం. 'స్త్రీ 2' విషయానికొస్తే.. ఒకవైపు భయపెడుతూనే మరోవైపు నవ్వుల్లో ముంచెత్తేవిధంగా తెరకెక్కించారు. 2018లో వచ్చిన 'స్త్రీ' మూవీకి ఇది సీక్వెల్. ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే ఇటీవల విడుదలైన మూవీ ట్రైలర్ సినీప్రియుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. దీనితో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు పెరిగాయి. చిత్రబృందం అభిమానుల కోసం ఆగస్టు 14న ప్రత్యేక ప్రివ్యూ షోలను ప్రదర్శిస్తున్నట్లు వెల్లడించింది.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com